# పల్లె వెలుగు

తెలుగు జాతీయ దిన పత్రిక

అవినీతిపై నిఘా

RNI-APTEL/2012/46499





ఎడిటర్: మహేష్ యాదవ్ | తెలంగాణ ఆంధ్ర ప్రదేశ్ | సంపుటి : 3 | సంచిక : 87 | గురువారం 27-03-2025 | పేజీలు : 12 | వెల-6





**బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్‌పై ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కేసు**

**నకిరేకల్ పోలీసస్టేషన్‌లో ఫిర్యాదు చేసిన మాజీ సర్పంచ్ నరేందర్**

**కేటీఆర్‌తో పాటు, కొణతం దిలీప్, మన్నె క్రిశాంక్‌పై మరో రెండు కేసులు**

**తెలుగు స్క్రైబ్, టీన్యూస్ ఛానల్, తెలుగు మిర్రర్ ఛానళ్లపైనా నమోదు**

2లో

పదో తరగతి తెలుగు-1 ప్రశ్నపత్రం లీకేజీ వ్యవహారానికి రాజకీయ రంగు పులుముకుంది. ప్రశ్నపత్రం లీకేజీకి కాంగ్రెస్ నాయకులకు సంబంధముందనే సందేశంతో సోషల్‌మీడియాలో దుష్ప్రచారం చేశారని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్, ఆ పార్టీ సోషల్ మీడియా కన్వీనర్ కొణతం దిలీప్, పార్టీ నేత మన్నె క్రిశాంక్, తెలుగు స్క్రైబ్ ఛానల్(వెబ్), టీన్యూస్, తెలుగు మిర్రర్ ఛానల్స్‌పై బుధవా రం నకిరేకల్ పోలీసస్టేషన్‌లో వేర్వేరుగా మూ డు కేసులు నమోదయ్యాయి. అందులో ఒకటి ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ చట్టం కింద నమోదవ డం రాష్ట్ర వ్యాప్తంగా చర్చనీయాంశంగా మారింది. సోషల్‌మీడియా పోస్టులు, రెండు పార్టీల నేతల పరస్పర ఖండనలు బుధవారం జిల్లా అంతా ఈ వ్యవహారంతో ఉడికిపోయింది. ఓ వైపు ఉదయం నుంచే నకిరేకల్ పోలీసస్టేషన్‌లో మున్సిపల్ చైర్‌పర్సన్ రజిత, మాజీ సర్పంచ్ నకిరేకంటి నరేందర్, మరో నేత ఉగ్గిడి శ్రీనివా స్ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేయగా, మరోవైపు అసెంబ్లీ లాబీల్లో మీడియాతో చిట్‌చాట్‌లో నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం ఘా టుగా స్పందించారు. సోషల్ మీడియాలో కోతిరాముళ్లు గోకా, నాకా అన్నట్లు వ్యవహరిస్తున్నారని,తనని కెలకవద్దని హెచ్చరించారు.దళితులం టే వారికి ఈర్ష్య ఉందని,గతంలో వాళ్లకే లీకుల అలవాటుందని,పల్లీ,బఠానీలకు పేపర్లు విక్రయించుకున్న చరిత్ర వారిదేనని వ్యాఖ్యానించా రు.చదువు విలువ తనకు తెలుసని,దమ్ముంటే నేరుగా ఎదుర్కోవాలే తప్ప ఆకాశరామన్న ఉత్తరాలతో దుష్ప్రచారం చేయవద్దని హెచ్చరించారు.




**- మంత్రివర్గ విస్తరణకు ప్రభుత్వం సన్నాహాలు**


**- పదవిపై జిల్లాలోని ముగ్గురు ఎమ్మెల్యేల ఆశలు**

**- తెరపైకి ప్రేంసాగర్‌రావు, వివేక్ పేర్లు**

2లో

రాష్ట్రంలో మంత్రివర్గ విస్తరణకు సన్నాహాలు జరుగుతుండడంతో పదవి ఎవరిని వరిస్తోందన్న ఉత్కంఠ నెలకొంది. కొద్దినెలలుగా రేపుమాపంటూ ఊరిస్తున్న మంత్రివర్గ విస్తరణకు ముహూర్తం ఖరారు అయినట్టు సమాచారం. ఉగాది పర్వదినాన్ని పురస్కరించుకొని మంత్రివర్గ విస్తరణ ఉంటుందంటూ జోరుగా ప్రచారం సాగుతోంది. మూడురోజులుగా ఢిల్లీలో మంత్రివర్గ కూర్పుపై జరిగిన కాంగ్రెస్ అగ్రనేతల భేటీలో ఎట్టకేలకు ముహూర్తం ఫిక్స్ అయినట్లు తెలుస్తోంది. మంత్రి వర్గ విస్తరణ సందర్రేగా రాష్ట్రవ్యాప్తంగా ఆరుగురికి చోటు లభిస్తుందన్న ప్రచారం జరుగుతోంది. అందులో ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా నుంచి ఒకరికి మంత్రి పదవి తథ్యం అనే ప్రచారం కూడా ఉంది. ఈ విషయమై కాంగ్రెస్ హైకమాండ్ సూచన ప్రాయంగా నిర?యం తీసుకున్నట్లు తెలుస్తోంది. మంచిర్యాల జిల్లా నుంచి ముగ్గురు ఎమ్మెల్యేలు కాంగ్రెస్ నుంచి గెలుపొందినప్పటికీ సామాజిక సమీకరణలతో పార్టీలో సీనియర్లకు ప్రాధాన్యం ఉంటుందనే ప్రచారం జరుగుతోంది. మంత్రి పదవి రేసులో మంచిర్యాల ఎమ్మెల్యే కొక్కిరాల ప్రేంసాగర్‌రావు, చెన్నూర్ ఎమ్మెల్యే గడ్డం వివేకానంద, బెల్లంపల్లి ఎమ్మెల్యే గడ్డం వినోద్‌లు ఉన్నారు. వీరంతా పదవి కోసం ఎవరి ప్రయత్నాలు వారు

## పోలవరం నిర్వాసితులకు మరో 6,270 కోట్లు!



**నేరుగా ఖాతాల్లో వేసేందుకు కార్యాచరణ**

**నిర్మాణానికి సమాంతరంగా పునరావాసం**

**నేడు ప్రాజెక్టు వద్దకు ముఖ్యమంత్రి**

**ఏర్పాట్లను పరిశీలించిన మంత్రి నిమ్మల**

2లో

## భద్రాచలంలో ఘోర ప్రమాదం..

### కుప్పకూలిన ఆరంతస్తుల భవనం

**భద్రాచలం సూపర్ బజార్ సెంటర్‌లో పంచాయతీ కార్యాలయం వద్ద ఘటన**

**ఈ ప్రమాదంలో పలువురి మృతి**

**శిథిలాల కింద నలుగురు చిక్కుకున్నట్లు సమాచారం**

2లో



భద్రాచలంలో ఘోర ప్రమాదం జరిగింది. భద్రాచలం సూపర్ బజార్ సెంటర్‌లో పంచాయతీ కార్యాలయం వద్ద నిర్మాణంలో ఉన్న ఆరంతస్తుల భవనం కుప్పకూలింది.

## తొలి ఉచిత గ్యాస్ సిలిండర్ కు మార్చి 31 వరకే అవకాశం

**ఇప్పటివరకు పొందని వారు వెంటనే బుక్ చేసుకోవాలన్న మంత్రి నాదెండ్ల ప్రతి పేద ఆడబిడ్డకు ఏడాదికి 3 ఉచిత గ్యాస్ సిలిండర్లు**

**ఇప్పటివరకు 98 లక్షల మంది తొలి ఉచిత సిలిండర్ వినియోగించుకున్నారన్న మంత్రి**



ప్రతి పేద ఆడబిడ్డకు ఏడాదికి 3 ఉచిత గ్యాస్ సిలిండర్లు ఇస్తామన్న హామీని కూటమి ప్రభుత్వం నిలబెట్టుకుందని,దీపం-2 పథకంలో తొలి ఉచిత గ్యాస్ సిలిండర్ పొందేందుకు ఈ నెలాఖరు వరకే

## హామీ నెరవేరింది... సంతోషంగా ఉంది

**పిఠాపురం ప్రాంతంలో రోడ్ ఓవర్ బ్రిడ్జ్ నిర్మాణానికి నిధులు, అనుమతులు మంజూరు**

**బ్రిడ్జ్ నిర్మాణానికి ఎన్నికల సమయంలో హామీ ఇచ్చానన్న పవన్**

**నిర్మాణం పూర్తయితే ప్రజల కష్టాలు తీరుతాయని వ్యాఖ్య**

ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ నియోజకవర్గం పిఠాపురం ప్రాంతంలో రోడ్ ఓవర్ బ్రిడ్జ నిర్మాణానికి రూ. 59.70 కోట్లు మంజూరయ్యాయి. నిర్మాణానికి పాలనాపరమైన అనుమతులు లభించాయి.



## మెదడుకు పదును పెట్టండి విజ్ఞాన ప్రదర్శన చేయొద్దు

2లో

**40 ఏళ్లుగా ఉపన్యాసాలు వింటున్నా**

**కోనసీమ అందాలు సినిమాలో చూస్తున్నాం**

**కానీ... తలసరి ఆదాయంలో ఎక్కడుంది?**

**శ్రీకాకుళంలో మంత్రులు ఉన్నారు**

**కానీ, అభివృద్ధిలో జిల్లా అడుగున ఉంది**

**నేతలు, అధికారులు కలిసి పనిచేయాలి**

**కలెక్టర్ల సదస్సులో సీఎం దిశా నిర్దేశం**

"మీరు కలెక్టర్ల సదస్సు కోసం సిద్ధం కాకుండా గౌరవ పౌరుల్లా వస్తున్నారు. కానీ, బాధ్యతగల పౌరులుగా అన్ని విషయాలు తెలుసుకుని రావాలి. ఐఏఎస్ కోసం ఎంత ప్రిపేర్ అయ్యారో అంతకంటే మెరుగ్గా మీ సంసిద్ధత ఉండాలి." అని కలెక్టర్లకు ముఖ్యమంత్రి చంద్రబాబు స్పష్టం చేశారు. కాగితాలు చదవడానికి కలెక్టర్లు వస్తున్నారా అని సూటిగా ప్రశ్నించారు. ఐపీఎస్‌ల్లో కొందరు చాలా కొత్తగా, స ృజనాత్మకంగా ఆలోచిస్తున్నారని, కొత్త యాప్స్ తీసుకొస్తున్నారన్నారు. కానీ, ఐఏఎస్‌లు అలా ఉండటం లేదని అసంత ృప్తి వ్యక్తం ఏశారు. "మీరు అడ్మినిస్ట్రేషన్ సర్వీసలో ఉన్నారు. కానీ, మెరుగ్గా పనిచేయడం లేదు. మీ నాలెడ్జ్ ఇక్కడ




# ఏం చేసారు.. ఏం చేస్తారు..?

# ఏం చేసారు.. ఏం చేస్తారు..?

చూపిస్తున్నారు. నాకు కావాల్సింది అది కాదు. మీరు ఏమి చేశారో చెప్పండి ఇక్కడ విజ్ఞాన ప్రదర్శనలు వద్దు. ఏం చేయబోతున్నారో చెప్పండి" అంటూ కలెక్టర్లకు చంద్రబాబు క్లాసు తీసుకున్నారు. కలెక్టర్ల సదస్సు చివరి రోజు బుధవారం జిల్లాల వారీగా సీఎం సమీక్షలు నిర్వహించారు. "ఏప్రిల్ నుంచి గ్రామాలకు సీనియర్ అధికారులు వెళ్లి ప్రజల జీవన ప్రమాణాలు తదితర అంశాలపై అధ్యయనం చేయాలి. అసలు గ్రామంలో ఏం జరుగుతుందో తెలుసుకోవడమే సదస్సు ఉద్దేశం." అని చంద్రబాబు వివరించారు.

**సిద్ధాంతాలు చెప్పొద్దు.. ఏం చేశారో చెప్పండి** వ్యవసాయ, ఉద్యానవన రంగాల్లో డ్రోన్ల వినియోగంపై కర్నూల్ కలెక్టర్ రంజిత్ భాషా చెప్తుండగా, ముఖ్యమంత్రి జోక్యం చేసుకున్నారు. ఇక్కడ సిద్ధాంతాలు చెప్పొద్దు. ప్రాక్టికల్‌గా ఏం చేశారో చెప్పండి అని సూటిగా అడిగారు. "డ్రోన్ల వినియోగం గురించి చెప్పి ఏదీ కావొస్తోంది. ఒక్కరు కూడా చెప్పింది చేయకపోతే ఎలా ? మీరు రాజకీయనాయకుల కంటే మెరుగైన ఐఏఎస్ అనే స్థాయిలో ఉన్నారు. మీరు చెప్పింది చేయకపోతే ఎలా? మీ మెదడుకు పదును పెట్టండి. నాకు కథలు, మీ భావాలు వద్దు. రొటీన్ మీటింగులు వద్దు. నన్ను ఇంప్రెస్ చేయడానికి మాట్లాడుతున్నారు తప్ప ఫలితాలు సాధించేలా మాత్రం పని చేయడం లేదు." అని చంద్రబాబు అన్నారు.

**జిల్లా తలసరి ఆదాయం ఎంతో తెలుసా?** "మీరు ఏం చేశారో చెప్పద్దు. మీ బెస్ట్ ప్రాక్టీస్ ఉంటే చెప్పండి. ఉపన్యాసాలు వద్దు. మీ జిల్లా తలసరి ఆదాయం ఎంత." అని ఉమ్మడి గోదావరి జిల్లాల కలెక్టర్లను చంద్రబాబు ప్రశ్నించారు. "మీ తలసరి ఆదాయం తగ్గుతోంది. మీ ఐదు జిల్లాల్లో ఏలూరు బెస్ట్, నువ్వు కన్సిస్ట్ చేయవద్దు. నా లెక్కలు నాకు ఉన్నాయి. మీ ఆలోచనలు, విధానం మారాలి. ప్రజల్లో సంత ృప్తి రావాలి. మీరు ఇక్కడ ఏం నేర్చుకుంటున్నారు.? ఇక్కడికి వచ్చిన తర్వాత నేర్చుకుని వెళ్లాలి. సమస్య వాళ్లు చెబితే మంత్రులు పరిష్కారం చూపించాలి. బయో వేస్ట్‌పై ఒక్క కలెక్టర్ మాట్లాడలేదు."

**ఆ అధికారికి ఇంతకుమించిన పనేముంది?** అనకాపల్లి జిల్లా ఇన్‌చార్జ్ అధికారి గిరీష సమావేశానికి రాకపోవడంపై సీఎం ఆగ్రహం వ్యక్తం చేశారు. 'ఇంతకంటే ముఖ్యమైన మీటింగులు ఏమున్నాయి ఆయనకు. సీఎస్ గారు ఆయన్ను పిలిచి మాట్లాడండి' అని ఆదేశించారు. అధికారులు, ఉద్యోగులు పనిచేసే చోట నివాసం ఉండాలని, దీన్నొక పాలసీగా తీసుకురావాలని కోరారు.

**ఇష్టానుసారం విభజనతోనే జిల్లాల్లో సమస్యలు..** కొత్త జిల్లాల్లో అనేక సమస్యలు ఉన్నాయని ఉత్తరాంధ్ర జోనల్ ఇన్‌చార్జ్ రిటైర్డ్ ఐఏఎస్ రాజశేఖర్ తెలిపారు. దీనిపై సీఎం స్పందిస్తూ...జిల్లాలు గతంలో ఇష్టానుసారం విభజించడం వల్లే సమస్యలు వస్తున్నాయని తెలిపారు. "అన్ని జిల్లాల్లో, శాఖల్లో క్రమబద్ధీకరణ చేపట్టాలి. ఉద్యోగ ఖాళీలను ప్రమోషన్ల ద్వారా భర్తీ చేయాలి. కీలక నిర?యాలు తీసుకోవడానికి పాత జిల్లా హెడ్‌క్వార్టర్‌కు వెళ్లే పరిస్థితి ఉండకూడదు. ఏ జిల్లా నిర?యాలు ఆ జిల్లాలోనే తీసుకోవాలి. పెద్ద పోస్టులు ఖాళీగా ఉంటే తర్వాతి అధికారికి ఇన్‌చార్జ్ బాధ్యతలు అప్పజెప్పండి." అని చంద్రబాబు సూచించారు. కలెక్టర్లు వేసవిని ద ృష్టిలో ఉంచుకుని భూగర్భజలాలపై శ్రద్ధ పెట్టాలన్నారు.

**ఆరోగ్యం, ఆదాయంపై ద ృష్టి పెట్టండి..** "మీ ధ్యాస ప్రజల ఆదాయం, ఆరోగ్యంపై నిలపండి" అని చంద్రబాబు నిర్దేశించారు. చిత్తూరులో 3.50 లక్షల మంది రైతులుంటే, 15 వేల మంది ఆవులు లేనివారున్నారు. దీనిపై అధికారులు ద ృష్టి పెట్టాలని కోరారు. జోనల్ వారీగా స్కిల్ డెవల్‌పమెంట్ శిక్షణలు ఇస్తున్నామని మంత్రి లోకేశ్ తెలిపారు. స్కిల్ డెవల్‌పమెంట్ దగ్గర నుంచి ఉద్యోగం వరకూ 175 జాబ్ మేళాలు పెట్టాలని, మూడు నెలలకు ఒకసారి జాబ్ మేళాలు నిర్వహించాలని ఆదేశించారు. కాగా, ఫ్రూట్ కవర్ ఇవ్వడం వల్ల రైతులకు మేలు జరుగుతుందని, ఒక హెక్టార్‌కు 10 వేల కవర్లు ఇస్తున్నాని అన్నమయ్య కలెక్టరు వివరించారు. దీనిపై సీఎం చంద్రబాబు జోక్యం చేసుకుంటూ.. రాయలసీమలో ఏఏ పంటల్లో ఇది అవసరం..ఖర్చు ఎంత అని ఆసక్తిగా ఆరా తీశారు.

**ఇలా అయితే ఎలా?** నాలుగైదు జిల్లాల్లో ఉద్యానవన, పశు సంవర్ధక విభాగాలు ప్రైవేటు సంస్థలతో కలవడం, మార్కెట్‌కు అనుసంధానం చేయాల్సి ఉండగా, ఆ పనిలో పురోగతి లేదని చంద్రబాబు అసంత ృప్తి వ్యక్తం చేశారు. "ఉద్యానవన శాఖ కమిషనర్ ఏం చేస్తున్నారు? ఎంతమంది ఉన్నారు. అరటికి సరిగ్గా మార్కెటింగ్ చేయట్లేదు. ఇలా అయితే ఎలా? మీరు వేగంగా ముందుకు వెళ్లడం లేదు. అందుకే రేట్లు పడిపోతున్నాయి. స్థిరత్వం తీసుకురాలేకపోతున్నారు. కలెక్టర్లు కూడా అక్కడే విఫలమవుతున్నాయి. మార్కెట్ వాళ్లతో కలెక్టర్లు మాట్లాడాలి. కోల్డ్‌చైన్ లింక్ ఎంత ఉంది ? మీ దగ్గర ఏమైనా డేటా ఉందా ? రైతులు పంపిస్తున్నారు, అమ్ముతున్నారు అంతేనా ? ఉద్యానవన విభాగం ప్రొయాక్టివ్ కావాలి. ఉద్యానవన రంగంలో మనమే నెంబర్ 1. దీనిపై ప్రత్యేక హోం వర్క్ చేయాలి. రాష్ట్రంలో ఆక్వా రైతులకు రిజిస్ట్రేషన్ తప్పనిసరిగా చేయించాలి. ఆ ప్రక్రియ పూర్తి కాగానే ఆక్వాసాగుకు రూ.1.50కే యూనిట్ విద్యుత్ అందిస్తాం." అని చంద్రబాబు నిర్దేశించారు.

**సత్యసాయి బాబా వందేళ్ల సంబరాలు చేస్తాం** సత్యసాయి, అనంతపురం, కడప, నంద్యాల, కర్నూలు జోన్ గురంచి సీఎం మాట్లాడుతూ..బెంగళూరు విమానాశ్రయం వల్ల సత్యసాయి, అనంతజిల్లాకు ఉపయోగకరంగా ఉందని, కియా వచ్చిన తర్వాత పరిస్థితి మారిందని అన్నారు. "ఈ జోన్ లో సత్యసాయి జిల్లానే మెరుగ్గా ఉంది. రెండోస్థానంలో అనంతపురం ఉంది. సత్యసాయి, నంద్యాల మినహా మిగిలిన జిల్లాల్లో వ ృద్ధి బాగోలేదు. ఉద్యానవన పంటలే ఈ జిల్లాల బలం. వ ృద్ధికి అదే కారణం. ఈ జోన్‌లో చాలా మంచి అవకాశాలున్నాయి. సత్యసాయి బాబా 100 ఏళ్ల సంబరాలు (నూరో జయంతి) చేస్తాం. హంద్రీనీవా గేమ్‌చేంజర్ అవుతుంది. నంద్యాల మెడికల్ కాలేజీకి ఫండ్ టైఅప్ లేదు. ఆ పని పూర్తిచేసి వెంటనే ఆ కాలేజీలో మౌలిక సదుపాయాలు కల్పించండి. కడప ఉక్కుకర్మాగారం పనులు జిందాల్ కంపెనీ పూర్తి చేస్తుంది. కలెక్టర్ చొరవ తీసుకోవాలి." అని సీఎం కోరారు.

**మంత్రులు ఉన్నా ఉపయోగం లేదు..** ఉత్తరాంధ్ర ఆరు జిల్లాల్లో తలసరి ఆదాయంలో విశాఖ టాప్‌లో ఉన్నదని సీఎం అన్నారు. ఆరోస్థానంలో శ్రీకాకుళం ఉందని తెలిపారు." శ్రీకాకుళంలో మంత్రులు ఉన్నా ఉపయోగం లేదు. జిల్లా అభివ ృద్ధి కావడం లేదు. గిరిజన ప్రాంతాల కంటే కూడా దిగువన ఉంది. అక్కడ రాజకీయనాయకులు, అధికారులు కలిసి పనిచేయాలి. ఇరిగేషన్‌లో ఉత్తరాంధ్రపై ఎక్కువ ఫోకస్ పెట్టాలి. విశాఖలో రతన్ టాటా ఇన్నొవేషన్ హబ్ ఈ నెల్లోనే ప్రారంభిస్తాం. అక్కడ ఒక పోర్టు ప్రారంభిస్తున్నాం" అని చంద్రబాబు స్పష్టం చేశారు.

**కుంకీ ఏనుగులు ఏవీ?** కుంకీ ఏనుగులు ఇంకా ఎందుకు రాలేదని సీఎం చంద్రబాబు ప్రశ్నించారు. "రాష్ట్రంలో ఇప్పటికీ ఏనుగుల దాడులు జరుగుతూనే ఉన్నాయి. మా సొంత గ్రామంలో ఏనుగులు ఒక మనిషిని చంపేశాయి. ఎట్టిపరిస్థితుల్లో ఈ సమస్య పరిష్కారం కావాలి." అని స్పష్టం చేశారు. తిరుపతిలో మరికొన్ని పంచాయతీలను కలిపి మరో హబ్‌గా మార్చుతున్నామని, అనంత - హిందూపూర్ - కర్నూలు అభివ ృద్ధి చేసి అనంతపురం హబ్‌గా చేయాలని ఆలోచన చేస్తున్నామన్నారు. కర్నూలు జిల్లాకు ఏం చేయాలో ఆలోచించాలని కలెక్టర్లను కోరారు. "కలెక్టర్లు ఎక్కడ కూడా టవర్ల అనుమతులకు ఆలస్యం చేయకూడదు. గతంలో టవర్స్ పెట్టాలంటే ప్రభుత్వ భవనాలు ఇచ్చాం. టవర్స్‌ను ప్రమోట్ చేయాలి. ఇది అందరికీ క్లియర్‌గా చెప్తున్నాం. " అని చంద్రబాబు స్పష్టం చేశారు. కాగా, వాకింగ్ కూలర్స్‌ను తక్కువ ధరలో కొనుగోలు చేసి రైతు బజార్‌లో పెడుతున్నామని ఉత్తరాంధ్ర జోనల్ ఇన్‌చార్జ రిటైర్డ్ ఐఏఎస్ రాజశేఖర్ సీఎంకు వివరించారు.

**హోటళ్లు పెంచండి..** తూర్పుగోదావరి, కాకినాడ, కోనసీమ, పశ్చిమగోదావరి, ఏలూరు జిల్లాల కలెక్టర్లతో సీఎం మాట్లాడుతూ, ప్రభుత్వం ప్రతిపాదించిన ముఖ్యమైన సెంటర్లల్లో ఐదు వేల రూములు, మిగిలిన నగరాల్లో 2500 హోటల్ రూములు ఉండాలని ఆదేశించారు. రాజమండ్రి పుష్కరాలకు ఒక ప్రత్యేక అధికారిని నియమించాలనీ, ఇప్పటి నుంచే ఏర్పాట్లు పర్యవేక్షణ, ప్లానింగ్ చేయాలని కోరారు. సీఎం ఆదేశాల మేరకు సీఎంవో అధికారులు.. ఆరోగ్యశాఖ కమిషనర్ వీరపాండియన్, పాఠశాల విద్యాశాఖ కమిషనర్ విజయరామరాజులను పుష్కరాల ప్రత్యేక అధికారులుగా నియమించారు.

**పొదుప సొమ్ము టచ్ చేయొద్దు!** సహకార శాఖ కార్యదర్శిగా ఉన్న అహ్మద్‌బాబు ఆ రంగంలోని బ్యాంకులను కంప్యూటరైజ్ చేశారని, అదుతేమైన వర్క్ చేశారని సీనియర్ ఐఏఎస్ రాజశేఖర్ పొగడ్తలు కురిపించారు. ప్రైవేటు, కమర్షియల్ బ్యాంకుల్లో ఉన్న స్వయం సహాయక సంఘాల పొదుపు సొమ్ము రూ.24వేల కోట్లను సహకార బ్యాంకులకు మార్చాలని, అలాగైతే బ్యాంకులు స్వయం సహాయక సంఘాలకు రుణాలు ఇస్తాయని ప్రతిపాదించారు. సీఎం చంద్రబాబు ఇందులో ఏదో అంతరార్థం ఉన్నట్లు భావించినట్లున్నారు. అప్పటికప్పుడు ఆ ప్రతిపాదనను తోసిపుచ్చారు. "పొదుపు సొమ్ము 30 ఏళ్ల కష్టం. దీనిని సహకార బ్యాంకుల్లో పెట్టాలన్న ఆలోచనలు మంచివికావు. పొదుపు సొమ్మును టచ్ చేయవద్దు. తిరుమలలో వేల కోట్లు ఉన్నాయని, వాటిని రాష్ట్ర అభివ ృద్ధికి వాడుకోవచ్చని కూడా కొందరు చెబుతారు. ఆ అప్పు తర్వాత తీర్చాలి కదా. ఆ డబ్బును వాడుకుంటే భక్తుల మనోభావాలు దెబ్బతింటాయి. పొదుపు సొమ్మును టచ్‌చేయడానికి వీల్లేదు" అని సీఎం స్పష్టంగా చెప్పారు.

**హామీలు వద్దు... చేతలు కావాలి!**

విజయనగరం జిల్లాలో ఆర్థికాభివ ృద్ధిని పెంచుతామని, జిల్లా నుంచి ఆదాయాన్ని తీసుకొస్తామని హోం మంత్రి అనిత హామీ ఇచ్చారు. సీఎం స్పందిస్తూ... "మీ హామీలు నాకు వద్దు తల్లీ. నాకు ముడిపదార్థంలాంటి మెటీరియల్ ఇస్తున్నారు. అందులో ఫలితాలు కనిపించడం లేదు. ఇప్పటికే 9 నెలల సమయం గడిచి పోయింది. మీ ప్రోగ్రెస్ లెక్కలు ఇక్కడున్నాయి. ఏదైనా చేతల్లో చూపించండి" అని సూటిగా, స్పష్టంగా చెప్పారు.

## 'పది' ప్రశ్నపత్రం లీకేజీకి రాజకీయరంగు

**సోషల్‌మీడియాలో ప్రచారం చేసినందుకు కేసులు** ఈనెల 21న పదో తరగతి తెలుగు-1 ప్రశ్నపత్రం ఫొటోలు లీకయ్యాయి. నకిరేకల్‌లోని ఎస్సీ గురుకుల పాఠశాలలోని పరీక్షా కేంద్రం నుంచి ఈ ఫొటో తీసినట్టు నిర్ధారించిన పోలీసు లు ఈ కేసులో 12మందిని ఇప్పటికే రిమాండ్‌కు తరలించారు. మరొకరు పరారీలో ఉన్నారు. ఈ కేసు విచారణ సాగుతోందని పోలీసులు పేర్కొంటున్నారు. అయితే రెండు రోజుల క్రితం నుంచి ఈ లీక్ వ్యవహారంలో నిందితులైన గుడుకుంట్ల శంకర్, చింట్ల ఆకాశ్, బండి శ్రీనుకు నకిరేకల్ నియోజకవర్గ కాంగ్రెస్ నాయకులు మున్సిపల్ చైర్‌పర్సన్ రజిత, మాజీ సర్పంచ్ నరేందర్, మరో నాయకుడు ఉగ్గిడి శ్రీనివాసకు సంబంధాలున్నాయని పేర్కొంటూ తెలుగుస్క్రైబ్ యూ ట్యూబ్‌ఛానల్ (వెబ్), టీన్యూస్, తెలుగు మిర్రర్ ఛానల్ తదితర సోషల్‌మీడియా వేదికల్లో ప్రసారమైంది. వాటిని నిర్ధారణ చేసుకోకుండా మాజీ మంత్రి, బీఆర్‌ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్, ఆ పార్టీ సోషల్‌మీడియా విభాగం కన్వీనర్ కొణతం దిలీప్, మరో నాయకుడు మన్నె క్రిశాంక్ ఉద్దేశ్యపూర్వకంగా తమను అవమానించేలా వాటిని ఫార్వర్డ్ చేశారని కాంగ్రెస్ నేతలు రజిత, నరేందర్, శ్రీనివాస్ నకిరేకల్ పోలీసస్టేషన్‌లో ఫిర్యాదు చేయగా, పోలీసులు కేసులు నమోదుచేశారు. ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ చట్టం సహా కేసులు నమోదవడంతో బీఆర్ఎస్, కాంగ్రెస్ నేతల నడుమ తీవ్రస్థాయిలో పరస్పరారోపణలు వెల్లువెత్తాయి. కేటీఆర్, ఇతర బీఆర్ఎస్ నేతలపై కేసులు పెడితే సహించబోమని, చట్టాన్ని చేతుల్లోకి తీసుకుంటే చూస్తూ ఊరుకునేది లేదని మాజీ ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య, నియోజకవర్గ నాయకులు ప్రసన్నరాజ్ తదితరులు హెచ్చరించారు. అయితే దమ్ముంటే నేరుగా ఎదుర్కోవాలే తప్ప తప్పుడు ఆరోపణలు చేస్తే సహించేంది లేదని ఎమ్మెల్యే వీరేశం హెచ్చరించారు. ఇరుపార్టీల నాయకులు ఎక్కడికక్కడ పరస్పర ఆరోపణలు, హెచ్చరికలతో బుధవారం రోజంతా రాజకీయ హడావిడి నెలకొంది.

**కేసు దర్యాప్తునకు ఆటంకం కలుగుతుందనే ఆందోళన** అనూహ్యంగా ప్రశ్నపత్రం కేసుకు రాజకీయరంగు పులుముకోవడంతో దాని ప్రభావం విచారణపై పడే అవకాశముందని సర్వత్రా ఆందోళన వ్యక్తమవుతోంది. ఇప్పటికే 13 మం ది నిందితులను గుర్తించిన పోలీసులు వారిలో 12మందిని రిమాండ్‌కు తరలించారు. అయితే ప్రశ్నపత్రం లీక్ ఘటనలో మరింత లోతుగా విచారణ చేయాల్సిన అవసరం ఉంది. రాజకీయనేతల పరస్పర ఆరోపణలను పక్కనబెట్టి నిష్పక్షపాతంగా దర్యాప్తు సాగించాలనే డిమాండ్లు వస్తున్నాయి. పరీక్షా కేంద్రంలోకి నిందితులు వెళ్లడానికి ఎవరెవరు సహకరించారు? నకిరేకల్‌లో ఫొటో తీసిన ప్రశ్నపత్రం శాలిగౌరారంలో సోషల్‌మీడియా గ్రూపుల్లో ఎలా చక్కర్లు కొట్టింది? పేపర్ లీక్‌కు అసలు ప్రయత్నించారా? ప్రయత్నిస్తే వ్యక్తులుగా ఆ ప్రయత్నం చేశారా? లేక ప్రైవేట్ స్కూళ్ల యాజమాన్యాల పాత్ర ఎంతవరకు ఉంది? నిందితుల్లో ఉన్న ఒక ప్రైవేట్ స్కూల్ నిర్వాహకుడితో పాటు, ఇంకా ఎవరైనా ఈ లీక్ కోసం పనిచేశారా? గట్టి నిఘా నిర్వహించాల్సిన పోలీస్ యంత్రాంగం ప్రశ్నపత్రం ఫొటో తీసేంతవరకు ఎందుకు అడ్డుకోలేకపోయింది? అనే పలు ప్రశ్నలకు పోలీసులు, విచారణాధికారులు నిగ్గుతేల్చాలనే డిమాండ్లు వస్తున్నాయి. తాజాగా, రాజకీయరంగు పులుముకోవడంతో విచారణ పక్కదారి పట్టకుండా చూడాలని, నిష్పక్షపాతంగా దర్యాప్తు కొనసాగించాలనే సూచనలు వస్తున్నాయి.

## అమాత్య యోగం ఎవరికో?

చేస్తున్నారు. ఏడాదికాలంగా ముగ్గురు ఎమ్మెల్యేలు ఢిల్లీలోని కాంగ్రెస్ పెద్దల మద్దతు కోసం తీవ్రంగా ప్రయత్నిస్తున్నారు.

- **ఢిల్లీ పెద్దలతో భేటీలు..** రాష్ట్రంలో కాంగ్రెస్ అధికారంలోకి రాగా ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లాలో మంత్రి పదవిపై ఎమ్మెల్యేలు ఆశలు పెట్టుకున్నారు. మంచిర్యాల జిల్లా నుంచి ప్రేంసాగర్‌రావు, వివేక్, వినోద్‌లు అమాత్య పదవి కోసం పోటీ పడుతున్నారు. వీరిలో ఎమ్మెల్యే ప్రేంసాగర్‌రావు దాదాపు 14 సంవత్సరాలుగా పార్టీని నడిపిస్తూ, ఉమ్మడి జిల్లాలోనే కాంగ్రెస్‌కు జీవం పోసిన నేతగా గుర్తింపు పొందారు. రాష్ట్రంలో కాంగ్రెస్ అట్టడుగుస్థాయికి చేరినప్పటికీ ఉమ్మడి జిల్లాలో పార్టీ సజీవంగా ఉందంటే అది ప్రేంసాగర్‌రావు క ృషి వల్లనే అనే భావన ప్రతీ ఒక్కరిలోనూ ఉంది. గత అసెంబ్లీ ఎన్నికల్లో 60వేల పై చిలుకు భారీ మెజార్టీతో విజయం సాధించారు. ఉప ముఖ్యమంత్రి భట్టివిక్రమార్క, ఐటీశాఖ మంత్రి శ్రీధర్‌బాబుకు అత్యంత సన్నిహితుడుగా పేరున్న ప్రేంసాగర్‌రావుకు మంత్రివర్గ విస్తరణలో తప్పనిసరిగా బెర్త్ లభిస్తుందనే ప్రచారం జరుగుతోంది. రాష్ట్రంలో ప్రస్తుతానికి నలుగురికి మంత్రి పదవులు ఇవ్వాల్సి వస్తే రెండు రెడ్డి సామాజిక వర్గానికి, ఒకటి వెనుకబడ్డ కులస్తులకు, మరొకటి ఎస్సీ సామాజిక వర్గానికి ఇవ్వాలని కాంగ్రెస్ అధిష్ఠానం నిర?యించినట్లు తెలిసింది. ఇదే జరిగితే ఎస్సీ సామాజిక వర్గంలో మాల కులస్తుడైన గడ్డం వివేక్‌కు మంత్రి విస్తరణలో అవకాశం లభిస్తుందనే ప్రచారం జరుగుతోంది. గడ్డం వివేక్ 2023లో చెన్నూర్ నియోజకవర్గం నుంచి ఎమ్మెల్యేగా గెలుపొందారు. వివేక్ సోదరుడైన బెల్లంపల్లి ఎమ్మెల్యే గడ్డం వినోద్ సైతం మంత్రివర్గ విస్తరణపై ఆశలు పెట్టుకున్నారు. కుటుంబసభ్యులతో కలిసి ఆయన ఢిల్లీకి వెళ్లి కాంగ్రెస్ పెద్దలతో భేటి అయిన సందరాలు ఉన్నాయి. ఎస్సీ కోట కింద అవకాశం ఇస్తే తనను పరిగణలోకి తీసుకోవాలని వినోద్ పట్టుబడుతున్నారు. గతంలో ఉమ్మడి రాష్ట్రంలో మంత్రి పదవిని అలంకరించిన వినోద్ కూడా ప్రస్తుతం మంత్రి పదవి రేసులో ఉన్నారు. అలాగే ఖానాపూర్ నుంచి ఎమ్మెల్యేగా గెలచిన వెడ్మ బొజ్జు కూడా గిరిజన కోటాలో తనకు పదవి వరిస్తుందనే ఆశతో ఉన్నారు. సీఎం రేవంత్‌రెడ్డి ఢిల్లీ పర్యటన నేపథ్యంలో మంత్రివర్గ విస్తరణకు మార్గం సుగమమం అయిందనే ప్రచారం మేరకు జిల్లాలో ఎక్కడ విన్నా మంత్రి పదవిపైనే చర్చ జరుగుతుండడం గమనార్హం.

## భద్రాచలంలో ఘోర ప్రమాదం..

## కుప్పకూలిన ఆరంతస్తుల భవనం

ఈ ఘటనలో పలువురు మ ృతిచెందగా, శిథిలాల కింద నలుగురు చిక్కుకున్నట్లుసమాచారం.ఈ ప్రమాదానికి గల కారణాలు తెలియాల్సి ఉంది. అయితే, పాత భవనంపైనే మరో నాలుగు అంతస్తులు నిర్మిస్తుండగా ప్రమాదం జరిగిందని తెలుస్తోంది. నిర్వాహకులు ట్రస్ట్ పేరుతో విరాళాలు సేకరించి భవన నిర్మాణం చేస్తున్నట్లు సమాచారం. నిర్మాణంలో లోపాల వల్లే ప్రమాదం జరిగినట్టు అధికారులు భావిస్తున్నారు. ఘటన స్థలంలో సహాయక చర్యలు కొనసాగుతున్నాయి. పోలీసు, రెవెన్యూ, పంచాయతీరాజ్ సిబ్బంది ఘటనాస్థలికి చేరుకుని సహాయక చర్యలు చేపట్టారు. ఈ ప్రమాదానికి సంబంధించిన పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది.

## పాస్టర్ ప్రవీణ్ మ ృతిపై ఆందోళన

### రోడ్డు ప్రమాదం కాదు.. హత్యేనంటూ నిరసనలు

### దర్యాప్తు వేగవంతం: ఎస్పీ నరసింహ కిశోర్

**రాజమహేంద్రవరం అర్బన్, మార్చి 26** ప్రముఖ క్రైస్తవ సువార్తీకుడు ప్రవీణ్ పగడాల అనుమానాస్పద మ ృతి నేపథ్యంలో బుధవారం రాజమహేంద్రవరం ప్రభుత్వ బోధనాసుపత్రి వద్ద రోజంతా ఉద్రిక్త పరిస్థితులు నెలకొన్నాయి. తూర్పుగోదావరి జిల్లాకు చెందిన క్రైస్తవ సంఘాల నాయకు లు, ప్రవీణ్ అనుచరులతోపాటు తెలంగాణలోని ప లు ప్రాంతాలకు చెందిన క్రైస్తవ ప్రముఖులు ఆసుప త్రి వద్దకు చేరుకున్నారు. ప్రవీణ్ కుమార్ ప్రమాదవశాత్తు చనిపోలేదని.. ఆయన హత్యకు గురయ్యార ని పేర్కొంటూ నిరసన వ్యక్తం చేశారు. మరోవైపు ప్రవీణ్ మ ృతదేహానికి అధికారులు పంచనామా నిర్వహించి, పోస్టుమార్టం పూర్తిచేశారు. అనంతరం.. బందోబస్తు మధ్య మ ృత దేహాన్ని అంబులెన్సులో హైదరాబాద్‌కు తరలించారు. ఇదిలావుంటే.. క్రైస్తవ విశ్వాసులు పెద్దసంఖ్యలో మోకాళ్లపై నిలబ డి ప్రవీణ్‌కు న్యాయం జరగాలంటూ నినాదాలు చేశారు. ప్రజాశాంతి పార్టీ వ్యవస్థాపకుడు కేఏ పాల్ పోస్టుమార్టం జరుగుతున్న మార్చురీ గది లోపలకు వెళ్లడానికి ప్రయత్నించగా పోలీసులు అడ్డుకున్నారు. కాగా, ప్రవీణ్ మ ృతి కేసు దర్యాప్తు వేగంగా జరుగుతోందని ఎస్పీ నరసింహ కిశోర్ తెలిపారు. ప్రస్తుతం అనుమానాస్పద మ ృతిగా కేసు నమోదు చేశామన్నా రు. కొవ్వూరు డీఎస్పీ దేవకుమార్ ఆధ్వర్యంలో 5 ప్రత్యేక బ ృందాలు రంగంలోకి దిగాయన్నారు.




## సర్కారుకు.. ఎర్రచం'ధనం'!

### అమ్మకానికి 905 టన్నులు సిద్ధం
### నేడు ప్రపంచస్థాయి టెండర్లు
### రూ.200 కోట్లు సమకూరే అవకాశం

**మంగళం, మార్చి 26** ఆర్థిక కష్టాల్లో ఉన్న రాష్ట్ర ప్రభుత్వం ఎర్రచందనం అమ్మకాల ద్వారా కొంత ఊరట పొందాలనే ప్రయత్నం చేస్తోంది. ఈ క్రమంలో తిరుపతిలోని తిమ్మినాయుడుపాళెంలోని సెంట్రల్ గోదాములో ఉన్న 5,300 టన్నుల్లో 905.71 టన్నులకు గురువారం ప్రపంచస్థాయి(గ్లోబల్)లో వేలం వేసేందుకు సిద్ధమైంది. తద్వారా దాదాపు రూ.200 కోట్లు చేకూర్చుకోవచ్చని ప్రభుత్వం లెక్కలు వేసుకుంది. గత ఏడాది నవంబరులో నిర్వహించిన గ్లోబల్ టెండర్లకు స్పందన కరువైంది. కరోనా కారణంగా చైనాలో ఎర్రచందనం ఆధారిత పరిశ్రమలు మూతపడడంతో చందనం కొనుగోలు దారులు పెద్దగా స్పందించలేదు. తాజాగా ఎర్రచందనంతో తయారు చేసే వస్తువుల ఉత్పత్తి పరిశ్రమలు పుంజుకుంటున్న నేపథ్యంలో దాదాపు 905.71 టన్నుల ఎర్రచందనాన్ని విక్రయించడానికి ప్రభుత్వం ఏర్పాట్లు చేసింది. ఎర్రచందనం దుంగలను 3 గ్రేడ్లుగా విభజిస్తారు. ఎలాంటి వంపులు లేకుండా నిటారుగా ఉన్న, చేవ(నాణ్యత) కలిగిన ఎర్రచందనాన్ని 'ఏ గ్రేడ్'గా పరిగణిస్తారు. ఇది దాదాపు 20 నుంచి 30 సంవత్సరాల వయసున్న వ ృక్షాల ద్వారానే లభ్యమవుతుంది. ఎర్రచందనం కాండం(మొదలు) సైజును బట్టి దాని నాణ్యతను నిర?యిస్తారు. దీనికన్నా తక్కువ నాణ్యత ఉన్న దాన్ని 'బీ గ్రేడ్'గా పరిగణిస్తారు. వంపులు తిరిగి చేవ తక్కువగా ఉన్న దానిని 'సీ గ్రేడ్'గా లెక్కిస్తారు. ఆయా దుంగల నాణ్యత, వయసు ఆధారంగా ధరలను నిర?యిస్తారు. ఎమ్మెల్సీ ఎన్నికల కోడ్ కారణంగా గత నెల 28న నిర్వహించాల్సిన ఎర్రచందనం గ్లోబల్ టెండర్లు వాయిదా పడ్డాయి. ఈ క్రమంలో గురువారం నిర్వహించనున్న టెండర్లలో ఏ గ్రేడ్ ఎర్రచందనం 10, బీ గ్రేడ్ 10 దుంగలు, సీ గ్రేడ్ 30 దుంగలను విక్రయించనున్నారు.

**రూ.48.05 లక్షల డిపాజిట్** టెండర్లలో పాల్గొనే వారు రూ.48.05 లక్షలు డిపాజిట్ చేయాల్సి ఉంటుంది. వేలంలో పాల్గొన్న వారు ప్రభుత్వం నిర?యించిన ధరలకంటే ఎక్కువ ధరకు కోట్ చేసి.. దుంగలను దక్కించుకుంటే డిపాజిట్ సొమ్ము మినహా మిగిలిన సొమ్మును చెల్లించాల్సి ఉంటుంది. లేనిపక్షంలో డిపాజిట్ మొత్తాన్ని తిరిగి చెల్లిస్తారు. తాజా టెండర్లకు కొనుగోలుదారుల నుంచి మంచి స్పందన లభిస్తుందని ప్రభుత్వం భావిస్తోంది. ముఖ్యంగా చైనా, జపాన్, మలేషియా, థాయ్‌లాండ్ దేశాలకు చెందిన వ్యాపారులు రావచ్చని అంచనా వేసింది. ఇదే జరిగితే ప్రభుత్వానికి రూ.200 కోట్లు ఆదాయం వచ్చే అవకాశం ఉంది.



## పోలవరం నిర్వాసితులకు మరో 6,270 కోట్లు!

పోలవరం ప్రాజెక్టు నిర్వాసితులకు సహాయ పునరావాస ప్యాకేజీ కింద మరో రూ.6,270 కోట్లు విడుదల చేసేందుకు రాష్ట్రప్రభుత్వం సిద్ధమవుతోంది. సాధారణంగా ఏదైనా ప్రాజెక్టు నిర్మాణం పూర్తవుతుండగా.. కాంట్రాక్టర్లకు పూర్తిస్థాయి చెల్లింపులు జరపడంపైనే ప్రభుత్వం ద ృష్టి సారిస్తుంటుంది. ప్రాజెక్టుకు భూములిచ్చినవారిని మాత్రం విస్మరిస్తుంటుంది. సహాయ పునరావాస కార్యక్రమాలకు పెద్దగా ప్రాధాన్యం ఇవ్వదు. అయితే సీఎం చంద్రబాబు మాత్రం.. పోలవరం నిర్మాణానికి భూములిచ్చినవారిలో అత్యధికులు గిరిజనులే కావడంతో.. ప్రాజెక్టు పూర్తయ్యేలోపు వారికి సమాంతరంగా సహాయ పునరావాసం కల్పించాల్సిందేనని తేల్చిచెప్పారు. అటు నిర్మాణ పనులు కొనసాగిస్తూనే.. సహాయ పునరావాస ప్యాకేజీ పనులు పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. ఇందులో భాగంగానే ఆయన సారథ్యంలో టీడీపీ కూటమి అధికారంలోకి వచ్చాక.. రూ.1,000 కోట్లను నేరుగా నిర్వాసిత లబ్ధిదారుల ఖాతాల్లో జమచేసింది. ఇప్పుడు 41.15 మీటర్ల కాంటూరులో భూసేకరణ, సహాయ పునరావాసం, నగదు చెల్లింపుల కోసం రూ.6,270 కోట్లు విడుదల చేసేందుకు కార్యాచరణ సిద్ధం చేస్తోంది. 38,060 నిర్వాసిత కుటుంబాలకు గాను ఇప్పటివరకు 14,469 కుటుంబాలకు సహాయ పునరావాసం కల్పించారు. 2027 డిసెంబరులోపు ప్రాజెక్టును పూర్తిచేయాలని లక్ష్యంగా పెట్టుకున్నందున ఆ లోపు మిగిలిన నిర్వాసిత కుటుంబాలకూ సాయం అందించాలని చంద్రబాబు ఆదేశించారు. దీంతో రూ.6,270 కోట్లను గరిష్ఠంగా మూడు విడతల్లో నేరుగా ఖాతాల్లో జమచేయాలని జలవనరుల శాఖ సంకల్పించింది. మరోవైపు.. సీఎం గురువారం పోలవరం ప్రాజెక్టును సందర్శించనున్నారు. ఉదయం 10.45 గంటలకు హెలికాప్టర్లో ప్రాజెక్టు స్థలికి చేరుకుంటారు. 11 గంటల నుంచి మధ్యాహ్నం 3 గంటల వరకు అక్కడే ఉంటారు. రూ.990 కోట్ల వ్యయంతో చేపట్టిన డయాఫ్రం వాల్ పనులను, ఎగువ, దిగువ కాఫర్ డ్యాంలను పరిశీలిస్తారు. సహాయ పునరావాస కార్యక్రమాలపైనే ప్రత్యేకంగా సమీక్షిస్తారు. కాంటాక్టు సంస్థలు, ఇంజనీర్లతో సమీక్ష జరుపుతారు. ఈ సందరరేగా అధికారులు పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ఇస్తారు. సీఎం పర్యటన ఏర్పాట్లను జలవనరుల మంత్రి నిమ్మల రామానాయడు బుధవారం రాత్రి ప్రాజెక్టు స్థలి వద్ద పరిశీలించారు. అధికారులతో చర్చించారు. వాస్తవానికి 2014-19 కాలంలో చంద్రబాబు సీఎంగా ఉన్నప్పుడే పోలవరం పనులు 71.93 శాతం పూర్తికాగా.. నిర్వాసితులకు రూ.6 వేల కోట్లు అందించారు. 2019-24 మధ్య సహాయ పునరావాసాన్ని జగన్ ప్రభుత్వం పూర్తిగా విస్మరించింది. కేంద్రం నిధులిస్తేనే మీకిస్తానంటూ జగన్ నిర్వాసితుల సమక్షంలోనే చేతులెత్తేసిన సంగతి తెలిసిందే.

**78.56 శాతం పనులు పూర్తి..** ఐదేళ్లు మూలనపడిన పోలవరం పనులను చంద్రబాబు ప్రభుత్వం పరుగులు పెట్టిస్తోంది. ఇప్పటిదాకా 78.56 శాతం పూర్తయ్యాయి. 2019 నాటికి 71.93 శాతం మేర పూర్తయిన ప్రాజెక్టు పనులు.. తర్వాతి ఐదేళ్లలో 3.84 శాతమే అయ్యా యి. మళ్లీ చంద్రబాబు సీఎం అయ్యాక 2024 జూన్ నుంచి 2025 ఫిబ్రవరి నాటికి.. అంటే 89 నెలల్లోనే 2.78 శాతం పనులు పూర్తయ్యాయి. హెడ్‌వర్క్స్ పనులు 76 శాతం, కుడి కాలువ పనులు 93 శాతం, భూసేకరణ, సహాయ పునరావాసం 25 శాతం మేర జరిగాయి. ముఖ్యంగా డయాఫ్రం వాల్ పనులు శరవేగంగా నడుస్తున్నా యి. గత నెల 18న వీటిని ప్రారంభించగా.. డిసెంబరునాటికి పూర్తి చేయాలని లక్ష్యంగా నిర్దేశించుకున్నారు. ఈ వాల్ మొత్తం పొడవు 1396.60 మీట ర్లు కాగా.. ఇప్పటికి 158.20 మీటర్లు నిర్మించారు

# నంద్యాల ఐ.ఎం.ఏ ఆధ్వర్యంలో వైద్య సదస్సు

**-ఆధునిక చికిత్సా విధానాలతోఎముకల క్యాన్సర్ కు మెరుగైన ఫలితాలు: ప్రముఖ ఎముకలు, కీళ్ల క్యాన్సర్ శస్త్ర చికిత్స నిపుణులు డాక్టర్. కిషోర్ రెడ్డి**

నంద్యాల ప్రతినిధి. మార్చి 26.పల్లె వెలుగు):భారతీయ వైద్య సంఘం నంద్యాల శాఖ ఆధ్వర్యంలో, హైదరాబాద్ కూకట్ పల్లి అమోర్ హాస్పిటల్ సహకారంతో మధుమణి ఆసుపత్రి సమావేశ భవనంలో నంద్యాల ప్రాంత వైద్యులకు నిరంతర వైద్య విద్యా సదస్సు నిర్వహించారు.నంద్యాల ఐఎంఏ అధ్యక్షులు డాక్టర్ మధుసూదనరావు అధ్యక్షతన, కార్యదర్శి డాక్టర్ పనిల్ కుమార్ నిర్వహణలో జరిగిన ఈ సదస్సులో ఐఎంఏ రాష్ట్ర మాజీ అధ్యక్షులు డాక్టర్ రవి క ృష? ముఖ్యఅతిథిగా పాల్గొని సదస్సు ప్రారంభించారు.సదస్సులో అమోర్ హాస్పిటల్ మేనేజింగ్ డైరెక్టర్,సీనియర్ ఎముకలు,కీళ్ల క్యాన్సర్ శస్త్ర చికిత్స నిపుణులు డాక్టర్ కిషోర్ రెడ్డి "ఎముకలు, కీళ్ల చికిత్సలలో ఆధునిక పరిణామాలు"అన్న అంశంపై ప్రసంగిస్తూ ఆధునిక పరికరాల సహకారంతో నెలల పిల్లల నుండి వ ృద్ధాప్యంలో ఉన్న వారి వరకు ఎముకలకు వచ్చే కాన్సర్ లకు నూతన శస్త్ర చికిత్స విధానాల ద్వారా మెరుగైన, నిర్దిష్ట ఫలితాలు సాధించడానికి అవకాశం ఏర్పడిందన్నారు. అవయవాలకు ప్రమాదాలలో వికలత్వం వస్తే మామూలు స్థాయికి తీసుకువచ్చే పునర్నిర్మాణ శస్త్ర చికిత్సలు గొప్ప వరంగా మారాయి అన్నారు. అమోర్ హాస్పిటల్ పరిపాలనాధికారి, ఎముకలు, కీళ్ళ నిపుణులు డాక్టర్ బుడ్డా శ్రీకాంత్ రెడ్డి సదస్సులో మాట్లాడుతూ అమోర్ హాస్పిటల్ లో ఎముకలు కీళ్ల అత్యాధునిక శస్త్ర చికిత్సల విభాగంతో పాటు వివిధ స్పెషాలిటీ, సూపర్ స్పెషాలిటీ విభాగాలలో ప్రజలకు ఆధునిక చికిత్సలు అందుబాటులోకి తీసుకువచ్చామని వివరించారు. తమ ఆసుపత్రి సేవా ద ృక్పథంతో రోగులకు సహకరిస్తుందన్నారు.వక్తలను ఐఎంఏ నంద్యాల జ్ఞాపికలతో సత్కరించారు.ఈ కార్యక్రమంలో ఐఎంఏ రాష్ట్ర మాజీ అధ్యక్షులు డాక్టర్ రవి క ృష?, ఐఎంఏ నంద్యాల అధ్యక్ష కార్యదర్శులు డాక్టర్ మధుసూదనరావు, డాక్టర్ పనిల్ కుమార్, ఐఎంఏ రాష్ట్ర ఉపాధ్యక్షులు డాక్టర్ విజయభాస్కర రెడ్డి, రాష్ట్ర కమిటీ సభ్యులు డాక్టర్ కాతా మధుసూదన్ రెడ్డి, డాక్టర్ అనిల్ కుమార్, నంద్యాల ఐఎంఏ మాజీ అధ్యక్షులు డాక్టర్ సహదేవుడు, డాక్టర్ వసుధ రాణి, అమోర్ హాస్పిటల్ ఎగ్జిక్యూటివ్ సీతారామమూర్తి,అధిక సంఖ్యలో నంద్యాల ప్రాంత వైద్యులు పాల్గొన్నారు.




## గూటుపల్లి గ్రామంలోమాజీ సర్పంచ్ ని పరామర్శించిన మాజీ మంత్రి బుగ్గన.



బేతంచెర్ల మార్చి 26 పల్లె వెలుగు బేతంచెర్ల మండల పరిధిలోని గుటుపల్లె గ్రామానికి చెందిన మాజీ సర్పంచ్ వెంకటస్వామి అనారోగ్యంతో బాధపడుతున్న సమాచారం తెలుసుకున్న మాజీ మంత్రి బుగ్గన రాజేంద్రనాథ్ రెడ్డి బుధవారంగూటు పల్లె గ్రామానికి వెళ్లి,మాజీ సర్పంచ్ వెంకటస్వామిని పరామర్శించారు. ఆస్పత్రి రిపోర్టులను పరిశీలించి ధైర్యంగా ఉండాలని,మెరుగైన వైద్యం కోసం తన వంతు సహకారం అందిస్తామని మాజీ సర్పంచ్ కు బుగ్గన భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ బుగ్గన నాగభూషణం రెడ్డి, వైఎస్ఆర్సిపి జిల్లా ప్రధాన కార్యదర్శి సీతారామ చంద్రుడు, వైఎస్ఆర్సిపి జిల్లా అధికార ప్రతినిధి పుసులూరు మురళీక ృష?, బేతంచెర్ల మండల కన్వీనర్ కుంచా తిరుమలేశ్వర రెడ్డి,గూటు పల్లె సర్పంచ్ శ్రీరాములు, వైస్ ఎంపీపీ రంగస్వామి వైఎస్ఆర్సిపి నాయకులు నెరేడుచర్ల నాగేశ్వరరావు, భరణి, పురుషోత్తం, గోపాల్, భీమన్న గారి శేఖర్, శ్రీనివాసులు. గూటుపల్లి గ్రామ నాయకులు పాల్గొన్నారు.

## గోరంట్ల హంద్రీ నదిపై నిర్మాణంలో ఆగిపోయిన బ్రిడ్జిని వెంటనే పూర్తి చేయాలి సిపిఎం



ప్రజా చైతన్య యాత్ర సందరరేగా సిపిఎం పార్టీ బ ృందం గోరంట్ల గ్రామాన్ని సందర్శించి గ్రామ సమస్యలను అడిగి తెలుసుకోవడం జరిగింది గోరంట్ల గ్రామంలో గత ప్రభుత్వ హయాంలో బ్రిడ్జి నిర్మాణం కొరకు హంద్రీ నదిలో పిల్లర్లలను లేపి అంతటి తోనే వదిలేశారు ప్రస్తుత ప్రభుత్వం హంద్రీ నదిపై నిర్మాణంలో ఆగిపోయిన బ్రిడ్జిని వెంటనే పూర్తి చేయాలని సిపిఎం పార్టీ మండల నాయకులు గపూర్ మియా జీపీ వీరన్న. డిమాండ్ చేశారు ఈ బ్రిడ్జి నిర్మాణం పూర్తయితే క్రిష?గిరి మండలం వెల్దుర్తి మండలం నుండి కోడుమూరుకు రావాల్సిన వారికి అలాగే మంత్రాలయం ఎమ్మిగనూరు ఆదోని కి వెళ్లడానికి మంచి అవకాశం ఉంది ఆ గ్రామాలకు సౌకర్యంగా ఉంటుంది ప్రస్తుతం బ్రిడ్జి నిర్మాణం లేక హంద్రీలో రాకపోకలకు ఇబ్బంది కలిగింది ఈ నిర్మాణం పూర్తయితే గ్రామాల ప్రజలే కాదు రైతాంగానికి కూడా పెద్ద ఎత్తున మేలు జరుగుతుంది గోరంట్ల మజర గ్రామమైన కొత్తపల్లిహంద్రి అవతలనే ఉంది అలాగే గోరంట్ల రైతుల పొలాలు ఎక్కువ శాతం హంద్రీ అవతలనే ఉన్నాయి కాబట్టి బ్రిడ్జి నిర్మాణాన్ని వీలైనంత తొందరలో నిర్మాణం పూర్తి చేయాలని గ్రామస్తులు కూడా కోరుతున్నారు అలాగే గ్రామంలో ప్రధాన రహదారి డ్రైనేజీ సమస్య చాలా తీవ్రంగా ఉన్నది గ్రామంలో కొన్నిచోట్ల సిసి రోడ్లు కూడా సరిగ్గా లేవు రోజురోజుకు గ్రామ జనాభా పెరుగుతున్నది జనాభా కనుగొనంగా ఇంటి స్థలాలు ఇచ్చి పక్క ఇండ్ల నిర్మించాలని వారు అన్నారు వెల్దుర్తి కోడుమూరు ప్రధాన ఆర్ అండ్ బి రహదారి పూర్తిగా చెడిపోయింది ప్రయాణికులు ఆ రోడ్డున వెళ్లాలంటే భయపడుతున్నారు ఇదివరకు ఆ రోడ్డు వెంట చాలా ప్రమాదాలు జరిగి ఎంతమంది చనిపోయారు కూటమి ప్రభుత్వం ఈ రహదారిని మరియు నిర్మాణంలో ఆగిపోయిన బ్రిడ్జిని.డ్రైనేజీ వ్యవస్థను వెంటనే నిర్మించాలని సిపిఎం పార్టీ డిమాండ్ చేస్తుంది . ఈ కార్యక్రమంలో సిపిఎం నాయకులు మునుస్వామి స్థానిక నాయకులు.నరేష్. మాదన్న. శ్రీనివాసులు. తదితరులు పాల్గొన్నారు

## మహిళా సంఘాలను అభివృద్ధి బాటలో నడిపించడమే టిడిపి ముఖ్య ఉద్దేశం.

### పాణ్యం ఎమ్మెల్యే శ్రీమతి గౌరు చరిత రెడ్డి.



గడివేముల పల్లె వెలుగు నంద్యాల జిల్లా పాణ్యం నియోజకవర్గంలోని గడివేముల మండలంలో ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమంలో భాగంగా గడివేములలో మండల కేంద్రంలో మహిళా సంఘాలకు బ్యాంకు ద్వారా రుణాలు ఇప్పించి వారికి అభివ ృద్ధి బాటలో నడిపించడమే తెలుగుదేశం యొక్క ముఖ్య ఉద్దేశమని ఎమ్మెల్యే శ్రీమతి చరిత రెడ్డి గారు అన్నారు, ఈ కార్యక్రమంలో ఐదు సంఘాలకు నాగమణి స్వయం సహాయక సంఘము 10 లక్షలు, సాయిబాబా స్వయం సహాయక సంఘము 10, లక్షలు అంకిత స్వయం సహాయక సంఘము 8 లక్షలు, స్వర? లక్ష్మి స్వయం సహాయక సంఘం మూడు లక్షలు మణికంఠ స్వయం సహాయక సంఘం5 ఐదు లక్షలు మొత్తము 36లక్షలు రూపాయలు శాంక్షన్ లెటర్ ఇవ్వడం సంఘం మహిళలకు ఎమ్మెల్యే చేతుల మీదుగా ఇవ్వడం జరిగింది, ఈ కార్యక్రమంలో మండల టిడిపి నాయకులు మాజీ మండల అధ్యక్షుడు వంగాల శ్రీనివాసరెడ్డి మండల టిడిపి కన్వీనర్ దేశం సత్యనారాయణరెడ్డి, తాసిల్దార్ వెంకటరమణ,ఎంపీడీవో వాసుదేవ గుప్త,మండల మహిళా సమైక్య గౌరవ సలహాదారురాలు బత్తుల సుభద్రారెడ్డి, ఒడ్డులక్ష్మీదేవి, అనసూయమ్మ, అసిస్టెంట్ ప్రాజెక్టు మేనేజర్ నాగరాజు, సీసీలు చెన్నయ్య,మహబూబి, ఎన్.చెన్నయ్య, మహిళా సంఘల లీడర్లు సభ్యులు పాల్గొన్నారు,

# పేద మహిళలకు చీరలు పంపిణీ







నంద్యాల ప్రతినిధి. మార్చి 26 .పల్లె వెలుగు):భాను రూరల్ అండ్ అర్బన్ రీసెర్చ్ డెవలప్ మెంట్ సోసైటీ వ్యవస్థాపకుడు లయన్ దనాల రవికాంత్ బాబు ఆధ్వర్యంలో రంజాన్ పండుగ సందర్భంగా ముస్లిమ్, దూదేకుల, మహిళలకు చీరలు పంపిణీ కార్యక్రమం నిర్వహించడం జరిగింది.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా దనాల గంగ రాజు పాల్గొన్నారు.ఈ కార్యక్రమానికి ఆర్థిక సహాయం దాతలు దేవరగుట్టు మాబుబాష, గఫార్ ఖాన్, నిజాముద్దీన్, శెట్టి ప్రభాకర్, సయ్యద్ ఖాద్రి, పి. యన్. ఎస్, రాయుడు, నాగ లక్ష్మి, సమీరా (పాణ్యం) చేశారు.భాను స్వచ్ఛంద సంస్థ అధ్యక్షులు రవి కాంత్ బాబు మాట్లాడుతు మా 150సేవ కార్యక్రమం రంజాన్ పండుగ కావడం చాల సంతోషంగా ఉంది,ముస్లిమ్ దూదేకుల పేద మహిళలకు చీరలు పంపిణీ చేయడం చాల సంతోషం గా ఉంది, ఈ కార్యక్రమం విజయవంతం కావడానికి ముఖ్య కారణం దాతల ఆర్థిక సహాయం అన్నారు.ఈ కార్యక్రమానికి ఆర్థిక సహాయం చేసిన ప్రతి దాతకు పేరు పేరున నా హ ృదయ పూర్వక ధన్యవాదములు తెలిపారు.ఈ కార్యక్రమం లో భాను సంస్థ సభ్యులు విజయ్ పాల్, సాయి క ృష?, రాముడు అస్రాఫ్, భాషరూన్, షాలేమ్ రాజు పాస్టర్,తదితరులు పాల్గొన్నారు.

## శ్రీ మద్దులేటీ స్వామి శ్రీ లక్ష్మి దేవమ్మ హుండీల లెక్కింపు.

**హుండీల ద్వారా 39 లక్షల 66 వేల రూపాయలు 47 గ్రాముల బంగారు 1కెజి 300 గ్రాములు వెండి సమకూరినది.ఈవో.**



బేతంచెర్ల మార్చి 26(పల్లె వెలుగు ) బేతంచెర్ల మండలము ఆర్ఎస్. రంగాపురం గ్రామ పరిధిలో వెలసిన ప్రముఖ వైష?వ క్షేత్రం, లక్షలాది మంది భక్తుల ఆరాధ్య దైవం శ్రీ మద్దులేటీ లక్ష్మీ నరసింహ స్వామి దేవస్థానం నందు శ్రీ స్వామి అమ్మవార్లకు భక్తులు హుండీలలో వేసిన ముడుపులు కానుకలను ఉపకమిషనర్ %ఒ%శ్రీ మద్దులేటి దేవస్థానం కార్య నిర్వహణ అధికారి ఎం. రామాంజనేయులు, దేవాదాయ అధికారి వి. జనార్ధన్,ఆధ్వర్యంలో దేవస్థానం దిబ్బందితో కలిసి ఈ నెల 25వ తేది మంగళ వారం హుండీల లెక్కింపు చేపట్టడం జరిగింది 58 రోజుల నుండి మార్చి 25 వరకు నాటి వరకు 58 రోజుల శ్రీ మద్దులేటీ స్వామి వారిహుండీ లెక్కింపులో 34 లక్షల 38 వేల 935 రూపాయలు 47 గ్రాముల బంగారు,1 కేజీ 300 గ్రాముల వెండి అలాగే శ్రీ మహాలక్ష్మి అమ్మవారి హుండీ లెక్కించగా 5 లక్షల 27 వేల 81 రూపాయలు వచ్చినది. మొత్తంగా 58 రోజులకు శ్రీ స్వామి అమ్మవార్ల హుండీలలో భక్తులు వేసిన నగదు 39 లక్షల 66 వేల 66 రూపాయలతో పాటు 47 గ్రాముల బాంగారు మరియు 1 కెజి 300 గ్రాముల వెండి వచ్చినదని ఉపకమిషనర్ %ఒ% దేవ దేవ స్థానం కార్య నిర్వహణ అధికారి ఎం. రామాంజనేయులు తెలిపారు.

## అయిల్ ఫామ్ పంట సాగుపై రైతు అవగాహన సదస్సు




కొత్తపల్లి- పల్లె వెలుగు నంద్యాల జిల్లా వారి అధ్వర్యంలో కొత్తపల్లి మండలంలో ఆయిల్ పామ్ పతంజలి ఫుడ్స్ లిమిటెడ్ మరియు ఉద్యానశాఖ పంట సాగుపై బుధవారం రైతు అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి అతిధులుగా మండల ఉద్యాన అధికారి కె చందన, గ్రామ సర్పంచ్. మోహన్ , పతంజలి ఫుడ్స్ లిమిటెడ్ జిల్లా మేనేజరు మహదేవయ్యలు పాల్గొన్నారు ఈ సందరరేగా వారు మాట్లాడుతూ నేషనల్ మిషన్ ఆన్ ఎడాయిల్ ఆయిల్స్ - ఆయిల్ పామ్ (ఎన్ఎంఇఓ- ఓ పి) స్కీమ్ క్రింద ఆయిల్ పామ్ పంటసాగు చేసుకుంటే రైతులకు అందించే సబ్సిడీ వివరాలను తెలియజేశారు. ఒక ఎకరాకు 57 మొక్కల చొప్పున త్రిభుజాకార పద్ధతిలో ఒక సంవత్సరం వయస్సు ఉన్న మొక్కలను రైతులకు 100 శాతం సబ్సిడీ రూపంలో ఉచితంగా అందజేస్తారు . మొక్కలను నటిన నాల్గవ సం? నుండి గెలలు దిగుబడిని ఇస్తుంది . ఈ స్కీమ్ క్రింద ఆయిల్పామ్ నాటిన రైతులకు ఒక హెక్టారుకు, ఒక సం?నికి రూ. 10,500/- చొప్పున నాలుడు సం?రాల పాటు సబ్బిడి రూపంలో అందిస్తారు, ఈ సబ్సిడీ ఆయిల్పామ్ పంట ఎరువుల ఖర్చుకు మరియు ఆయిల్పామ్ మొక్కల మధ్య అంతర పంటల సాగుకు ప్రోత్సాహకంగా అందజేయడం జరిగుతుంది. ఈ మొక్కలను త్రిభుజాకార పద్ధతిలో మొక్కకు మొక్కకు 9 మీ. దూరంలో నాటుకోవాలి. ఒకసారి నాటుకుంటే 30 సం౹ఎల వరకు ఈ మొక్కలు వుంటాయి . 4 వ సం౹ఎ చివర నుండి 25 సం౹11ల పాటు ఎకరాకు లక్ష నుండి లక్షాయాభై వేల వరకు నికర ' ఆదాలయాన్ని పోందవచ్చు . ఈ పంట వేసుకోవాలనుకుంటే నీటి వసతి కలిగి వుండాలి. ఈ ఆయిల్ పామ్ గెలలను కేంద్ర ప్రభుత్వం నిర?మించిన ధరకు కంపెనీ వారి కలెక్షన్ సెంటర్ల ద్వారా కొనుగోలు చేయడం జరుగుతుంది. కావున నీటి వసతి కలిగిన ఆసక్తిగల రైతులు గ్రామ రైతుసేవా కేంద్రాన్ని సంప్రదిస్తే కంపెనీ అధికారులు, ఉద్యానశాఖ వారి సహాయంతో ఈ ఆయిల్పామ్ మొక్కలను రైతుల పొలాల్లో నాటించి, ఎప్పటికప్పుడు సలహాలను అందిస్తూ మేలైన దిగుబడులను సాధించడానికి తోడ్పాటును అందిస్తారు ఈ కార్యక్రమంలో డిప్యూటి మేనేజరు. రమణారెడ్డి కొత్తపల్లి ఎఇఓ నాగశ్రీ కోవారి బ్రిస్ కంపెనీ జిల్లా మీసీరాము కంపెని సిబ్బంది, రైతులు, ఆర్బీకే సిబ్బంది ఇందులో పాల్గొన్నారు



## బేతంచెర్లలో ప్రజా సమస్యల పరిష్కారవేదికలో పాల్గొన్నఎం ఎల్ఎ.



బేతంచెర్ల మార్చి 26 పల్లె వెలుగు ) డోన్ ఎమ్మెల్యే కోట్ల జయ సూర్య ప్రకాష్ రెడ్డి ప్రజా సమస్యల పరిష్కార వేదిక (గ్రీవెన్స్) కార్యక్రమంలో భాగంగా, బుధవారం నాడు బేతంచర్ల పట్టణంలోని ఆర్ అండ్ బి అతిథి గ ృహంలో,ప్రజల నుండి వినతిపత్రాలు స్వీకరించారు. ఈ సందరరేగా, ప్రజలు నీటి సరఫరా, రోడ్లు, పింఛన్లు, విద్యుత్, ఆరోగ్య సదుపాయాలు వంటి ప్రధాన సమస్యలను ఎమ్మెల్యే కు వివరించారు.ఎమ్మెల్యే ప్రతి వినతిని శ్రద్ధగా పరిశీలించి, సంబంధిత శాఖాధికారులతో సమన్వయం చేసి తగిన చర్యలు తీసుకుంటానని హామీ ఇచ్చారు. ప్రజా సంక్షేమమే తన ప్రధాన లక్ష్యమని పేర్కొంటూ, అభివ ృద్ధికి నిరంతరం క ృషి చేస్తానని స్పష్టం చేశారు. ప్రజలు ఎప్పుడైనా తమ సమస్యలను తెలియజేయవచ్చని సూచిస్తూ, వాటి పరిష్కారానికి తగిన చర్యలు తీసుకుంటానని భరోసా ఇచ్చారు.ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు, స్థానిక ప్రజాప్రతినిధులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.



## ఫిజికల్ సైన్స్ పరీక్షకు 13 మంది విద్యార్థులు గైహాజరు

కొత్తపల్లి- పల్లె వెలుగు: పది పరీక్షల్లో ఆరవ రోజు బుధవారం జరిగిన ఫిజికల్ సైన్స్ పరీక్షకు 13 మంది విద్యార్థులు గైహాజరు అయ్యారని పరీక్షల చీఫ్ ఎగ్జామినర్లు వెంకటరమణ ఆచారి, వెంకటశివుడులు తెలిపారు. కొత్తపల్లి పరీక్షా కేంద్రం నందు 175 మంది విద్యార్థులకు గాను 169 మంది, గోకవరం పరీక్షా కేంద్రంలో 88 మందికి గాను 81 మంది విద్యార్థులు హాజరు అయ్యారని వెల్లడించారు. రెండు కేంద్రాలలో 263 మంది విద్యార్థులకు గాను 250 మంది హాజరు కాగా 13 మంది గైహాజరు అయ్యారని వారు పేర్కొన్నారు.

## రాహుల్ గాంధీపై యోగి సంచలన వ్యాఖ్యలు

కాంగ్రెస్ పార్టీ మాజీ అధ్యక్షుడు, లోక్ సభలో ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ వల్ల కాంగ్రెస్ కంటే బీజేపీకే ఎక్కువ ప్రయోజనమని ఉత్తరప్రదేశ్ ముఖ్యమంత్రి యోగి ఆదిత్యనాథ్ పేర్కొన్నారు. ప్రతిపక్షంలో అలాంటి నేత ఒకరు ఉంటే అధికార పక్షం సాఫీగా నడుస్తుందంటూ ఎద్దేవా చేశారు. రాహుల్ చేసిన భారత్ జోడో యాత్రపైనా యోగి విమర్శలు గుప్పించారు. అది భారత్ జోడో యాత్ర కాదని భారత్ థోడో యాత్ర అని విమర్శించారు. రాహుల్ గాంధీ విదేశాలకు వెళ్లి అక్కడ మన భారత దేశాన్ని తీవ్రంగా విమర్శిస్తారని, ఆయన వ్యాఖ్యల వెనకున్న మర్మాన్ని ప్రజలు గ్రహిస్తున్నారని వివరించారు. ఈ మేరకు ఓ మీడియా సంస్థకు ఇచ్చిన ఇంటర్వ్యూలో యోగి ఈ వ్యాఖ్యలు చేశారు.

# ఆస్తి పన్నుకు మాత్రమే 50% వడ్డీ మాఫీ

**నగరపాలక అదనపు కమిషనర్ ఆర్.జి.వి. క్రిష? ఈ నెలాఖరులోగా ఏకమొత్తంలో చెల్లిస్తేనే వర్తింపు సెలవు దినాల్లో సైతం పన్ను వసూళ్ల కేంద్రాలు తెరిచే**

కర్నూలు పల్లె వెలుగు...... భవనాలు, ఖాళీ స్థలాలపై ఉన్న బకాయిలకు మాత్రమే 50% వడ్డీ రాయితీ వర్తిస్తుందని నగరపాలక అదనపు కమిషనర్ ఆర్.జి.వి. క్రిష? స్పష్టం చేశారు. బుధవారం ఆయన నగరపాలక కార్యాలయంలోని పన్ను వసూళ్ల కేంద్రాన్ని పరిశీలించారు. ఈ సందరరేగా ఆయన మాట్లాడుతూ.. భవనాలు, ఖాళీ స్థలాలకు సంబంధించి ప్రస్తుత ఆర్థిక సంవత్సరంతో పాటు, పాత బకాయిలన్నీ ఏక మొత్తంలో చెల్లిస్తేనే 50% వడ్డీ రాయితీ వర్తిస్తుందని తెలిపారు. ఇప్పటికే వడ్డీతో చెల్లించిన బకాయిదారులకు, వచ్చే ఆర్థిక సంవత్సరంలో సర్దుబాటు చేయడం జరుగుతుందన్నారు. ఈ నెల 31 తో ఆర్థిక సంవత్సరం ముగుస్తుందని, ఆదివారం ఉగాది, సోమవారం రంజాన్ దినాల్లో సైతం పన్ను వసూళ్ల కేంద్రాలు, ప్రత్యేక కౌంటర్లు తెరిచే ఉంటాయన్నారు. ఈ నెలాఖరున రాష్ట్ర వ్యాప్తంగా పన్ను చెల్లింపుదార్ల రద్దీ ఎక్కువగా



ఉండొచ్చని, కావున బకాయిదారులు చివరి వరకు వేచి ఉండొద్దని సూచించారు. సత్వరమే పన్నులు చెల్లించి, 50% వడ్డీ రాయితీ పొందాలని అదనపు కమిషనర్ పేర్కొన్నారు. కార్యక్రమంలో మేనేజర్ యన్.చిన్నరాముడు పాల్గొన్నారు.

# అర్ధరాత్రి కంగారు పెట్టించిన ఆటో డ్రైవర్



**కౌన్సిలింగ్ చేసి మందలించిన పోలీసులు**
**ఊపిరి పీల్చుకున్న కర్నూలు పోలీసులు**

కర్నూలు పల్లె వెలుగు.. మంగళవారం రాత్రి 1.45 నిమిషాలకు కర్నూలు కాల్వబుగ్గ – సోమాయాజుల పల్లె మధ్య నా ఆటో ను దోపిడి దొంగలు తీసుకెళ్ళారని కమాండ్ కంట్రోల్ కి ఒక వ్యక్తి కాల్ చేసి సమాచారం ఈ క్రింది విధంగా ఇచ్చారు.నంద్యాల నుండి కర్నూలు వైపు వెళ్తుంటే ఇద్దరు వ్యక్తులు నా ఆటోను ఆపి, నా పై దాడి చేసి గాయపరిచి , నా ఆటో ఎత్తుకెళ్ళారని కాల్వబుగ్గ సమీపంలో 2 కిలోమీటర్ల దూరంలో ఉన్న నయారా పెట్రోల్ బంక్ లో కి వచ్చి కర్నూలు పోలీసులకు ఫోన్ చేసి సమాచారం అందించడంతో కర్నూలు కమాండ్ కంట్రోల్ నుండి కర్నూలు పోలీసులు అప్రమత్తం అయ్యారు. జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్ ఐపియస్ ఆదేశాల మేరకు కర్నూలు డిఎస్పీ జె. బాబు ప్రసాద్ ఆధ్వర్యంలో కర్నూలు సబ్ డివిజన్ పోలీసులను అప్రమత్తం చేశారు. చెక్ పోస్టులు, కర్నూలు సరిహద్దు ప్రాంతాలలో అర్ధరాత్రి తనిఖీలు నిర్వహించారు. కర్నూలు డిఎస్పీ జె. బాబు ప్రసాద్ ఓర్వకల్లు కు అర్ధరాత్రి వెళ్ళి చూడడం జరిగింది. కాల్వబుగ్గ దగ్గరకు వెళ్ళి సంఘటన జరిగిన ప్రాంతానికి వెళ్ళి చూస్తే ఆటో లోయ లో పడింది. ఆటో డ్రైవర్ కు బాగా గాయాలు అయ్యాయి . జరిగిన విషయం...పోలీసుల విచారణలో ఈ ఆటో డ్రైవర్ పేరు మనోజ్ (32) కు , మిర్యాల గూడ, నల్గొండ జిల్లా కు చెందిన వ్యక్తి. అతను జమ్ములమడుగు చెందిన ఆమె ను పెళ్ళి చేసుకున్నాడు. భార్య గొడవ పడి జమ్ముల మడుగు కు వాళ్ళ ఇంటికి వెళ్ళింది.ఆటో డ్రైవర్ తన భార్య కోసం నల్గొండ జిల్లా , మిర్యాల గూడ నుండి ఒక వారం రోజుల నుండి ఆటో నడుపుకుంటూ జమ్ముల మడుగు కు బయలు దేరాడు. జమ్ములమడుగు వెళ్ళి తిరుగు ప్రయాణంలో నంద్యాల నుండి రాత్రి 11 కు బయలు దేరి కర్నూలు కు వచ్చే



సమయంలో ఓర్వకల్లు పోలీసుస్టేషన్ పరిధిలోని కాల్వబుగ్గ దగ్గర లోయ లో ఆటో పడి ఈ సంఘటన జరిగింది. ఆటో దొంగలించారనేది నన్నూరు టోల్ గేట్ దగ్గర వెళ్ళి సిసి కెమెరాలను తనిఖీలు చేస్తే ఆటో నే వెళ్ళలేదని తెలిసింది. ఆటో డ్రైవర్ ను బాగా విచారిస్తే మద్యం తాగిన మత్తులో నేను ఏమి మాట్లాడానో తెలియడం లేదని, బ్రెయిన్ సరిగా పని చేయలేదని తెలిపాడు. ఆటో డ్రైవర్ ను కర్నూలు పోలీసులు మందలించి కౌన్సిలింగ్ చేసి పంపించారు. లోయలో పడిన ఆటో ను జెసిబితో తీయించారు.

## ప్రజల నుండి అర్జీ లు స్వీకరిస్తున్న ఎమ్మెల్యే సింధు



పుట్టపర్తి సత్యసాయి జిల్లా మార్చి 26 పల్లె వెలుగు పుట్టపర్తి లోని ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి, మాజీ మంత్రి పల్లె రఘునాథ్ రెడ్డి ఆధ్వర్యంలో ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో బుధవారం ప్రజా దర్బార్ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమా పుట్టపర్తి మండల ప్రజలు హాజరై సమస్యల పరిష్కారం కోసం అందజేశారు. ఎమ్మెల్యే ప్రజల సమస్యలను వాటిని పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో అధికారులు, పాల్గొన్నారు.

## తెలుగు రాష్ట లలో గ్రామ దేవతల దేవర ఉత్సవాలు కులమతాలకతీతంగా జరుగుతాయి

**ఎస్ వి మోహన్ రెడ్డి మాజీ ఎమ్మెల్యే మరియు వైస్సార్సీపీజిల్లా అధ్యక్షులు**



కర్నూలు పల్లె వెలుగు .... బుధవారం మాజీ ఎమ్మెల్యే మరియు వైఎస్ఆర్సిపి కర్నూలు జిల్లా అధ్యక్షులు ఎస్ వి మోహన్ రెడ్డి , డోన్ మాజీ శాసనసభ్యులు బుగ్గన రాజేంద్ర నాద్ రెడ్డి తో కలిసి నంద్యాల జిల్లా ప్యాపిలి మండలంలోని మెట్టుపల్లె గ్రామం లో అంగరంగ వైభవంగా నిర్వహించిన గ్రామదేవతలైన పెద్దమ్మ తల్లి సుంకులమ్మ తల్లి గంగమ్మ తల్లిల దేవర మహోత్సవమునకు ముఖ్యఅతిథిగా హాజరై గ్రామ దేవతకు పూజాది పునస్కారాలు నిర్వహించారు ఈ సందరరేగా ఆయన మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాలలో ప్రజలు కుల మతాలకతీతంగా దేవతల ఉత్సవాన్ని నిర్వహిస్తారని దీనివలన గ్రామానికి మేలు జరిగి పాడిపంటల పుష్కలంగా లభిస్తాయని వారి నమ్మకం అని తెలిపారు. గ్రామదేవతల కృపాకటాక్షాలు గ్రామం పై ఉండి అందరికీ మేలు జరగాలని తాను కోరుకుంటున్నట్లు తెలిపారు. అంతకుముందు గ్రామ పెద్దలు వారికి మేల తాళాలతో ఘనంగా స్వాగతం పలికారు వారి వెంట వైఎస్ఆర్సిపి సీనియర్ నాయకులు పాల్గొన్నారు



## అంగన్వాడీ కార్యకర్తల మూడు రోజుల శిక్షణ ముగిసింది



కొత్తపల్లి- పల్లె వెలుగు మండలలో దుద్యాల గ్రామంలో జడ్పీహెచ్ హైస్కూల్ నందు అంగన్వాడీ కార్యకర్తలకు మూడు రోజుల శిక్షణా కార్యక్రమం ముగించడం జరిగింది, ఈ శిక్షణలో భాగంగా మొదటి రోజు 0 నుంచి 5 సంవత్సరాల పిల్లల యొక్క పోషణ మరియు విద్య, రెండవ రోజు పిల్లల యొక్క లోప పోషణ గుర్తింపు పిల్లల యొక్క బరువులు ఎత్తులు తూచడం ద్వారా లోప పోషణ కలిగిన పిల్లలను గుర్తించి వారి యొక్క సలహాలు సంప్రదింపులు, వారిని ఎలా సంరక్షించాలి, సమతుల ఆహారంపై అవగాహన పై శిక్షణ ఇవ్వడం జరిగింది, మూడవ రోజు దివ్యాంగుల పిల్లలను ఎలా గుర్తించాలి, పుట్టినప్పటినుంచి ఆరు సంవత్సరాల్లో పిల్లలను అంగవైకల్యం ను గుర్తించి, తల్లిదండ్రులకు సలహాలు సూచనలు ఎలా ఇవ్వాలి అనే కార్యక్రమం పై అవగాహన కల్పించడం జరిగింది, ఈ కార్యక్రమానిలో ఎ సి డి పి ఓ మంగావల్లి ఐ సి డి ఎస్ సూపర్వైజర్లు నాగేశ్వరమ్మ, ఆశీర్వాదమ్మ, మండలంలోని అంగన్వాడీ కార్యకర్తలు పాల్గొనడం జరిగింది

## అరుదైన ఎన్నో ఆధ్యాత్మిక సాధనలు ఈ శ్రీక్రోధినామ సంవత్సరం తీసుకువస్తోంది.

మంత్రాలయం మార్చి26 పల్లె వెలుగు ఈసంవత్సరం ఆగస్టు 4వ తేదీన అరుదైన అవకాశం వస్తోంది. ఆషాఢ మాసం. ఆదివారం అమావాస్య. పుష్యమి నక్షత్రంలో రానుంది. ఈరోజు చాలా శక్తివంతమైన రోజు. సూర్యునికి ఇష్టమైన ఈఆదివారం నాడు, అమావాస్య రావడం చాలా అరుదు. అందులోనూ పుష్యమీ నక్షత్రం కలసి వస్తున్నాయి. ఈమహిమో పేతమైన రోజును మహాపురాణాలు ఈవిధంగా చెబుతున్నాయి. ఈఏడాది 3 ఆగస్టు 2024 శనివారం మధ్యాహ్నం 3:31 గంటలకు అమావాస్య తిథి ప్రారంభం అవుతుంది. మరుసటి రోజు 4 ఆగస్టు 2024 ఆదివారం మధ్యాహ్నం 3:54 గంటల వరకు ఉంటుంది. ఇదే రోజున పుష్యమి నక్షత్రం మధ్యాహ్నం 1:26 గంటల వరకు ఉంటుంది. ఈరోజు ఎవ్వరిని హింసించడం కాని ఎవ్వరిని ఇబ్బందిపెట్టడం చెయ్యకండి. కోరి కష్టాలు తెచ్చిపెట్టుకున్నట్టే అవుతుంది. పుష్యమి లేదా ఆరుద్రా లేదా పునర్వసు నక్షత్రాలలో ఏదో ఒకటి అమావాస్యలో వస్తే అది పిత్రార్చనలకు మహాపర్దినం. ఆ రోజున అర్చిస్తే పితృదేవతలు 12 సంవత్సరాలు తృప్తి చెందుతారు అని పురుషోత్తమ పురాణమైనటువంటి విష?పురాణం చెబుతోంది. ఆషాఢమాసం అమావాస్య (ఆగస్టు4) రోజున పెద్దలకు పిండప్రదానం, తిలతర్పణ చేయాలి. ఇవి చేయలేని వారు కనీసం గోసేవ చేసుకోవాలి. తమకు దగ్గరలో ఉన్న గోశాలకు వెళ్ళి, తమ పెద్దలను పేరు పేరునా తలచుకొని ఆవులకు మేత




వేస్తే పిండతర్పణాదులు చేసిన ఫలం వస్తుంది. సాధారణంగా పితరుల అర్చన చేయడానికి కొన్ని నియయాలు, నిషేధాలు ఉన్నాయి. గోరూపంలో ఉన్న పెద్దలను సేవించడానికి ఎటువంటి నిషేధాలు లేవు. ఆడవారు, మగవారు, పిల్లలు, పెద్దలు, తల్లిదండ్రులు జీవించి ఉన్నవారు/లేనివారు అనే భేదం లేకుండా అందరూ ఆవుకు గ్రాసం వేసి, పెద్దలను స్మరించుకొని, నమస్కరించు కోవచ్చు. దీనివలన కలిగే లాభం ఏడుకొండలూ ఎక్కి, మొక్కి, నిలువుదోపిడీ ఇచ్చినా కలుగదు. ఎందుకంటే మనం కోరిన కోరికలు తీర్చే డిపార్టుమెంటు వెంకన్నది కాదు, పితరులది! మీరు పిలువకుండా మీ కూడా ఉండి, మీకు ఏంకావాలో అహర్నిశం చూస్తూ. మీకోసమే ఉన్న దేవతలే పితరులు. వారు ఉన్నదే మీకోసం. ఈసత్యం మరిచిపోతే పితరుల శాపాలు తగులుతాయి. ఆషాఢమాసం అమావాస్య ( ఆగస్టు4) పెద్దలను అర్చిస్తే అశ్వమేధ యాగాలు చేసిన ఫలం లభిస్తుంది.

## మాజీ ఎమ్మెల్యే అక్రమ అరెస్టులను ఖండించిన ఉషశ్రీ

సోమందపల్లి శ్రీ సత్య సాయి జిల్లా మార్చి 26 (రాజకీయ వెలుగు) పల్లె వెలుగు రాప్తాడు మాజీ ఎమ్మెల్యే తోపుదుర్తి ప్రకాష్ రెడ్డి అక్రమ అరెస్టును మాజీ మంత్రి, వైసిపి జిల్లా అధ్యక్షురాలు ఉషశ్రీ చరణ్ ఖండించారు. బుధవారం సోమందపల్లి మండల కేంద్రంలోని వై జంక్షన్ వద్ద



పోలీసులు తోపుదుర్తి ప్రకాష్ రెడ్డి ని అరెస్ట్ చేసి పోలీస్ స్టేషన్ తరలించారు. ఈ విషయాన్ని తెలుసుకున్న ఉషశ్రీ చరణ్ సోమంత పోలీస్ స్టేషన్ వద్దకు చేరుకున్నారు. కార్యక్రమంలో పార్టీ నాయకులు, పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు.

## అతి త్వరలోనే మొత్తం అన్ని బిల్లులు చెల్లిస్తాం: డి.ఈ.ఓ. ప్రసాద్ బాబు

అనంత పురం (అర్బన్ )మార్చి 26 పల్లె వెలుగు అనంతపురం జిల్లాలో కోడిగుడ్లకు సంబంధించి నవంబర్ డిసెంబర్,జనవరి, మూడు నెలల తో పాటు15 మండలాలకు తయారు చేసిన బిల్లులు ప్రస్తుతం పెండింగ్ లో ఉన్నట్లు డిఈఓ ప్రసాద్ బాబు బుధవారం తెలిపారు. బడ్జెట్ వచ్చిన వెంటనే బిల్లులు లను చెల్లిస్తామన్నారు. చిక్కి, కుకింగ్, కాస్ట్ బిల్లులు కూడా పెండింగ్ లో ఉన్నాయన్నారు. బడ్జెట్ లేదన్నారు. ఏం. డి.ఏం. వర్కర్లకు ? 1000 గౌరవ వేతనం ఫిబ్రవరి వరుకు చెల్లించామన్నారు.



## ఎస్సార్ ఇంగ్లీష్ మీడియం విద్యార్థినికి నవోదయకు ఎంపిక.

**కే.రిత్విక కు అభినందనలు తెలిపిన ఉపాధ్యాయులు.**

మద్రిపాడు మార్చి 26 పల్లె వెలుగు : మద్రిపాడు మండల కేంద్రంలో గల ఎస్సార్ (లీడ్ స్మార్ట్ క్లాసెస్) ఇంగ్లీష్ మీడియం పాఠశాలలో విద్యను అభ్యసిస్తున్న కె. రిత్విక ఇటీవల నిర్వహించిన 2024 - 25 సంవత్సరం నవోదయ ప్రవేశాల పరీక్షలలో చోటు



దక్కించుకున్నది. మద్రిపాడు గ్రామానికి చెందిన కే.రిత్విక స్థానిక పాఠశాల ఆయన ఎస్ఆర్ ( లీడ్ స్మార్ట్ క్లాసెస్ ) పాఠశాలలో ఉపాధ్యాయులు అందించినటువంటి చక్కటి నవోదయ పరీక్ష ప్రత్యేక శిక్షణ తరగతులతో నవోదయలో సీటు దక్కించుకోవడం తమ పాఠశాల పేరు ప్రతిష్టలను పెంచే దిశగా ఉన్నాయని కే. రిత్విక కు పాఠశాల యాజమాన్యం మరియు ఉపాధ్యాయులు అభినందనలు తెలిపారు.

## అప్సర హత్య కేసులో కోర్టు సంచలన తీర్పు

హైదరాబాద్ సరూర్‌నగర్ పరిధిలో జరిగిన అప్సర హత్య కేసులో రంగారెడ్డి కోర్టు సంచలన తీర్పునిచ్చింది. పెళ్లి చేసుకుంటానని నమ్మించి అప్సర (30) అనే యువతిని అత్యంత దారుణంగా హతమార్చిన పూజారి వెంకట సాయిక ృష?కు జీవిత ఖైదు విధించింది. ఇరువైపులా వాదనలు విన్న రంగారెడ్డి కోర్టు ఈ మేరకు బుధవారం నాడు తీర్పును వెల్లడించింది.


**అసలేం జరిగిందంటే...** పూజారి సాయిక ృష? పని చేసే ఆలయానికి వచ్చే క్రమంలో అప్సరకు అతడితో ఏర్పడిన పరిచయం ప్రేమగా మారింది. ఆ తర్వాత ఇద్దరు శారీరకంగా దగ్గరయ్యారు.

## దొరికిన దాంట్లో తింటూ తృప్తితో జీవనం సాగించాలి.





మంత్రాలయం మార్చి26 పల్లె వెలుగు (ప్రతినిధి) కొందరు గణపతికి “గరిక మాత్రమే సమర్పించాం” అంటారు. అయితే ఆగరికనే ఇవ్వండి. ఆగరిక నాకడుపు నింపుతుందేమో చూద్దాం. అన్న గణపతికి ఆగరిక తెచ్చి ఇస్తారు. ఆదుర్వారం (గరిక) తీసుకుని నోట్లో వేసుకుని, ‘తృప్తోస్మి’ అని వాళ్ళతో. నా కడుపు నిండిపోయింది. అంటాడు చిన్నపిల్లవాడు సంతోషించినట్లుగా ఆమాట వినగానే, ఆ దంపతులు స్వామీ! నీవ్వెవరో మహానుభావుడివి. ఆ అర్ధం అయ్యింది. నువ్వు మేము నిత్యం ఆరాధించే గణపతివి. మమ్మల్ని అనుగ్రహించడానికి ఇలా వచ్చావా! తండ్రీ! నీ అనుగ్రహానికి నోచుకున్న మేమెంత ధన్యులమంటూ కన్నుల నుండి ఆనంద భాష్పధారలు ప్రవిస్తుండగా గణపతికి ప్రణమిల్లుతారు.తన అసలు రూపంతో కనిపించిన గణపతి వారిని తనలో ఐక్యం చేసుకుంటాడు. ఆవిషయం విన్న జనక మహారాజు ఇన్ని దానధర్మాలు చేసానే నేను. నన్ను అనుగ్రహించలేదు గణపతి అని చింతిస్తుంటే ఆయన వద్దకు వచ్చిన నారద మహర్షి.. “రాజా! నువ్వు దానధర్మాలు గొప్పకోసం చేశావు. అది నీ అహంకారానికి దారి తీసింది. అహంకారంతో చేసే పనులను భగవంతుడు హర్షించడు. ఆ దంపతులు తమకున్న దాంట్లో తృప్తి పడి, నిరంతరం గణపతిని దుర్వారాలతో పూజించి, ఆయనలో ఐక్యం పొందారు. మనం చేసే పని భగవద్ అర్పితంగా చేస్తే అది సతాలీతాలను ఇస్తుంది అని బోధిస్తాడు. అది విని జనకుడు నిజం తెలుసుకున్నవాడై ఆదంపతుల వలెనే దర్పం లేకుండా, నిరంతరం దుర్వారంతో గణపతిని అర్చించి, తరిస్తాడు. అలా ఒక్క దుర్వారం (రెండు గరికలు) గణపతికి భక్తిగా సమర్పించి, నమస్కరిస్తే తన అపార కరుణను వర్షించి, వారిని తనలోనే ఐక్యం చేసుకుంటాడు గణపతి.



## ట్రాఫిక్ నియంత్రణ,హెల్మెట్ పై అవగాహన

**మన్సురుద్దీన్,ట్రాఫిక్ సిఐ**



కర్నూలు పల్లె వెలుగు. ....కర్నూలు నగరంలోని, వివిధ ట్రాఫిక్ పాయింట్ల వద్ద బుధవారం డిజిపి, జిల్లా ఎస్పీ సూచనల మేరకు ట్రాఫిక్ సిఐ మన్సురుద్దీన్ ఆధ్వర్యంలో మైపర్ ఫార్మసి,నారాయణ పాఠశాలల విద్యార్థులతో




కలిసి ట్రాఫిక్ నియంత్రణ, హెల్మెట్ అవగాహనా కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్భంగా ట్రాఫిక్ సిఐ మన్సురుద్దీన్ మాట్లాడుతూ వాహనదారులు ప్రమాదాలను అరికడదాం – గమ్యాన్ని చేరుకుందాం అనే విధంగా ట్రాఫిక్ నిబంధనలు ప్రతిఒక్కరు పాటించాలని సూచించారు.హెల్మెట్ వాడడం వల్ల ప్రమాదంలో మనిషికి రక్షణ కల్పిస్తుందని వారు తెలిపారు.ఈ కార్యక్రమంలో ట్రాఫిక్ సిబ్బంది,విద్యార్థులు పాల్గొన్నారు.

# హంద్రీ నీవా కాలువ నీటితో గూటు పల్లె చెవును నింపాలి.



## ఎంఎల్ఎకు వినతిపత్రం ఇచ్చిన ఎపి. రైతు సంఘం.

బేతంచెర్ల మార్చి 26( పల్లె వెలుగు ) బేతంచెర్ల పట్టణంలోని ఆర్ %డ% బి గెస్ట్ హౌస్ నందు బుధవారం ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంనకు డోన్ ఎంఎల్ఎ కోట్ల జయ సూర్య ప్రకాష్ రెడ్డి,మండల స్థాయి అధికారులు హాజరయ్యారు. ఈ సందర్బంగా ఎపి. రైతుసంఘం ఆధ్వర్యంలో ఎంఎల్ఎకు వినతిపత్రం సమర్పించారు.ముఖ్యంగా బేతంచెర్ల మండలం నందు గూటు పల్లె చెవు దాదాపు 22 ఎకరాల విస్తీర?ంలో ఉన్నది.ఈ చెవును హంద్రీ నీవాసుజల ప్రవంతి నీటి కాలువ నుండి, ఎత్తి పోతల ద్వారాగూటు పల్లె చెవును నింపవలయునని ఎపి. రైతు సంఘం మండల కమిటి,ఎంఎల్ఎ కోట్ల జయ సూర్య ప్రకాష్ రెడ్డికి వినతిపత్రం సమర్పించడమైనది. రైతు సంఘం జిల్లా ఉపాధ్యక్షులు వి. సుబ్బరాయుడు, బేతంచెర్ల మండల రైతు సంఘం కార్యదర్శి పి. రామ మోహన్, సంఘం గౌరవ అధ్యక్షుడు ఎన్. కిష్టన్న, మండల నాయకులు సి. శ్రీనివాసులు మాట్లాడుతూ, బేతంచెర్ల మండలంలో,ఏ ఒక్క ఎకరానికి కూడా సాగునీరు లేకపోవడం వల్ల. మండలంలోని రైతాంగం తీవ్ర కరువు కాటకాలతో కొట్టు మిట్టాడు తున్నారు. పూర్తిగా వర్షాధారిత మెట్ట ప్రాంతం. వర్షం పైనే ఆధారపడి పంటలు సాగు చేసుకోవాలి.వర్షాలు కురవక పోతే పంటలు ఎండిపోతాయి. గూటు పల్లె చెరువులో నీరు నిలువ ఉంటే రైతులు తమ పొలాలలో వేసుకున్న పంటలను, బోరు బావులతో పంటలను ఎండి పోకుండా కాపాడు కొను తున్నారు.వర్షాలు రాక పోతే భూగర్భ జలాలు అడుగంటి పోయి, బోరు బావులకు నీరు అందదు.తద్వారా రైతులు వేసుకున్న పంటలు ఎండిపోవుట జరుగు చున్నది.రైతులు



వేసిన పంటలు ఎండిపోయి, పెట్టిన పెట్టుబడులు చేతికి రాక నష్టాల పాలవుతున్నారు అప్పుల పాలవుతున్నారు.అందువల్ల ఈ గూటు పల్లె చెరువు పై భాగానా పోవుతున్న, హంద్రీ నీవా సుజల ప్రవంతి నీటి కాలువ నుండి, ఎత్తిపోతల ద్వారా,గూటు పల్లె చెవును నీటితో నింపి, రిజర్వాయర్ గా నిర్మించాలి. తద్వారా ఈ చెరువు చుట్టుప్రక్కన ఉన్న ముసలాయి చెరువు, ముద్దవరం చెరువులతో పాటు మండలంలోగల చెరువులకు, కుంటలను నీటితో నింపితే, పశు పక్షాదులకు త్రాగునీరు లభిస్తుంది. ఇప్పటికైనా ఎంఎల్ఏ కోట్ల సూర్య ప్రకాష్ రెడ్డి స్పందించి, ప్రభుత్వం ద ృష్టికి తీసుకు వెళ్లి,గూటుపల్లె చెరువును నీటితో నింంపి, రిజర్వాయర్ గా చేయాలని ఎపి. రైతు సంఘం నాయకులు ఎం ఎల్ఎను కోరడం జరిగింది.

# సంగమేశ్వరంలో క్యూలైన్లు కటాంజనాల ఏర్పాటు



కొత్తపల్లి-పల్లె వెలుగు ప్రాచీన సంగమేశ్వరాలయం క ృష్ణా?జాలల నుంచి పూర్తిగా బయటపడింది. దీంతో భక్తులకు అందుబాటులోకి వచ్చింది. ఇప్పటి నుంచి సంగమేశ్వరుడు అనునిత్యం భక్తులచే పూజలు అందుకోనున్నాడు. అయితే ఇక్కడికి వచ్చే భక్తులకు ఎటువంటి ఇబ్బంది కలగకుండా ఉండేందుకు చర్యలు మొదలు పెట్టారు. స్వామి వారి దర్శనార్థం వచ్చే భక్తులకు ఇబ్బంది లేకుండా ఆలయ పురోహితులు బుధవారం ఆలయ ప్రాంగణం నుంచి గరాలేయం వరకు స్టీల్ క్యూలైన్లను ఏర్పాటు చేయించారు. అదేవిధంగా ఆలయ చుట్టూ ఇనుప కటాంజనాలను అమర్చింప చేశారు.విటితోపాటు విద్యుత్ పునర్ధరణ చర్యలు కూడా ప్రారంబించారు. ఆలయం భయట ఉండే 4 నెలల పాటు భక్తులకు ఎటువంటి ఇబ్బంది తలెత్తకుండా చూస్తామని చెప్పారు.

# ఎం. పీ. పీ. ఎన్నికల నేపథ్యంలో ఉద్రిక్తత 144 సెక్షన్ అమలు



రామగిరి సత్యసాయి జిల్లా మార్చి 26 పల్లె వెలుగు రాప్తాడు నియోజకవర్గం రామగిరి ఎంపీడీఓ ఆఫీస్ దగ్గర వైసీపీ, టీ డీ పీ. శ్రేణులు ల మధ్య ఘర్షణ జరిగిన సంగతి తెలిసిందే. రాడ్లు,కర్రలతో పరస్పరం దాడి చేసుకున్నారు. పలు వాహనాలు ధ్వంసం కాగా ఇరు వర్గాలను పోలీసులు చదరగొట్టారు. ఎస్పీ రత్న ఆదేశాల మేరకు ధర్మావరం డీస్పీ హేమంత్ అక్కడికి చేరుకొని వాహనాలను రామగిరి పిఎస్ కు తరలించారు. రేపు రామగిరి ఎంపీపీ ఎన్నికల నేపథ్యంలో 144 సెక్షన్ అమలు చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు.

# పెంచిన ఇంటి పన్నులు రద్దు చేయకపోతే మరో ఇంటి పన్నుల పోరాటం చేస్తాం.



## సిపిఎం నాయకుల హెచ్చరిక

కర్నూలు పల్లె వెలుగు....... కర్నూలు నగర కార్పొరేషన్ అధికారులు పెంచిన ఇంటి పనులు తగ్గించకపోతే గతంలో కల్లూరు కాలనీలో ఇంటి పన్నులు పెంచినప్పుడు చేసిన పద్ధతుల్లో పెంచిన ఇంటి పనులకు వ్యతిరేకంగా సుదీర పోరాటం చేస్తామని సిపిఎం జిల్లా కార్యదర్శి గౌస్ దశే సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు పి నిర్మల, రాముడు హెచ్చరించారు. బుధవారం స్థానిక కర్నూలు నగరపాలక సంస్థ కార్యాలయం ముందు పెంచిన ఇంటికి తగ్గించాలని విస్తరించిన కాలనీలో త్రాగునీటి సౌకర్యం కల్పించాలని రద్దయిన క్యాప్ ఆటోలను తిరిగి పునరుద్ధరించాలని మరో సమ్మర్ స్టోరేజ్ ట్యాంక్ నిర్మాణం చేపట్టాలని కోరుతూ సిపిఎం పార్టీ ధర్నా కార్యక్రమాన్ని చేపట్టింది. సిపిఎం పార్టీ ఓల్డ్ సిటీ కార్యదర్శి ఎం రాజశేఖర్ అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి వారు మాట్లాడుతూ సిపిఎం పార్టీ మార్చి 8వ తేదీ నుండి ప్రజా చైతన్య యాత్ర పేరుతో నగరంలో వివిధ వార్డుల్లో పర్యటించి ప్రజా సమస్యలు తెలుసుకోవడం జరిగిందని మా ద ృష్టికి వచ్చిన సమస్యలు మున్సిపల్ అధికారులు తక్షణమే పరిష్కారం చేయాలని వారు తెలిపారు. నగరంలో మున్సిపల్ కార్యాలయానికి ఎదురుగా ఉన్న ఎన్ ఆర్ పేట కొత్తపేట ప్రకాష్ నగర్ లాంటి ప్రాంతాలతో పాటు కొత్తగా విస్తరించిన కాలనీలో నీటి సమస్య చాలా తీవ్రంగా ఉందని, మున్సిపల్ అధికారులు పన్నులు వసూలు చేయడానికి పెట్టే పెట్టే శ్రద్ధలో సగభాగం త్రాగునీటి సౌకర్యం కోసం కేటాయిస్తే కర్నూలు నగరంలో త్రాగునీటి సమస్య పరిష్కారం అవుతుందని వారు విమర్శించారు. 2009లో ఆరోజు ఉన్న జనాభాకు తగ్గట్టుగా నిర్మించిన సమ్మర్ స్టోరేస్ ట్యాంకు మినహా ఆ తర్వాత మరో సంవత్సర స్టాంప్ నిర్మాణం చేపట్టాలని ఒత్తిడి వచ్చిన మున్సిపల్ అధికారులు రెండవ సంవత్సర స్టాంప్ నిర్మాణం చేపట్టలేదని వారు తెలియజేశారు. జనాభా పెరుగుతుంది దానికి తగ్గట్టుగా పైప్లైన్ మార్చాలని కనీస జ్ఞానం కూడా మున్సిపల్ అధికారులకు లేదని వారు విమర్శించారు. అధికారంలో కూర్చున్న తెలుగుదేశం కూటమి ప్రభుత్వం జగన్ పరిపాలన చేస్తుందా లేదా కూటమి పరిపాలన చేస్తుందా ప్రజలకు సమాధానం చెప్పాలని వారు తెలియజేశారు. గత జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వం మున్సిపల్ పరిధిలో 196 197 198 జీవోలను తీసుకుని వచ్చి ప్రతి సంవత్సరం 15 శాతం ఇంటి పనులు పెంచేలా చేసిందని ఆనాడు ఆ జీవోలను వ్యతిరేకించి, మేము అధికారంలోకి వస్తే తక్షణమే రద్దు చేస్తామన్న చంద్రబాబు ఆ జీఓ లను అలాగే కొనసాగించి ప్రతి సంవత్సరం 15% ప్రజలపై పన్నులు వేసే పద్ధతిని కొనసాగించడం అంటేనే జగన్ ప్రభుత్వానికి టిడిపి కూటమి ప్రభుత్వానికి తేడా లేదని చాలా స్పష్టంగా అర్థం అవుతుంది అని వారు తెలియజేశారు. కూటమి ప్రభుత్వమే పరిపాలన చేస్తుంటే 198 జీవనం తక్షణమే రద్దు చేయాలని వారు డిమాండ్ చేశారు. అలాగే నగరంలో పారిశుద్ధ్య కార్మికుల కొరత కారణంగా మురికి కాలువల శుభ్రత నానాటికి తీవ్రమవుతున్నదని రోడ్లమీదకి మురికి నీరు వస్తున్న మున్సిపల్ అధికారులకు పట్టడం లేదని ఉన్న కార్మికుల ప్రియమైన భారం వేసే పద్ధతిని



కొనసాగిస్తున్నారని ఇది సరైన పద్ధతి కాదని వారు తెలిపారు. తక్షణమే పారిశుద్ధ్య కార్మికుల సంఖ్యను పెంచాలని, రద్దు చేసిన క్యాబ్ ఆటో లను తిరిగి పునరుద్ధరించి నగరంలో ఇంటింటికి చెత్త సేకరించి పద్ధతిని కొనసాగించాలని వారు తెలిపారు. టెడుకో ఇండ్లలో నివాసం ఉంటున్న వారికి కన్వెన్షన్ సౌకర్యాలు కల్పించడంలో నగరపాలక సంస్థ వైఫల్యం చెందిందని వారు విమర్శించారు. కర్నూల్ నగర కార్పొరేషన్ లో ఉన్న పాలకమండలికి ఈ విషయాలు ఏవి పట్టమని ఎక్కడ కమిషన్లు వస్తాయి ఏ రకంగా డబ్బులు సంపాదించాలనే తపన తాపత్రయం తప్ప నగరం ఏర్పు గాని లేదు నగరంలో ఉన్న శాసనసభ్యులకు కానీ ప్రజా సమస్యలు పట్టడం లేదని వారు విమర్శించారు. ఇప్పటికైనా మున్సిపల్ అధికారులు నగర ప్రజలపై భారం వేయకుండా పెంచిన పనులు తగ్గించాలని జీవో నెంబర్ 198నే రద్దు చేయాలని, మరో సంవత్సర నిర్మాణం కోసం నిధులు కేటాయించి తక్షణమే నిర్మాణాన్ని చేపట్టాలని వారు తెలిపారు. అనంతరం అక్కడికి వచ్చిన అడిషనల్ కమిషనర్ కి వినతిపత్రం ఇచ్చి వివిధ కాలనీలో ఉన్న సమస్యలు పరిష్కారం చేయాలని ఆయన ద ృష్టికి తీసుకుని వచ్చారు. ఈ కార్యక్రమంలో సిపిఎం నగర నాయకులు సాయిబాబా సుధాకరప్ప, నరసింహులు విజయ్ షరీఫ్ అబ్దుల్లా రామక ృష? నగేష్ అలివేలమ్మ అరుణ పాల్గొన్నారు.

# గిరిజన యువతకు ప్రత్యేక శిక్షణ ఇవ్వాలి



కర్నూలు పల్లె వెలుగు ......జిల్లాలో గిరిజన యువతకు ప్రత్యేకంగా నిరుద్యోగులకు స్వయం ఉపాధి శిక్షణ కార్యక్రమాలు ఏర్పాటు చేయాలని బుధవారం సెట్కూరు జిల్లా యువజన సంక్షేమ అధికారి వేణుగోపాల్ ని మర్యాద పూర్వకంగా కలిసి కోరడమైనది.ఈ సందర్భంగా టి ఎస్ ఎఫ్ రాష్ట్ర అధ్యక్షులు రాగిరి చంద్రప్ప మాట్లాడుతూ జిల్లా లో ఎంతో మంది గిరిజన నిరుద్యోగ యువత ఉపాధి లేక నిరుద్యోగులుగా ఉన్నారన్నారు అలాంటి వారిని గుర్తించి ప్రభుత్వం వారికి ప్రత్యేకంగా శిక్షణ కార్యక్రమాలు ఏర్పటు చేసి ఉద్యోగ అవకాశాలు కల్పించి గిరిజన నిరుద్యోగ యువతను ప్రభుత్వం అన్ని రకాలుగా ఆదుకోవాలని కోరారు . ఈ కార్యక్రమంలో టి ఎస్ ఎఫ్ నాయకులు అంజి నాయక్,రమేష్, తదితరులు పాల్గొన్నారు.

# రాయితీపై వ్యవసాయ యంత్రాలు పంపిణీ... వ్యవసాయ యాంత్రికరణతో రైతులకు లబ్ధి...





పల్లె వెలుగు వెలుగోడు: మండలం స్థానిక రైతు సేవ కేంద్రం నందు శ్రీశైలం శాసనసభ్యులు శ్రీ బుడ్డ రాజశేఖర్ రెడ్డి గారు రైతులకు ప్రభుత్వ రాయితీపై వ్యవసాయ యంత్రాలు పనిముట్లు పంపిణీ చేశారని ఏవో పవన్ కుమార్ తెలిపారు. వారు మాట్లాడుతూ.. వ్యవసాయ శాఖలో వ్యవసాయ యాంత్రీకరణ పథకం కింద 50% సబ్సిడీతో వ్యవసాయ పనిముట్లు యంత్రాలు రైతులకు అందుబాటులో ఉన్నాయని, రోటవేటరు, 9 కొయ్యల టీల్లర్, రెండు డిస్క్లప్లవలు, 10 తైవాన్ హోండా స్ప్రేయర్లు రైతులకు పంపిణీ చేశారు.ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవడానికి సంబంధిత రైతు సేవ కేంద్రం నందు పట్టాదారు పుస్తకం,ఆధార్ తో రైతులు రిజిస్ట్రేషన్ చేసుకోవాలని కోరారు. అలాగే 2023 సెప్టెంబర్ లో ఆత్మహత్య చేసుకున్న ధూపం నాగేశ్వరరావు అను రైతు భార్య ధూపం పద్మావతమ్మకు ఏడు లక్షల రూపాయలు పరిహారం పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో మండల స్పెషల్ ఆఫీసర్ జిల్లా అటవీ అధికారి నాగ మునేశ్వరి, ఆత్మకూరు ఏడి ఆంజనేయ,ఎమ్మార్వో శ్రీనివాసులు ఎంపీడీవో మధుసూదన్ రెడ్డి, ఏవో పవన్ కుమార్, రైతు సేవ కేంద్రం సిబ్బంది, మండల నాయకులు అన్నారపు శేషి రెడ్డి, కే సి కెనాల్ చైర్మన్ బన్నూరు రామలింగేశ్వర్ రెడ్డి, రఘుస్వామి రెడ్డి, అంబల రామక ృష?రెడ్డి, మాధవరం సుధాకర్ రెడ్డి రైతులు తదితరులు పాల్గొన్నారు.

# అప్పుల బాధ తట్టుకోలేక రైతన్న ఆత్మ



కూడేరు అనంతపురం జిల్లా మార్చ్ 26 (క్రైమ్ న్యూస్) పల్లె వెలుగు జై జవాన్,జై కిసాన్ అక్కడ జవాన్ దేశ సరిహద్దుల్లో తన ప్రాణాలు అర్పించి దేశాన్ని రక్షిస్తాడు.. అతనికి గౌరవం మొదలైంది లాభాలు. కానీ ఇక్కడ రైతన్న మాత్రం దేశానికి అన్నం తినిపిస్తాడు, తాను మాత్రం అప్పుల బాధ తాళలేక పురుగుల మందు తాగి లేక ఏ చెట్టుకో పుట్టుకో ఉరి వేసుకొని ప్రాణాలను ప్రాణాలను అర్పిస్తాడు. ఇద్దరు చేసే పని ఒకటే ఒకరు దేశానికి అన్నం తినిపిస్తాడు మరొకడు దేశం కోసం ప్రాణాలు అర్పిస్తాడు. మర్యాదలు మాత్రం చాలా మార్పు ఎందుకు? ఇంకా అసలు విషయానికొస్తే కోడేరు మండలం నారాయణపురం లో బుధవారం రైతు సుంకన్న అప్పుల బాధ లేక ఉరి వేసుకున్నాడు. సభ్యులు కోసం ఆసుపత్రికి తరలించారు. పరీక్షించిన వైద్యులు సుంకన్నా అప్పటికే చనిపోయాడని నిర్ధారించారు. సుంకన్న పంటసాగు కోసం అప్పులు చేశాడని బంధువులు తెలిపారు. ఈ ఘటనపై దర్యాప్తు చేయాల్సిఉంది.

# విద్యార్థులకు అత్యుత్తమ నైపుణ్యాలను అందించడమే లక్ష్యం



నంద్యాల ప్రతినిధి. మార్చి 26 . పల్లె వెలుగు):నంద్యాల శాంతిరాం ఇంజినీరింగ్ కళాశాల కెరీర్ డెవలప్మెంట్ సెల్ సిడిసి మరియు వాలిస్ లైఫ్ స్కిల్స్ ఇంటర్నేషనల్ ప్రైవేట్ లిమిటెడ్ మధ్య విద్యార్థుల శిక్షణ, సర్టిఫికేషన్లు, స్కిల్ డెవలప్మెంట్, మరియు ఉద్యోగ అవకాశాల కల్పన కోసం అవగాహన ఒప్పందం ఎమ్ఓయూ కుదిరింది.ఈ ఒప్పందం ద్వారా విద్యార్థులకు పరిశ్రమ అవసరాలకు అనుగుణంగా శిక్షణ ఇవ్వడంతో పాటు, ప్రామాణికత కలిగిన సర్టిఫికేషన్లను అందించనున్నారు. అలాగే, శిక్షణను విజయవంతంగా పూర్తిచేసిన విద్యార్థులకు ప్రముఖ సంస్థల్లో ఉద్యోగ అవకాశాలు లభించేందుకు వాలిస్ లైఫ్ స్కిల్స్ ప్రైవేట్ లిమిటెడ్ సహకరించనుంది.శాంతిరాం ఇంజినీరింగ్ కళాశాల ప్రిన్సిపాల్ డా. ఎం. వి. సుబ్రమణ్యం మాట్లాడుతూ, "ఈ ఒప్పందం ద్వారా మా విద్యార్థులకు అత్యుత్తమ నైపుణ్యాలను అందించి, చేయడం ద్వారా విద్యార్థులకు ప్రాముఖ్యత గల టెక్నికల్ మరియు సోఫ్ట్ స్కిల్స్పై శిక్షణ ఇవ్వబోతున్నాం. ఇది వారి భవిష్యత్తు ఉద్యోగ అవకాశాలను పెంపొందించడానికి సహాయపడుతుంది," అని పేర్కొన్నారు.వాలిస్ లైఫ్ స్కిల్స్ ఇంటర్నేషనల్ ప్రైవేట్ లిమిటెడ్ సంస్థాపకులు రామ్ బి. సీలం మరియు ముఖ్య కార్యనిర్వాహక అధికారి సతీష్ కడలి ఈ అవగాహన ఒప్పందం విద్యార్థులకు పరిశ్రమ స్థాయి శిక్షణను అందించేందుకు ఎంతగానో దోహదపడుతుందని అభిప్రాయపడ్డారు.వారు విద్యార్థులను అంతర్జాతీయ స్థాయికి తీసుకెళ్లేందుకు తమ సంస్థ తరఫున పూర్తి సహకారం అందిస్తామని తెలిపారు.ఈ కార్యక్రమంలో శాంతిరాం ఇంజినీరింగ్ కళాశాల ప్రిన్సిపాల్ డా. ఎం. వి. సుబ్రమణ్యం, కెరీర్ డెవలప్మెంట్ సెల్ అధిపతి జే. డేవిడ్ సుకీర్తి కుమార్, వాలిస్ లైఫ్ స్కిల్స్ ప్రతినిధులు, మరియు ఇతర అధ్యాపక బ ృందం పాల్గొన్నారు.

# ప్రపంచ కార్మిక దినోత్సవం మే డే ను, ఘనంగా జరుపుకోవాలి




నెల రోజులలో వచ్చే ప్రపంచ కార్మిక దినోత్సవం మే డే ను, ఘనంగా జరుపుకోవాలని, ఏఐటీయూసీ జిల్లా కార్యదర్శి ఎస్ మునియప్ప తెలిపారు. ఈ సందరరేగా కోడుమూరులో ఉన్నటువంటి ఏఐటీయూసీ, ప్రజా సంఘాలు ,కార్మిక సంఘాలు, నాయకులు, కార్యకర్తలు అందరూ ఎంతో ఉత్సాహంగా ఎర్రజెండాలతో ,కార్మిక సంఘాల చోట్ల ఎర్ర తోరణాలు అలంకరించి, పెద్ద ప్రదర్శన ,నిర్వహిస్తూ ఉత్సవాల పండుగను జరుపుకోవాలని తెలియజేశారు. ఈ సమావేశంలో సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు,, బి క ృష? ,,సిపిఐ మండల కార్యదర్శి బి రాజు, ఏఐటీయూసీ నాయకులు ఆటో మధు, ఏఐటీయూసీ సీనియర్ నాయకులు,దూల భాస్కర్, నాగరాజు, అమాలి బజారి, ఏఐఎస్ఎఫ్ జిల్లా సహాయ కార్యదర్శి రంగస్వామి, స్వఛ్ఛభారత్ కార్మికులు, అమాలి కార్మికులు ,ఆటో కార్మికులు ,మోటార్ వర్కర్స్ యూనియన్ కార్మికులు పాల్గొన్నారు.

# ప్రజా దర్బార్ సమస్యల పరిష్కార వేదిక. ప్రజా వినతుల స్వీకరణ కార్యక్రమం..



పల్లె వెలుగు వెలుగోడు : పట్టణంలోని తెలుగంగ అతిథి గ ృహం ఆవరణలో ప్రజా వినతుల స్వీకరణ కార్యక్రమంలో ఎమ్మెల్యే బుడ్డా రాజశేఖర రెడ్డి హాజరయ్యారు. ప్రజల నుంచి నేరుగా వినతలు స్వీకరించిన ఎమ్మెల్యే బుధవారం ఆయన మాట్లాడుతూ కోర్టు కేసులకు సంబంధించిన ఏవైనా సమస్యలు ఉంటే అటువంటి వినతులు తీసుకొని రావద్దని అన్నారు. బుధవారం ఈ సందరరేగా ఆయన మాట్లాడుతూ పిజిఆర్ఎస్ కార్యక్రమంలో స్వీకరించిన ఫిర్యాదులు

1.రెవెన్యూ డిపార్ట్మెంట్ - 71(ఇంటి స్థలం 48, పౌర సరఫరాలు 1, భూమి విషయాలు 22) 2.సర్వే సెటిల్మెంట్ మరియు ల్యాండ్ రికార్డ్స్ డిపార్ట్మెంట్ - 31 3.పంచాయత్ రాజ్ శాఖ - 19 4.ఆరోగ్య శాఖ - 1 5.పశు సంవర్ధక శాఖ - 1 6.నీటిపారుదల శాఖ - 3 7.పోలీస్ విభాగం - 1 8. ఆర్ డబ్ల్యు ఎస్ విభాగం - 3 మొత్తం. - 130

స్వీకరించిన మొత్తం ఫిర్యాదులు అందినట్లు తెలిపారు. ప్రతి సమస్యను పరిష్కరించే విధంగా క ృషి చేస్తామని తెలిపారు ఇకపై ప్రతి బుధవారం కార్యక్రమం నిర్వహిస్తామని, రెండు రోజులకు ముందు దండోరా వేయిస్తామని అన్నారు. మాజీ ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి రాష్ట్రాన్ని దివాలా చేశారని అన్నారు. రాష్ట్రంలో వసతులు అర కోరగా ఉన్నాయని తెలిపారు. తమ కూటమి ప్రభుత్వం పింఛన్లు పెంచడమే కాకా ప్రతినెల సజావుగా అందజేస్తుందని అంతేకాక కొత్త పింఛన్లు త్వరలోనే మంజూరు చేస్తుందని అన్నారు. మే నెలలో తల్లికి వందనం అమలు చేస్తామని అన్నారు. భూ సమస్యలే అధికంగా ఉన్నాయని అన్నారు. వాటిని పరిష్కరించే దిశగా చర్యలు చేపడుతున్నట్లు తెలిపారు. అనంతరం ప్రజల నుండి నేరుగా వినతులను స్వీకరించారు. ఈ కార్యక్రమంలో నాయకులు అన్నారపు శేషి రెడ్డి, మండ్ల శంకర్ రెడ్డి, మోత్కూరు సుధాకర్ రెడ్డి, రామానాయుడు, మాజీ సర్పంచ్ అబ్దుల్ కలాం, మోమిన్ రసూల్, ఖలీలుల్లా ఖాన్, డాక్టర్ జాకీర్, తహాశీల్దార్ శ్రీనివాసులు గౌడ్, ఎంపీడీవో మధుసూదన్ రెడ్డి సంబంధిత కార్యాలయాల అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.



# 141 మంది బాలికలకు స్కాలర్షిప్ లు ప్రకటించిన మలబార్ గోల్డ్ అండ్ డైమండ్స్ తిరుపతి షోరూము.



## మున్సిపల్ కమిషనర్ ఎన్.మౌర్య చేతుల మీదుగా చెక్కుల పంపిణీ

**తిరుపతి చీఫ్ బ్యూరో మార్చి 26పల్లె వెలుగు** మహిళా సాధికారత కోసం తమ దారిఖీకతను బలోపేతం చేస్తూ 140 మంది బాలికలకు 13,04,000 రూపాయలు ప్రభుత్వజూనియర్ కళాశాలలోని బాలికల కోసం విద్యా సాలర్షిప్లను పంపిణీ చేసింది. ఈ ప్రోగ్రాం బాలికల విద్యకు మద్దతు ఇవ్వడంలో మలబార్ గ్రూపు యొక్కనిబద్ధతను నొక్కిచెబుతుంది. ఈ కారక్రమాన్ని బుధవారం 26.03.205 మలబార్ గోల్డ్ అండ్ డైమండ్ షోరూం నందు తిరుపతి మున్సిపల్ కమిషనర్ ఎన్ .మౌర్య, మలబార్ గోల్డ్ అండ్ డైమండ్స్ షో రూమ్ హెడ్ కె.రిజేష్ విద్యార్థులకు చెక్కులు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ప్రభుత్వజూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ లు, మలబార్ గోల్డ్ అండ్ డైమండ్స్ యొక్క ఇతర మేనేజ్ మెంట్ టీమ్ సభ్యులు, కష్టమర్లు, శ్రేయోభిలాషులు మరియు విదార్థులు, విద్యార్థి తల్లిదండ్రులు మొదలగువారు పాల్గొనారు. తిరుపతి కమిషనర్ ఎన్.మౌర్య మాట్లాడుతూ మహిళల సాధికారత కోసం, బాలికల చదువుల కోసం తమ ఆదాయంలో 5 శాతం స్కాలర్షిప్ రూపంలో బాలికలకు అందజేయడం గొప్ప నిర?యం అన్నారు. మలబార్ గోల్డ్ అండ్ డైమండ్ షోరూం యాజమాన్యాన్ని కమిషనర్ అభినందించారు. ప్రతి బాలిక చదువు కోవాలని అన్నారు. తన కాళ్ళ మీద తను నిలబడాలని అన్నారు.

ఈ ఏడాది భారతదేశ వాప్తంగా 21,000 మంది బాలికల విద్యకు మద్దతుగా 16 కోట్ల రూపాయలను కేటాయించారు. ఆంధ్ర రాష్ట్రంలోని 142 కళాశాలల్లో చదువుతున్న 1,928 మంది బాలికల విద్యకు మద్దతుగా ఆంధ్ర రాష్ట్రంలో ఈ సాలర్షిప్ కార్యక్రమానికి గాను రూ 1.67 కోట్లు కేటాయించింది. వీరిలో షోరూంకు చెందిన విదార్థులకు స్కాలర్షిప్ లు ప్రభుత్వజూనియర్ కళాశాల లో అందుకున్నారు.

మలబార్ గ్రూప్ ప్రారంభించినపటి నుండి, తమ సామాజిక సంక్షేమ కార్యక్రమాల ద్వారా దాక్షా సమిళిత వృద్ధికి బలమైన నిబద్ధతను ప్రదర్శించింది. ఈ ప్రయత్నాలను రూపొందించడానికి మరియు విస్తరించడానికి, 1999 సంవత్సంలో మలబార్ ఛారిటబుల్ ట్రస్ (ఎం సి టి) ప్రారంభించబడింది. మలబార్ గ్రూపు లాభాలలో 5% విద్య



ఆరోగ్య సంరక్షణ, పరావరణ పరిరక్షణ మరియు పేదరిక నిరూలన వంటి సామాజిక సేవా కారక్రమాలకు కేటాయిస్తుంది. ముఖంగా సమాజంలో అట్టడుగు వర్గాల సాధికారతపై ప్రతేక దృష్టి సారించింది.

2007లో ప్రారంభించబడిన 'మలబార్ నేషనల్ సాలర్షిప్ ప్రోగ్రామ్' మలబార్ గ్రూపు సామాజిక సేవా కారక్రమాల్లో ఒక ముఖ్యచొరవగా నిలుస్తుంది. ఇపటి వరకు, భారతదేశ వాప్తంగా 95,000 మందికి పైబడి బాలికలకు ఆర్థిక సహాయం అందించడం దాట్టే ఈ కార్యక్రమంలో 60 కోట్ల రూపాయలు వెచ్చించారు. ఆంధ్ర రాష్ట్రంలో 13,700 మంది విదార్థినులకు ఆర్థిక సహాయం అందించడానికి రూ. 6.29 కోట్ల రూపాయిలు వెచించారు. బాలికల విదపై దృష్టి సారించడం దాతా, కేవలం వక్షులను మాత్రమే కాకుండా మొత్తం సమాజాన్ని ప్రగతి పథంలో నడిపించమే లక్షంగా పనిచేస్తుంది, భావితరాలకు సామాజిక మరియు ఆర్థిక పురోగతికి సాధనాలు ఉండేలా కృషి చేస్తుంది.

# జన గణ మన అధినాయక జయహే భారతభాగ్యవిధాత

**మంత్రాలయం మార్చి26 పల్లె వెలుగు (ప్రతినిధి)** భారతదేశ జాతీయ గీతంగా ఎలా అవతరించిందో తెలుసు కుందాం: రచన మరియు మూలం: "జన గణ మన" రవీంద్రనాథ్ ఠాగూర్ చేత 1911లో బెంగాలీలో రచించబడింది. ఇది మొదట 1911 డిసెంబర్ 27న భారత జాతీయ కాంగ్రెస్ సమావేశంలో పాడబడింది.

**జాతీయ గీతంగా ఎంపిక:** 1947లో భారత స్వాతంత్ర్యం తర్వాత, జాతీయ గీతం అవసరం ఏర్పడింది. "జన గణ మన"ను 1950 జనవరి 24న భారత రాజ్యాంగ సభ ఆమోదించి, అధికారిక జాతీయ గీతంగా ప్రకటించింది. ఈనిర?యం రవీంద్రనాథ్ ఠాగూర్ రచనలోని దేశభక్తి మరియు ఐక్యత సందేశాలపై ఆధారపడింది. సంగీతం మరియు స్వరకల్పన: ఠాగూర్ స్వయంగా సంగీతాన్ని కూర్చారు, ఇది భారతీయ సంగీత శైలిని ప్రతిబింబిస్తుంది. సంగీతం గంభీరమైన మరియు ప్రేరణాత్మకమైన స్వరూపాన్ని కలిగి ఉంది. అంతర్జాతీయ గుర్తింపు: "జన గణ మన" అనేక అంతర్జాతీయ సందరాలేలో భారత దేశాన్నిప్రతిబింబిస్తుంది. ముగింపు: "జన గణ మన" భారతదేశ జాతీయ గీతంగా ఎంపిక కావడం దాని ప్రత్యేక రచన, సంగీతం మరియు దేశభక్తి సందేశాల కారణంగా జరిగింది. ఇది భారతీయుల గర్వాన్ని మరియు ఐక్యతను సూచిస్తుంది.

## అగస్త్య ఇంటర్నేషనల్ ఫౌండేషన్ విద్యార్థులతో ముఖాముఖి




**చిత్తూరు జిల్లా బ్యూరో, పల్లె వెలుగు మార్చి 26 :** కుప్పం నియోజకవర్గంలోని నాలుగు రోజులు పర్యటనలో భాగంగా మొదటిరోజు బుధవారం రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు సతీమణి, ఎన్టీఆర్ ట్రస్ట్ మేనేజింగ్ డైరెక్టర్ నారా భువనేశ్వరి అగస్త్య ఇంటర్నేషనల్ ఫౌండేషన్ లో విద్యార్థులతో ముఖాముఖి కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భాగంగా ఎమ్మెల్సీ శ్రీకాంత్ జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు.ఈ కార్యక్రమంలో ప్రభుత్వ విప్ ఎమ్మెల్సీ కంచర్ల శ్రీకాంత్, టిడిపి నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



# విద్యార్థులకు రోడ్డు భద్రత ట్రాఫిక్ నిబంధనలపై అవగాహన సదస్సు








**నంద్యాల క్రైమ్. మార్చి 26 .పల్లె వెలుగు ):**నంద్యాల జిల్లా వ్యాప్తంగా పోలీసులు అన్ని పోలీస్ స్టేషన్ల పరిధిలలోని స్కూలు, కళాశాలలో ముఖ్యమైన కూడళ్లలో విద్యార్థిని విద్యార్థులకు, ప్రజలకు, వాహన డ్రైవర్లకు రోడ్డు ప్రమాదాల నివారణ గురించి రోడ్డు భద్రత నిబంధనలు మరియు ట్రాఫిక్ రూల్స్ పై వివిధ మార్గాల ద్వారా ప్రజలకు సులువుగా అర్థమయ్యే విధంగా అవగాహన కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుంది. కానీ కొంతమంది అత్యుత్సాహంతో ,అజాగ్రత్తగా,మితిమీరిన వేగంతో వాహనాలు నడపడం వలన ప్రమాదాలకు కారణమై తీవ్రమైన గాయాల పాలవడమే కాకుండా ప్రాణాలు కోల్పోతున్నారు.ప్రస్తుతం జరిగే రోడ్డు ప్రమాదాలు ఎక్కువగా మానవ తప్పిదం వల్లనే ప్రమాదాలు జరుగుతున్నాయి కావున వాటిని నివారించేందుకు నంద్యాల జిల్లా ఎస్పీ అదిరాజ్ సింగ్ రాణా ఆదేశాలమేరకు మరియు నంద్యాల సబ్ డివిజన్ ఏఎస్పీ మంద. జావళి సూచనలతో నంద్యాల ట్రాఫిక్ పోలీసుల ఆధ్వర్యంలో నంద్యాల పబ్లిక్ స్కూల్ మరియు రామకృష? డిగ్రీ కళాశాల విద్యార్థినీ విద్యార్థులతో నంద్యాల పట్టణ కేంద్రంలోని శ్రీనివాస సెంటర్ వద్ద రోడ్డు భద్రత మరియు ట్రాఫిక్ నిబంధనలపై అవగాహన కల్పించడం జరిగింది. ఈ కార్యక్రమంలో విద్యార్థులు శ్రీనివాస సెంటర్ వద్ద ట్రాఫిక్ నిబంధనల గురించి వ్రాసిన ఫ్లకార్డులను చేత పట్టుకొని ర్యాలీ నిర్వహించడం జరిగింది.అనంతరం పోలీస్ అధికారులు శ్రీనివాస సెంటర్ వద్ద విద్యార్థులకు ట్రాఫిక్ సిగ్నల్ పై అవగాహన కల్పించడం జరిగింది. అనంతరం శ్రీనివాస సెంటర్ వద్ద విద్యార్థులు ఫ్లకార్డులు చేత పట్టుకొని ట్రాఫిక్ నిబంధనలు పాటించాలని,మైనర్ డ్రైవింగ్ చేయరాదని ,ద్విచక్ర వాహనం నడిపేటప్పుడు తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలని ,సెలోఫోన్ మాట్లాడుతూ డ్రైవింగ్ చేయరాదని,మితిమీరిన వేగంతో వాహనాలు నడపరాదని,వాహనాల పరిమితికి మించి వాటిలో ప్రయాణం చేయరాదని అన్నారు.వాహనాలు నడిపే ప్రతి ఒక్కరూ రోడ్డు భద్రత మరియు ట్రాఫిక్ నిబంధనలు పాటించి సురక్షితంగా గమ్యం చేరాలని స్లోగన్స్ చెబుతూ ర్యాలీ నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో విద్యార్థినీ విద్యార్థులతో పాటు ట్రాఫిక్ సబ్ ఇన్స్పెక్టర్లు వారి సిబ్బంది పాల్గొన్నారు.

## హోమ్ కంపోస్టింగ్ పై ప్రజలకు అవగాహన కల్పించండి.

### కమిషనర్ ఎన్.మౌర్య

**తిరుపతి చీఫ్ బ్యూరో మార్చి 26 పల్లె వెలుగు** ఇంటి నుండి ఉత్పత్తి అయ్యే చెత్తతో ఎరువు



తయారు చేసుకుని (హొూంకంపోస్టింగ్) మొక్కలకు వినియోగించుకునే విధానంపై ప్రజల్లో ఆవాహన పెంచాలని నగరపాలక సంస్థ కమిషనర్ ఎన్.మౌర్య అధికారులను ఆదేశించారు. బుధవారం ఉదయం నగరంలో ఖాదీ కాలని, రైల్వే స్టేషన్, ఆటో నగర్ తదితర ప్రాంతాల్లో హెల్త్, ఇంజినీరింగ్, ప్లానింగ్ అధికారులతో కలసి కమిషనర్ పారిశుద్ధ్య పనులను పరిశీలించారు. ఈ సందరరేగా కమిషనర్ మాట్లాడుతూ ఎవరి ఇంటి వద్ద ఉత్పత్తి అయ్యే చెత్తను వారే ఎరువుగా చేసే మొక్కలకు వినియోగించుకునేలా హోమ్ కంపోస్టు పై ప్రజలకు అవగాహన కల్పించాలని అన్నారు. వీధుల్లో, కాలువల్లో చెత్త వేయకుండా చూడాలని, అలా ఎవరైనా చేస్తే జరిమానాలు విధించాలని అధికారులను ఆదేశించారు. భూగరేడ్రైనేజీ కాలువలు బ్లాక్ కాకుండా తగు చర్యలు చేపట్టాలని అన్నారు. కమిషనర్ వెంట అదనపు కమిషనర్ చరణ్ తేజ్ రెడ్డి, సూపరింటెండెంట్ ఇంజినీర్ శ్యాంసుందర్, మునిసిపల్ ఇంజినీర్ గోమతి, డి.ఈ లు రమణ, మధు, ఏసిపి లు బాలాజి, మూర్తి, సర్వేయర్ కోటేశ్వర రావు, తదితరులు ఉన్నారు.




# ఎస్సీ వర్గీకరణలో మాదిగలకు అన్యాయం



## ప్రతిఘటించిన ఏపీ ఎమ్మార్పీఎస్ దండు వీరయ్య మాదిగ

**కర్నూలు పల్లె వెలుగు....** బుధవారం కర్నూలు జిల్లా కలెక్టర్ ఆఫీస్ ముందు ఏపీ ఎమ్మార్పీఎస్ కర్నూలు జిల్లా నాయకులు బైరాపురం రాజు మాదిగ ఆధ్వర్యంలో ధర్నా కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా వచ్చిన ఏపీ ఎమ్మార్పీఎస్ రాష్ట్ర అధ్యక్షులు దండు వీరయ్య మాదిగ మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్లోని షెడ్యూల్ కులాల వర్గీకరణ ఉద్యమం మాదిగలు చేసిన అవిశ్రాంత పోరాటం అంబేద్కర్ కల్పించిన రాజ్యాంగ రిజర్వేషన్లలో మాదిగల జనాభా నిష్పత్తి ప్రకారం రిజర్వేషన్లు దక్కడం లేదని మాదిగలు చేసిన ఆందోళనల ద్వారా ఆనాటి టిడిపి ప్రభుత్వం దిగివచ్చి 1996 లో జస్టిస్ రామచంద్ర రాజు కమిషన్ ఏర్పాటు చేసింది. ఏబిసిడి 4గ్రూపులుగా విభజన చేసి మాదిగలకు న్యాయం చేశారు. 2004 సంవత్సరంలో సుప్రీంకోర్టు ధర్మాసనమ్ ఎస్సీ వర్గీకరణ చేసే అధికారం రాష్ట్రాలకు లేదని తీర్పు ఇవ్వటంతో ఎస్సీ వర్గీకరణ అమలకు నోచుకోలేదు. సుప్రీంకోర్టు తీర్పులో వర్గీకరణ చేసే అధికారం ఒక పార్లమెంట్ కు మాత్రమే ఉందని చెప్పినందున కాంగ్రెస్ ప్రభుత్వం 2004న మూడోసారి అసెంబ్లీలో తీర్మానం చేసి కేంద్రానికి నివేదిక పంపడం జరిగినది. కేంద్ర ప్రభుత్వం ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ కు 2007 లో జస్టిస్ ఉషా మెహ్రా కమిషన్ బాధ్యతలు చేపట్టి తెలంగాణ రాయలసీమ కోస్తా పర్యటించి షెడ్యూల్ కులాల వర్గీకరణ అమలు జరిగిన విషయాలను ప్రభుత్వం ద్వారా వివరాలు తీసుకొని జస్టిస్ రామచంద్ర రాజు కమిషన్ను సమర్థిస్తూ పార్లమెంటులో చట్టబద్ధత కల్పించాలని 2008లో తమ నివేదికలో మాదిగ ఉప కులాలకు న్యాయం చేయాలని కేంద్రానికి నివేదిక సమర్పించింది. అయితే 1/8/2024లో షెడ్యూల్ కులాల వర్గీకరణ చేసే అధికారం రాష్ట్రాలకు ఉందని సుప్రీంకోర్టు ధర్మాసనం తీర్పు రాగ ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు వర్గీకరణ పై రాజీవ్ రంజాన్ మిశ్రా కమిషన్ 15/11/2024న బాధ్యతలు తీసుకొని రాష్ట్రంలోని ఉమ్మడి 13 జిల్లా కేంద్రాలలో కుల సంఘాల ప్రజల విజ్ఞప్తులు స్వీకరించినది. 2011 గణాంకాల ప్రకారం ఎ బి సి 3 గ్రూపులుగా విభజిస్తూ ప్రభుత్వానికి నివేదిక ఇచ్చినారు. మాదిగలు 30 సంవత్సరాలుగా పోరాడిన రాజీవ్ రంజాన్ మిశ్ర కమిషన్ లో ఫలితం శూన్యం. గతంలో తమ వర్గానికి 7శాతం రావడం జరిగింది, రాష్ట్ర ప్రభుత్వం కులగణాంకాల రోస్టర్ పేరుతో మాదిగలకు 6% మాలాలకు 8% శాతం ఇతరులకు 1శాతం నివేదిక సమర్పించినారు. అభివృద్ధి




చెందిన మాల సామాజిక వర్గానికి అత్యధిక రిజర్వేషన్లు కట్టబెడుతూ అసెంబ్లీ తీర్మానం ప్రవేశపెట్టడం జరిగింది అని అన్నారు. అదేవిధంగా మాదిగలకు జరుగుతున్న అన్యాయాన్ని మంత్రి వర్గ ఉప సంఘం పునః పరిశీలన చేసి ముఖ్యమంత్రి దృష్టికి తీసుకెళ్లాలని మాదిగలకు సమాన రిజర్వేషన్లు అందే విధంగా చూడాలని మంత్రివర్గ ఉప సంఘానికి ఏపీ ఎంఆర్పిఎస్ రాష్ట్ర అధ్యక్షులు దండు వీరయ్య మాదిగ విజ్ఞప్తి చేశారు. తదనంతరం కర్నూలు జిల్లా జాయింట్ కలెక్టర్ నవ్య మేడమ్ గారికి వినతి పత్రం ఇవ్వడం జరిగినది.ఈ కార్యక్రమంలో బైరాపురం రాజు, మీసాల బాబు, సూరిబాబు, దేవిపుత్ర,రాజశేఖర్,విహార్ రామదాస్, పురుషోత్తం, అబ్రహాము,భీమన్న, లక్ష్మన్న, ఉదయ్, విజయ్, తిరుమలేష్,శేఖర్, అశోక్, యేసు రత్నం,నాగరాజు,దాసురావు, సుజాత,సుంకులమ్మ,అయ్యమ్మ తదితర ఏపీ ఎమ్మార్పీఎస్ కర్నూలు జిల్లా నాయకులు మహిళా నాయకురాలు పాల్గొనడం జరిగినది.

# గడివేములలో గ్రామ పంచాయతీరూములు సంత గేట్ మార్కెట్ కు వేలంపాట నిర్వహణ..



**గడివేముల పల్లె వెలుగు దినపత్రిక** మండల కేంద్రమైన గడివేముల మేజర్ గ్రామపంచాయతీలో బుధవారం మార్కెట్ వేలంపాటలను పంచాయతీ అధికారులు నిర్వహించారు. సంత మార్కెట్, బస్టాండ్ గేటు, రూములు, ఖాళీ స్థలాలకు సంబంధించి వివరాలు, సంత మార్కెట్ 2,45,000 నాగ శేషులు, బస్టాండ్ గేటుకు సంబంధించి 1,91,500 నిసార్ అహమ్మద్, గ్రామ పంచాయతీకి సంబంధించి రూమ్స్ (1)మొదటి రూము షేక్ మహబూబ్ బాషా 49000 వేలకు దక్కించుకున్నాడు(,2) ఎం.వెంకటేశ్వర్లు 49,000,(3) మహమ్మద్ హుస్సేన్ 67000, (4) ఎం ఆదినారాయణ 22000,(5) శ్రీధర్ 18200, పైన తెలిపిన వారు వరుసగా వేలంపాట ద్వారా దక్కించుకున్నారు, ఖాళీ స్థలం పీవీ కృష?య్య 15,500,, వేలంపాట ద్వారా దక్కించుకున్నారు,2025-2026 సంవత్సరానికి సంబంధించి మొత్తం 6, 57,200 గత సంవత్సరము అనగా 2024-25 సంవత్సరంలో 606895,నిర్వహించిన బడినది,కానీ గత ఎడాదితో పోలిస్తే ఏడాది అదనంగా 50305/- రూపాయలు అదనపు అదాయం లభించినట్లు గ్రామపంచాయతీ కార్యదర్శి అంకన్న, అధికారులు తెలిపారు,ఈ కార్యక్రమంలో వేలంపాట నిర్వాహదారులు పాల్గొన్నారు.

## నందికొట్కూరు బార్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి గా లాయర్ బి.వెంకటేశ్వర్లు



**నందికొట్కూర్ మార్చి 26 పల్లె వెలుగు )** నందికొట్కూరు అడ్వకేట్ బార్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శిగా సీనియర్ న్యాయవాది లాయర్ బి .వెంకటేశ్వర్లు బుధవారం జరిగిన అడ్వకేట్ బార్ అసోసియేషన్ ఎన్నికలలో ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఎన్నికైన బి.వెంకటేశ్వర్లు ను బార్ అసోసియేషన్ సభ్యులు లాయర్లు ,ఆయన మిత్రులు ఈ సందరరేగా అభినందించారు

## టిడిపి పార్టీ సభ్యత్వం కార్డు పంపిణీ

### రాష్ట్ర తెలుగు యువత కార్యదర్శి చెక్కునత్తం మణి



**చిత్తూరు జిల్లా బ్యూరో, పల్లె వెలుగు మార్చి 26 :** కుప్పం నియోజకవర్గంలోని చెక్కునత్తం పంచాయితీలో 227వ బూత్ పరిధిలో టిడిపి పార్టీ సభ్యత్వం కార్డులు తెలుగు యువత రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి చెక్కు నత్తం మణి బుధవారం పంపిణీ చేశారు. ఆయన మాట్లాడుతూ.. రాష్ట్ర ప్రభుత్వం ప్రజలకు తోడు ఉంటుందని భరోసా ఇచ్చారు. పార్టీ సభ్యత్వం కార్డు ప్రయోజనాల గురించి ప్రజలకు వివరించారు. అనంతరం చెక్కునత్తం పంచాయితీలోని గ్రామాల్లో టిడిపి సభ్యత్వం కార్డు పంపిణీ చేశారు.

# రాష్ట్ర సచివాలయం లో జరుగుచున్న 3వ కలెక్టర్ సమావేశం లో రెండవ రోజులో భాగంగా అన్ని జిల్లాల కలెక్టర్లు జిల్లాల వారీగా 2025-26 సంవత్సరానికి గాను కార్యాచరణ ప్రణాళికను మరియు ఆయా జిల్లాలకు చెందిన నిర్ధిష్ట సమస్యలను వివరించడం జరిగింది.



**కర్నూలు పల్లె వెలుగు.**...కర్నూలు జిల్లా 2025-26 సంవత్సర కార్యాచరణ ప్రణాళికను జిల్లా కలెక్టర్ పి.రంజిత్ బాషా వివరిస్తూ.... వ్యవసాయ అనుబంధ రంగాలు, అడవులు, ఫిషింగ్ మరియు ఆక్వా, మైనింగ్ వంటి 19 ప్రముఖ రంగాలలో కార్యాచరణ ప్రణాళికలను వివరించారు.

వ్యవసాయానికి సంబంధించి జిల్లాలో పత్తి, కంది మరియు వేరుశనగ పంటలతో పాటు మిల్లెట్ కి సంబంధించి కొర్ర, జొన్న ఉత్పాదకతను ఈ ఆర్థిక సంవత్సరంలో పెంచే దిశగా లక్ష్యాన్ని నిర్దేశించుకున్నామన్నారు... హార్టికల్చర్ కి సంబంధించి 3 వేల 590 హెక్టార్ లలో పంట విస్తీర?ం పెంచే దిశగా చర్యలు తీసుకుంటున్నామన్నారు.. అదే విధంగా పోస్ట్ హార్వెస్ట్మెంట్ మేనేజ్మెంట్ స్ట్రక్చర్లను పత్తికొండ, గోనెగండ్ల లో ఏర్పాటు చేసేందుకు ప్రణాళికలు రూపొందిస్తున్నామన్నారు...

అటవీ శాఖకు సంబంధించి పచ్చదనాన్ని పెంచడంలో ఉద్యాన శాఖ, డ్వామా ల సమన్వయంతో పచ్చదనాన్ని పెంచేందుకు చర్యలు తీసుకుంటున్నామన్నారు.. ఫుడ్ ప్రాసెసింగ్ కి సంబంధించి ముఖ్యమంత్రివర్యులు పుచ్చకాయలమాడ లో ఇచ్చిన హామీ మేరకు 2 వారాల కిందట పరిశ్రమల శాఖ మంత్రి వర్యులు భూమి పూజ చేశారని, రానున్న 8 నెలల్లో ఈ యూనిట్ ను పూర్తి చేసే విధంగా చర్యలు తీసుకుంటున్నామన్నారు.. పరిశ్రమలకు సంబంధించి 7 వేల 20 వరకు ఎమ్ఎస్ఎంఈ ల ఏర్పాటు చేయడం ద్వారా 9 వేల 360 మందికి ఉపాధి కల్పించే విధంగా లక్ష్యాల్ని నిర్దేశించుకోవడం జరిగిందన్నారు.. అదే విధంగా ఈ సంవత్సరంలో 2 అతి పెద్ద యూనిట్ లైన జై రాజ్ ఇస్పత్ స్టీల్ ప్లాంట్, జియో మైసూర్ కంపెనీ ల నిర్మాణాలు కూడా పూర్తి కానున్నాయని, మూడు నెలలో వాటిని ప్రారంభించే విధంగా చర్యలు తీసుకుంటున్నామన్నారు..

చేనేత శాఖ కి సంబంధించి టెక్స్టైల్ పార్క్ బనవాసిలో ఏర్పాటు చేసేందుకు భూమిని గుర్తించడం జరిగిందన్నారు..విద్యుత్ శాఖ కి సంబంధించి 315 మెగా వాట్స్ సామర్థ్యంతో కూడిన విండ్ ఎనర్జీ పవర్ ప్రాజెక్టు ను కూడా త్వరితగతిన పూర్తి చేయనున్నామన్నారు.. అదే విధంగా 1680 మెగా వాట్స్ పంప్డ్ హైడ్రో సోలార్ పవర్ ప్రాజెక్ట్ కూడా ఈ సంవత్సరం ప్రారంభించే విధంగా చర్యలు తీసుకుంటున్నామన్నారు.. యువతీ యువకులకు ఉపాధి అవకాశాలు కల్పించడం లో భాగంగా కర్నూలు పోర్టల్ ను సిద్ధం చేయడం జరిగిందని, అందులో ఉద్యోగాలు అవసరమైన యువతీ యువకులు రిజిస్టర్ చేసుకోవడం ద్వారా ఉద్యోగ అవకాశాలు కల్పించే దిశగా చర్యలు తీసుకోవడం జరుగుతోందన్నారు. ఆస్పిరేషనల్ బ్లాక్ ప్రోగ్రాంలో భాగంగా కర్నూలు జిల్లా మద్దికెర మండలం సౌత్ రీజియన్ లో మొదటి స్థానం సాధించి , అవార్డు సాధించిందని, ఇందులో భాగంగా కోటి 50 లక్షల రూపాయలు కేంద్ర ప్రభుత్వం నుండి ఫండ్ వచ్చిందన్నారు.. అదే విధంగా చిప్పగిరి మండలం కూడా 18 స్థానం సాధించిందని, అవార్డు లో భాగంగ్ కోటి రూపాయలు మంజూరు చేశారన్నారు. జిల్లా సమస్యలను ముఖ్యమంత్రివర్యుల ద ృష్టికి తీసుకొని వెళ్ళిన కలెక్టర్ జిల్లాలో ఇరిగేషన్ కి సంబంధించి పందికోన రిజర్వాయర్ లో కొన్ని మరమ్మతులు చేసినట్లయితే 40 వేల ఎకరాలకు నీటి లభ్యత



లభిస్తుంధని, అన్నారు.. అదే విధంగా గుండ్రేవుల రిజర్వాయర్, ఆర్డీఎస్ రైట్ మైన్ కెనాల్, వేదవతి ప్రాజెక్టు ల గురించి వివరించారు.. సీజనల్ వసతి గ ృహాల ఏర్పాటు కి సంబంధించి పర్మనెంట్ గా సీజనల్ వసతి గ ృహాల ఏర్పాటు చేయాలని కలెక్టర్ ముఖ్యమంత్రి ద ృష్టికి తీసుకొని వెళ్ళారు... కర్నూలును స్మార్ట్ సిటి గా తీర్చిదిదేందుకు 24ఐ7 నీటి సరఫరా తో పాటు మేజర్ ఏరియా లో ఫ్లై ఓవర్ ఏర్పాటు కు ప్రతిపాదనలు పెట్టామన్నారు..విద్యా శాఖ కి సంబంధించి వర్చువల్ స్టూడియో విధానం ద్వారా పిల్లలకు ఉపాధ్యాయుల ద్వారా పాఠాలు బోధించే విధానం చేపట్టామన్నారు.. ప్రత్యేకంగా 10 వ తరగతి విద్యార్థుల పై శ్రద్ధ తీసుకున్నామన్నారు... విద్యార్థులకు సబ్జెక్టు లలో సందేహాలు ఉన్న వాటిని నివ ృత్తి చేసుకోవచ్చున్నారు... అదే విధంగా రికార్డు అయిన సబ్జెక్టు లోని చాప్టర్ లు అన్నీ యూట్యూబ్ లో ఉండే విధంగా యూ ట్యూబ్ చానెల్ ని కూడా ఏర్పాటు చేసుకోవడం జరిగిందన్నారు... విద్యార్థులు ఎపుడైనా వాటిని చూసి నేర్చుకునే విధంగా వీలుగా ఉంటుందని కలెక్టర్ సిఎం కు వివరించారు..

## కార్యకర్తలందరికీ అండగా ఉంటా - డోన్ ఎంఎల్ఎ కోట్ల.



**బేతంచెర్ల మార్చి 26 పల్లె వెలుగు )** డోన్ నియోజకవర్గంలోని బేతంచెర్ల మండల కేంద్రంలో డోన్ ఎమ్మెల్యే కోట్ల జయ సూర్య ప్రకాష్ రెడ్డి కూటమి కార్యకర్తలతో ముఖాముఖీ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈసందర్భంగా ఎమ్మెల్యే కార్యకర్తలతో సమాలోచనలు జరిపి, పార్టీ బలోపేతానికి సంబంధించిన అంశాలను చర్చించారు. అలాగే, స్థానిక సమస్యలను పరిష్కరించేందుకు క ృషి చేస్తామని హామీ ఇచ్చారు. గతంలో కూడా కోట్ల జయ సూర్య ప్రకాష్ రెడ్డి బేతంచెర్లలో పలు కార్యక్రమాల్లో పాల్గొని, ప్రజల సమస్యలను తెలుసుకొని, వాటి పరిష్కారానికి చర్యలు చేపట్టారు. ఇది ఎమ్మెల్యే ప్రజలతో నేరుగా మమేకమవుతూ, వారి అభ్యున్నతికి ఉన్నారనే దానికి నిదర్శనం. కార్యకర్తలతో జరిగిన ఈ సమావేశం పార్టీ శ్రేణుల్లో నూతనోత్సాహాన్ని నింపింది. ఇది పార్టీ కార్యాచరణకు మరింత బలాన్ని చేకూర్చే అవకాశం ఉంది.ఈ కార్యక్రమంలో టీడీపీ మండల కన్వీనర్ ఉన్నం ఎల్ల నాగయ్య,టీడీపీ సీనియర్ నాయకురాలు బుగ్గన ప్రసన్న లక్ష్మి, మాజి ఎంపీపీ సోమశేఖర్ రెడ్డి, గౌరి వెంకట్రామిరెడ్డి,( పొక్లైన్ రామిరెడ్డి) భీమేశ్వర రెడ్డి, పోలూరు రాఘవ రెడ్డి, మండల పట్టణ టీడీపీ ముఖ్య నాయకులు, కార్యకర్తలు మండల, పట్టణ స్థాయి అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే గౌరు చరిత రెడ్డి..



**గడివేముల పల్లె వెలుగు** నంద్యాల జిల్లా పాణ్యం నియోజకవర్గంలోని గడివేముల మండలంలో పాణ్యం ఎమ్మెల్యే శ్రీమతి గౌరు చరితరెడ్డి ప్రజా సమస్యల పరిష్కార వేదిక (గ్రీవెన్స్) కార్యక్రమంలో భాగంగా, బుధవారం నిర్వహించిన ఈ కార్యక్రమంలో గడివేముల ఎంపీడీవో కార్యాలయంలో నిర్వహించారు ఈ కార్యక్రమంలో,ప్రజల నుండి వినతిపత్రాలు స్వీకరించారు. ఈ సందర్భంగా, ప్రజలు నీటి సరఫరా, రోడ్లు, పింఛన్లు, విద్యుత్, ఆరోగ్య సదుపాయాలు వంటి ప్రధాన సమస్యలను ఎమ్మెల్యే కు వివరించారు.ఎమ్మెల్యే ప్రతి వినతిని శ్రద్ధగా పరిశీలించి, సంబంధిత శాఖాధికారులతో సమన్వయం చేసి తగిన చర్యలు తీసుకుంటానని హామీ ఇచ్చారు. ప్రజా సంక్షేమమే తన ప్రధాన లక్ష్యమని పేర్కొంటూ, అభివ ృద్ధికి నిరంతరం క ృషి చేస్తానని స్పష్టం చేశారు. ప్రజలు ఎప్పుడైనా తమ సమస్యలను తెలియజేయవచ్చని సూచిస్తూ, వాటి పరిష్కారానికి తగిన చర్యలు తీసుకుంటానని భరోసా ఇచ్చారు. మండలంలో రైతులు పండించిన జొన్నలు కొనుగోలు చేయడానికి అసెంబ్లీలో కూడా తీర్మానం చేసి త్వరలోనే వీటిని ప్రభుత్వం రైతుల నుండి నేరుగా కొనుగోలు చేసే కార్యక్రమాన్ని అధికారంతో మాట్లాడి చర్యలు తీసుకుంటానని హామీ ఇవ్వడం జరిగింది.ఈ కార్యక్రమంలో గడివేముల తాసిల్దార్ వెంకటరమణ,ఎంపీడీవో వాసుదేవ గుప్త,తెలుగుదేశం పార్టీ నాయకులు గడివేముల మండల మాజీ అధ్యక్షుడు శ్రీనివాస్ రెడ్డి, మండల టిడిపి కన్వీనర్ దేశం సత్యనారాయణరెడ్డి, పంట రామచంద్రారెడ్డి, ఒడ్డు లక్ష్మీదేవి, సుభద్రమ్మ, గడివేముల సర్పంచ్, రవణమ్మ,అనసూయమ్మ, క ృష? యాదవ్, మురళీమోహన్ రెడ్డి, కత్తి శివారెడ్డి, మాలిక్ భాష, అన్ని శాఖలకు సంబంధించిన అధికారులు , కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.



# విజయవాడలో రాష్ట్రస్థాయి ప్రభుత్వ ఇఫ్తార్

**-ముఖ్యఅతిథిగా సీఎం చంద్రబాబు**

**-రాష్ట్రస్థాయి ఇఫ్తార్ కు రూ. 75 లక్షల ఖర్చు**

**అమరావతి . మార్చి 26 . పల్లె వెలుగు )**:విజయవాడలో పవిత్ర రంజాన్ మాసం పురస్కరించుకొని రాష్ట్రస్థాయి ఇఫ్తార్ నిర్వహణకు ప్రణాళికాబద్ధమైన, పటిష్టమైన ఏర్పాట్లను పూర్తి చేసినట్లు రాష్ట్ర న్యాయ మైనార్టీ సంక్షేమ శాఖ మంత్రి ఎన్ఎండి ఫరూక్ తెలిపారు.బుధవారం ఇఫ్తార్ వేదిక ఏ ప్లస్ కన్వెన్షన్ వద్ద మైనారిటీ సంక్షేమ శాఖ సీఈఓ శ్రీధర్ , ఎన్టీఆర్ కలెక్టరేట్ అధికారులు, సిబ్బంది తదితరులతో రాష్ట్రస్థాయి ఇఫ్తార్ కు సంబంధించి ఏర్పాట్ల విషయంపై మంత్రి ఫరూక్ సమగ్రంగా చర్చించారు. ఈ సందర్భంగా మంత్రి ఫరూక్ మాట్లాడుతూ పవిత్ర రంజాన్ మాసంలో రాష్ట్రవ్యాప్తంగా జిల్లాల స్థాయిలో ఇఫ్తార్ ఏర్పాట్లు చేయడానికి ప్రభుత్వం నిర?యించిందని,ఇందుకోసం రూ.1.50 కోట్లు నిధులను విడుదల చేయడం కూడా జరిగిందని పేర్కొన్నారు.ఈనెల 27వ తేదీన గురువారం విజయవాడలో ఎంజీ రోడ్డులో ఏ ప్లస్ కన్వెన్షన్ సెంటర్లో నిర్వహించే రాష్ట్రస్థాయి ఇఫ్తార్ ని అధికార యంత్రాంగం, అన్ని ముఖ్య శాఖల సిబ్బంది సమన్వయంతో ముందుకు సాగి ఎలాంటి లోటుపాట్లు లేకుండా విజయవంతం చేయాలని ఆదేశించారు. రాష్ట్ర స్థాయి ఇఫ్తార్ కు ముఖ్యఅతిథిగా రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు హాజరవుతారని మంత్రి ఫరూక్ వెల్లడించారు. రాష్ట్రంలోని అన్ని జిల్లాల్లో కూడా జిల్లా స్థాయి ఇఫ్తార్ ఏర్పాట్లు సంబంధించి ఆయా జిల్లాల కలెక్టర్లకు ఇప్పటికే ఆదేశాలు ఇవ్వడం జరిగిందన్నారు. జిల్లా స్థాయిలో నిర్వహించే ఏర్పాట్లకు జిల్లాలకు నిధులను కేటాయించి విడుదల చేయడం జరిగిందన్నారు. మైనార్టీల సంక్షేమానికి కూటమి ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యత ఇస్తున్నదని అన్నారు. ముస్లిం మైనార్టీల కు సంబంధించి గత ప్రభుత్వం నిలిపివేసిన ఇమాములు, మౌజన్ల గౌరవ వేతనంను ప్రభుత్వం విడుదల చేసిన విషయం తెలిసిందేనని పేర్కొన్నారు. క్రిస్టియన్ మైనార్టీలకు సంబంధించి



కూడా పాస్టర్ల వేతనాలకు ప్రభుత్వం ఇటీవల నిధులు విడుదల చేసిందన్నారు. అన్ని ప్రభుత్వ శాఖల సమన్వయంతో రాష్ట్ర స్థాయి ఇఫ్తార్ తో పాటు అన్ని జిల్లాల్లో నిర్వహించే ఇఫ్తార్ కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించేందుకు ఉన్నత స్థాయి నుంచి క్షేత్రస్థాయిలోని సిబ్బంది వరకు సమన్వయంతో ముందుకు సాగాలని మంత్రి ఫరూక్ సూచించారు.

# జిల్లా స్థూల ఉత్పత్తిని పెంచేలా చర్యలు తీసుకుంటున్నాం



**-దేశీయ ఉత్పత్తుల పెంపకానికి పెద్ద ఎత్తున చర్యలు**

**-జిల్లాను పెట్టుబడికి అనుకూలమైన జిల్లాగా తీర్చిదిద్దుతాం**

**-జిల్లా కలెక్టర్ రాజకుమారి గణియా**

**నంద్యాల ప్రతినిధి. మార్చి 26 .పల్లె వెలుగు** నంద్యాల జిల్లాలలో 15 శాతం ప్లస్ గ్రోత్ రేట్ సాధించే దిశగా జిల్లా ప్రగతి ప్రణాళికలను రూపొందించడంతోపాటు స్థూల ఉత్పత్తిని పెంచేలా చర్యలు తీసుకుంటున్నామని జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి రాష్ట్ర ముఖ్యమంత్రికి నివేదించారు. బుధవారం రాష్ట్ర సచివాలయంలో రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అధ్యక్షతన జరుగుచున్న మూడవ జిల్లా కలెక్టర్ల సమావేశం 2 వ రోజు నంద్యాల జిల్లా 2025-26 ఆర్థిక సంవత్సరానికి సంబంధించిన జిల్లా ప్రగతి ప్రణాళికలను 15 శాతం ప్లస్ గ్రోత్ రేట్ సాధించే విధంగా తయారు చేశామని రాష్ట్ర ముఖ్యమంత్రికి వివరించారు. జిల్లా వ్యవసాయ అనుబంధ రంగాలతో పాటు పర్యాటకం వల్ల 43 శాతం, సర్వీసు విభాగం ద్వారా 39 శాతం, పరిశ్రమల వల్ల 18 శాతం మొత్తంగా వంద శాతం జీవిఆర్ జిల్లా అభివ ృద్ధికి సహకరిస్తున్నాయన్నారు. జిల్లాను 46వేల 555 కోట్ల జివిఎకు (గ్రాస్ వాల్యూ అడెడ్)ను 15.45 శాతంతో పెంచేలా ప్రణాళిక సిద్ధం చేయడం జరిగిందన్నారు. వ్యవసాయ అనుబంధ శాఖలకు సంబంధించి జిల్లాలో 65 శాతం బీడు భూములు ఉన్నాయని, వాటిలో సుమారు 40 వేల ఎకరాల్లో భూసాంద్రతను బట్టి సోయా, బజ్రా, బ్లాక్ గ్రాం తదితర వాటిని పెంచడానికి ప్రాంతీయ వ్యవసాయ పరిశోధనా కేంద్రాల సహకారంతో పాటు స్పెషల్ సిఎస్ఆర్, వ్యవసాయ యూనివర్సిటీ సహకారం కూడా తీసుకుంటామని ముఖ్యమంత్రికి వివరించారు. జిల్లాలో దేశీ రకాల ఉత్పత్తులను పెంచడానికి పెద్ద ఎత్తున చర్యలు తీసుకోవడంతో పాటు ప్రక ృతి వ్యవసాయంపై రైతులు మక్కువ చూపేలా ప్రత్యేక శ్రద్ధ తీసుకుంటున్నట్లు తెలిపారు.డ్రోన్ టెక్నాలజీపై శిక్షణ నిచ్చి ఇప్పటి వరకు 40 డ్రోన్స్ వినియోగంలోకి తెచ్చామన్నారు. 48 వేల హెక్టర్లలో ఉద్యాన పంటలు సాగవుతున్నాయని భవిష్యత్తులో మరో 10వేల ఎకరాలు అభివ ృద్ధి చేసేందుకు అవకాశం ఉందన్నారు. 7 వేల హెక్టార్లలో డ్రిప్, మైక్రో ఇరిగేషన్ ద్వారా ప్రమోట్ చేస్తే పంట ఉత్పత్తులు 25 నుండి 30 శాతం పెరిగే అవకాశం ఉంటుందన్నారు. పండ్ల తోటల పెంకంలో భాగంగా ఎకరాకు 26 వేల మెట్రిక్ టన్నుల దిగుబడి వస్తుందని బంచ్ ప్రొడక్షన్ చేయడం ద్వారా ఎకరాకు 40వేల మెట్రిక్ టన్నుల దిగుబడి వచ్చే అవకాశం ఉంటుందన్నారు.జిల్లాలో ఉత్పత్తి అయ్యే వాటికి వాల్యూ బ్రాండింగ్ చేర్చడం ద్వారా మొత్తంగా వెయ్యి కోట్ల జిడిపికి పెంచడానికి మండల, జిల్లా స్థాయి ప్రణాళికలు తయారు చేయడం జరిగిందన్నారు. లైవ్ స్టాక్ మేనేజ్మెంట్ కు సంబంధించి జిల్లాలో మిల్క్, మీట్ ఎక్కువగా ఉపయోగిస్తారని అందులో 5లక్షల మేకలు, పొట్టేలు ఉన్నాయని, అదే విధంగా 11 లక్షల లీటర్ల వరకు పాల ఉత్పత్తి జరుగుతుందని... అదనంగా మరో 6 లక్షల లీటర్ల పాల ఉత్పత్తికి చర్యలు తీసుకుంటామన్నారు. రోళ్లపాడు, నల్లమల అటవీ ప్రాంతాలలో రిసార్ట్స్ నిర్వహించి అధిక శాతం గిరిజనులకు ఉపాధి కల్పించేలా చర్యలు తీసుకుంటున్నామన్నారు. జిల్లాలో ఉన్న 5 రిజర్వాయర్లు, 124 ఎంఐ ట్యాంకుల్లో చేపలను ఉత్పత్తి చేసి జిల్లాకు వినియోగించిన తరువాత మిగిలిన ఉత్పత్తులను వివిధ నగరాలకు రవాణా చేసే అవకాశం ఉంటుందన్నారు. జిల్లాలో 500 ఎంఎస్ఎంఈల యూనిట్లకు, పిఎం కుసుమ్ కింద విద్యుత్ ఉప కేంద్రాలకు 190 ఎకరాలు, కంప్రెసెడ్ బయో గ్యాస్ ప్లాంట్లకు స్థలాలు కేటాయించేందుకు ప్రణాళిక సిద్ధం చేశామన్నారు. శ్రీశైలం, సంగమేశ్వరం, నంద్యాల జిల్లాలో ఎక్కువ శాతం శైవ క్షేత్రాలు ఉన్న నేపథ్యంలో వచ్చే భక్తుల కోసం బడ్జెట్ హోటళ్ల ఏర్పాటుకు చర్యలు తీసుకుంటున్నట్లు కలెక్టర్ తెలిపారు. జిల్లాలో ఉన్న లైమ్ స్టోన్ క్వారీల పునరుద్ధరణకు చర్యలు తీసుకోవాల్సి ఉందన్నారు. కుందూ నది వంతెన, జోలదరాశి ప్రాజెక్టు నిర్మాణానికి భూ సేకరణ నష్టపరిహారం తదితరై ఏర్పాట్లకు చర్యలు తీసుకోవాల్సి ఉందని కలెక్టర్ వివరించారు.అనంతరం రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు మాట్లాడుతూ నంద్యాల జిల్లాలో హార్టికల్చర్, లైవ్ స్టాక్ అభివ ృద్ధికి వున్న విస్తృత అవకాశాలన్ని సద్వినియోగం చేసుకుంటూ తలసరి ఆదాయాన్ని పెంచాలన్నారు. ఉద్యానవన పంటల సాగు విషయంలో దేశంలోనే మొదటి స్థానంలో మన రాష్ట్రం ఉందన్నారు. ప్రత్యేకించి జోన్ 5 లోని అనంతపురం, నంద్యాల, శ్రీ సత్య సాయి, కర్నూలు మరియు వైఎస్ఆర్ కడప తదితర ఐదు జిల్లాల్లో ఉద్యాన పంటలను విస్త ృత స్థాయిలో సాగు చేయడం జరుగుతోందన్నారు. ఈ పంటల సాగు విషయంలో ప్రి హార్వెస్టింగ్ , హార్వెస్టింగ్, పోస్ట్ హార్వెస్టింగ్ లో ఉత్తమ విధానాలను అమల్లోకి తెచ్చే అంశంపై జిల్లా కలెక్టర్లు ప్రత్యేక ద ృష్టి సారించాలన్నారు. ఉద్యానవన ఉత్పత్తులకు తగిన ధరలు వచ్చేంతవరకు రైతులు నిలువ చేసుకునే విధంగా కోల్డ్ చైన్ లింకేజీ సౌకర్యాలను పెంచడమే కాకుండా మార్కెటింగ్ సౌకర్యాలను విస్త ృత పరచాలని సియం దిశానిర్దేశం చేశారు. జోన్ లోని ఐదు జిల్లాల్లో పారిశ్రామిక అభివ ృద్ధికి కూడా ఎక్కువ అవకాశాలు ఉన్నాయని, ఈ అంశంపై జిల్లా కలెక్టర్లు ప్రత్యేక ద ృష్టి సారించాలన్నారు. రాష్ట్రవ్యాప్తంగా దాదాపు 20 లక్షల మంది వర్క్ ఫ్రం హోం విధానం ద్వారా పనిచేసే విధంగా అవకాశం కల్పించేందుకై ప్రతి గ ృహానికి బ్రాడ్ బ్యాండ్ నెట్వర్క్ సౌకర్యాన్ని కల్పించాలన్నారు. టెంపుల్ టూరిజనికి విస్త ృత స్థాయిలో అవకాశాలు వున్నాయని టెంపుల్ టూరిజం అభివ ృద్ధిపై జిల్లా కలెక్టర్లు ప్రత్యేక ద ృష్టి సారించాలని సియం తెలిపారు. ఎళీళీతుపవనాలు వచ్చే లోపే ఉపాధి హామీ నిధులను ఉపయోగించుకొని పెద్ద ఎత్తున వాటర్ హార్వెస్టింగ్ స్ట్రక్చర్లను నిర్మించడం ద్వారా భూగర్భ జలాల మట్టాలను పెంచే విధంగా జిల్లా కలెక్టర్లు అందరూ ప్రతిష్టమైన చర్యలు చేపట్టాలన్నారు. ఎళీళీతుపవనాలు తదుపరి చెరువులు, రిజర్వాయర్ల లోని భూ ఉపరితల జల మట్టాలు తగిన స్థాయిలో నిలువ ఉండేలా తగు జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. అదేవిధంగా కెనాల్స్ ద్వారా ప్రవహించే జలాలను కూడా పరిరక్షించే విధంగా స్ట్రక్చర్ల నిర్మించాలన్నారు. నంద్యాల కలెక్టరేట్ వీడియో కానారేన్స్ హాల్ నుండి డిఆర్ఓ రాము నాయక్ తదితరులు పాల్గొన్నారు.



## దడేల్ దడేల్ మంటూ భీకర శబ్దాలు

### ఇళ్ల దగ్గరలోనే నాప రాయి గనుల పేలుళ్ళు

### బిక్కుబిక్కుమంటున్న కాలనీవాసులు

**బనగానపల్లె మార్చి 26 పల్లె వెలుగు** బనగానపల్లె మైనింగ్ శాఖ పరిధిలోని పలుకూరు గ్రామం సరిహద్దుల్లో ఉన్న దేవ నగర్ గ్రామస్తులు మైనింగ్ దారులు చేస్తున్న బీకర బ్లాస్టింగ్లతో భయాందోళనకు గురి అవుతున్నారు పలుకూరు కు చెందిన ఒక యజమాని ఈ బ్లాస్టింగ్ చేపట్టడంపై విమర్శలు వెలువెత్తుతున్నాయి. ఏ రాయి వచ్చి తమ మీద పడుతుందోనని దేవ నగర్ వాసులు బెంబేలు ఎత్తిపోతున్నారు. నాపరాతిని వెలికి తీసేందుకు యజమాని బ్లాస్టింగ్ మొదలుపెట్టాడు. భీకరమైన శబ్దాలు, దుమ్ము, ఎగిరి పడుతున్న రాళ్లను చూసి దేవ నగర్ వాసులు భయాందోళనలతో ఇళ్లలో నుండి బయటకు వచ్చేందుకు భయపడుతున్నారు.

**మైనింగ్ యజమానికి అధికార పార్టీ అండదండలు** దేవ నగర్ గ్రామం వద్ద నాపరాయి వెలికి తీసేందుకు మైనింగ్ చేస్తున్నటువంటి యజమాని చేస్తున్న బ్లాస్టింగ్ వల్ల కాలనీవాసులు భయాందోళన ఇబ్బందులు ఎదుర్కొంటున్నప్పటికీ యజమాని మీద ఎవరు ఎదురు తిరగకుండా పోలీసు వారిని మైనింగ్ శాఖ వారిని అధికార పార్టీ పెద్దలు అదుపు చేయడంతో ఏ అధికారి తమకు పట్టనట్లు ఉండడం విడ్డూరంగా ఉందని పలువురు అభిప్రాయపడుతున్నారు. అధికారులు పోలీస్ శాఖ వారు చర్యలు తీసుకొని కాలనీవాసులను భయాందోళన నుండి కాపాడాలని వారు కోరుతున్నారు



# ప్రజల సమస్యలను బాధ్యతగా పరిష్కరించాలి.

## ఎమ్మెల్యే గిత్త జయసూర్య.

నందికొట్కూరు మార్చి 26( పల్లె వెలుగు ) ప్రజలు ఎదుర్కొంటున్న తమ సమస్యలను ప్రభుత్వ అధికారుల దృష్టికి తీసుకు వచ్చినప్పుడు బాధ్యతగా వారి సమస్యలను పరిష్కరించాలని వివిధ శాఖల అధికారులకు ఎమ్మెల్యే గిత్త జయసూర్య సూచించారు. ప్రజల సమస్యల పరిష్కారమే ధ్యేయంగా కూటమి ప్రభుత్వం సీఎం చంద్రబాబు నాయకత్వంలో ప్రజల సమస్యల పరిష్కార వేదిక నిర్వహించడం జరుగుతుందని ఎమ్మెల్యే పేర్కొన్నారు. బుధవారం నందికొట్కూరు అభివృద్ధి కార్యాలయం నందు ఎమ్మెల్యే గిత్త జయసూర్య మండల అభివృద్ధి అధికారి సుబ్రహ్మణ్యం శర్మ, తహసిల్దార్ శ్రీనివాసులు , మున్సిపల్ కమిషనర్ ఎస్ బేబీ, వివిధ శాఖల అధికారులతో కలిసి ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమాన్ని నిర్వహించారు. మండల పరిధిలోని వివిధ గ్రామాలకు చెందిన ప్రజలు అర్జీల రూపంలో తమ సమస్యలను ఎమ్మెల్యే గిత్త జయసూర్య దృష్టికి తీసుకువచ్చారు. ఆయా శాఖలకు సంబంధించిన సమస్యలను అధికారులు తగిన పరిష్కారం చూపాలని ఆయన అధికారులను ఆదేశించారు. అదేవిధంగా రానున్న వేసవి నేపథ్యంలో నీటి ఎద్దడి తలెత్తకుండా ముందస్తు చర్యలు చేపట్టాలని ఆర్డబ్ల్యూఎస్ అధికారులను ఆదేశించారు. ప్రజా సమస్యల పరిష్కార వేదికలో ప్రజల సమర్పించిన సమస్యల అర్జీలు ముఖ్యమంత్రి స్థాయిలో ప్రభుత్వం సీరియస్ గా పరిశీలిస్తుందని నూటికి నూరు శాతం ఖచ్చితమైన పరిష్కారం అధికారులు



కనుగొనవాలని ఎమ్మెల్యే అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో వివిధ గ్రామాలకు చెందిన గ్రామ సర్పంచులు బిజినవేముల సర్పంచ్ రవి యాదవ్, కొణిదల గ్రామ సర్పంచ్ కొంగర నవీన్ మరియు వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

# గిరిజన బాలికపై అసభ్య ప్రవర్తన.. నిందితుడిపై పోక్సోకేసు

## డీఎస్పీ వెంకటేశ్వర్లు

( గోరంట్ల) సత్య సాయి జిల్లా మార్చి 26( క్రైమ్ న్యూస్) పల్లె వెలుగు దినపత్రిక ఈ సమాజంలో గురువులకు పెద్దపీట ఇవ్వడం జరిగింది. కానీ కొంతమంది దుర్మార్గుల వల్ల మొత్తం బోధన వ్యవస్థకే మాయని మచ్చగా మారిపోతుంది.

నీతులు చెప్పే గురువులే, బూతు పనులు చేస్తూ ఉంటే ఈ సమాజం ఎటువైపు వెళుతుంది? కొంతమంది చేసే ఇలాంటి పాడు పనుల వల్ల తల్లిదండ్రులు తమ పిల్లలను బడికి



పంపించాలన్న బెంబేలెత్తిపోతున్నారు.

**ఇక అసలు విషయానికి వస్తే,** గోరంట్లలోని నారాయణ పాఠశాల ప్రిన్సిపాల్ లక్ష్మీపతి పై పోక్సో కేసు నమోదు చేసినట్లు డీఎస్పీ వెంకటేశ్వర్లు తెలియజేశారు. పదవ తరగతి చదువుతున్న గిరిజన విద్యార్థితో సభ్యంగా ప్రవర్తించినట్లు ఫిర్యాదు రావడంతో అతడిని పోలీసులు అదుపులో తీసుకుంటున్నట్లు వివరించారు. మరోవైపు ఈ ఈ ఘటనపై స్పందించిన గిరిజన సంఘాల నాయకులు పోలీసులు కలిసి పాఠశాలలో సీజ్ చేయాలని డిమాండ్ చేశారు. ఎస్పీ రత్నం కేసును స్వయంగా పర్యవేక్షిస్తున్నారు.

# అటవీ సంపదను కొల్లగొడుతున్న ఇంటి దొంగలు





నంద్యాల ప్రతినిధి మార్చి 26 పల్లె వెలుగు– నంద్యాల జిల్లా చలమ రేంజ్ అటవీ శాఖలో రోజురోజుకు అటవీ సంపద తరలిపోతుంది.ఇంటి దొంగను ఈశ్వరుడైన పట్టుకోలేడు అని సామెత చలమరెంజ్ అటవీ శాఖలో కనిపిస్తుంది.తాజాగా చలమ రేంజ్ లో ఓబీట్ నందు యతెచ్చాగా అటవీ సంపదను తరలిస్తున్నారని వార్తలు వినిపిస్తున్నాయి.అటవీ సంపదను దోచుకెళ్తున్న కొందరు స్మగ్లర్ల కు సంబంధిత అధికారులే సహాయకులుగా నిలుస్తూ వెదురు, బిల్లుడు మొద్దులు విలువైన సామాగ్రిని తరలిస్తూ సొమ్ము చేసుకుంటున్నా అటవీశాఖ అధికారులు చూసీచూడనట్టు వ్యవహరిస్తూ ఏకంగా బోలోరో వాహనాలను అడవిలోకే పంపించి అటవీ సంపదను దగ్గరుండి మరి పంపిస్తున్నారని సమాచారం.కూటమి ప్రభుత్వం ఓవైపు అటవీ సంరక్షణకై ఎంతగానో కృషి చేస్తూ ఉంటే క్రింది స్థాయిలో మాత్రం అటవీశాఖ అధికారులు తమ జేబులు నింపుకుంటున్నారు.కానీ అటవీ సంరక్షణకై ఏ విధంగా అధికారులు తోడ్పడట్లేదని,ఏది ఏమైనా అటవీశాఖ ఉన్నతాధికారులు చలమ రేంజ్ పై కన్నేసి అటవీ సంపదను కొల్లగొట్టడానికి సహకరిస్తున్న అధికారులపై తగు చర్యలు తీసుకోవాలని పలువురు కోరుతున్నారు.



# రీసర్వేపై అవగాహన ర్యాలీ

మహానంది మార్చి 26 పల్లె వెలుగు– మహానంది మండలం గాజులపల్లి గ్రామంలో రీసర్వేపై అవగాహన ర్యాలీ తహశీల్దార్ పీ.రమాదేవి ఆధ్వర్యంలో నిర్వహించారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ..గ్రామంలో ఉన్న భూములను రీ సర్వే చేసి పాస్ పుస్తకాలు ఇవ్వడం జరుగుతుందని తెలిపారు.రైతుల్లో ఉన్న అపోహాలను తొలగించడానికే రీసర్వే పై అవగాహన ర్యాలీ కార్యక్రమం నిర్వహించామన్నారు.శుక్రవారం 28వ తేదీన సచివాలయంలో గ్రామ సభ నిర్వహించడం జరుగుతుందని,ఈ గ్రామ సభలో రైతులందరూ పాల్గొని,తమ అపోహాలను నివృత్తి చేసుకోవాలన్నారు.ఈ కార్యక్రమంలో రీసర్వే డిప్యూటీ తహసిల్దార్ బి.కామేశ్వర్ రెడ్డి,మండల సర్వేయర్ రఫీ,వీఆర్వో జేజి బాబు,టిడిపి నాయకురాలు శశికళ కొండారెడ్డి,బిజెపి నాయకులు నాగేశ్వరరావు,తలారులు, తదితరులు పాల్గొన్నారు.




# కార్యకర్తలే.... తెలుగుదేశం పార్టీ అధినేతలు,

### కార్యకర్తల సంక్షేమ భివృద్ధికి ప్రత్యేక కృషి,

### రాష్ట్రాన్ని గాడిలో పెట్టిన ఘనత చంద్రబాబుదే,

### సూపర్ సిక్స్ ప్రతి హామీని నెరవేరుస్తాం,

### విస్తృత స్థాయి సమావేశంలో ఎమ్మెల్యే బుడ్డా రాజశేఖర్ రెడ్డి,



ఆత్మకూరు మార్చి 26 పల్లె వెలుగు పార్టీ బరువు బాధ్యతలను భుజాన వేసుకొని పార్టీ జెండాను మోసిన కార్యకర్తలే తెలుగుదేశం పార్టీ అధినేతలని వారి సంక్షేమభివృద్ధికి శక్తి వంచన లేకుండా కృషి చేస్తామని శ్రీశైలం నియోజకవర్గం ఎమ్మెల్యే బుడ్డ రాజశేఖర్ రెడ్డి అన్నారు, బుధవారం స్థానిక పార్టీ కార్యాలయంలో నియోజకవర్గ విస్తృత స్థాయి కార్యకర్తల సమావేశాన్ని నిర్వహించారు, సభ్యత్వ నమోదు కార్డుల పంపిణీ కార్యక్రమాన్ని ఎమ్మెల్యే ప్రారంభించారు, ఈ సందర్భంగా ఎమ్మెల్యే బుడ్డా మాట్లాడుతూ పార్టీ బలోపేతానికి సైనికుల పనిచేసిన కార్యకర్తలే పార్టీకి అధినేతలని వారికి సమోచిత స్థానం కల్పిస్తూ వారి సంక్షేమ భివృద్ధికి కృషి చేస్తామని అన్నారు, వైసిపి అసమర్థ అవినీతి పాలనతో రాష్ట్రాన్ని అధోగతి పాలు చేసిందని అప్పుల ఊబిలో నెట్టి రాష్ట్ర పరిస్థితి గాడి తప్పేలా చేశారని విమర్శించారు, అధికారంలోకి వచ్చిన ఎనిమిది నెలలోనే ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు రాష్ట్రాన్ని గాడిలో పెట్టి ప్రజాసంక్షేమానికి పెద్ద పీఠ వేశారని అన్నారు, ప్రజలకు ఇచ్చిన ప్రతి హామీని నెరవేర్చిందుకు సిద్ధంగా ఉన్నామని వైసిపి మాదిరిగా ప్రజలకు మాయమాటలు చెప్పి మోసం చేసే సంస్కృతి తెలుగుదేశం ప్రభుత్వానికి కాదని అన్నారు, సూపర్ సిక్స్ హామీలను ప్రతి ఒక్కటి అమలు చేస్తామన్నారు, సభ్యత్వం నమోదులో శ్రీశైలం నియోజకవర్గం టాప్ 20 లో నిలిచిందని ఇదంతా పార్టీ కార్యకర్తల కృషినే అని అన్నారు, పార్టీ కోసం శక్తి వంచన లేకుండా కృషిచేసిన పచ్చ సైనికులకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు, ఈ కార్యక్రమంలో జిల్లా కెసి కెనాల్ చైర్మన్ బన్నూరు రామలింగారెడ్డి, పట్టణ అధ్యక్షులు వేణుగోపాల్, మండల అధ్యక్షులు శివప్రసాద్ రెడ్డి, మైనార్టీ నాయకుల అబ్దులాపురం భాష షాబుద్దీన్ టిడిపి నాయకులు కార్యకర్తలు అభిమానులు పాల్గొన్నారు,



# పార్వతీపురం మన్యం జిల్లా మత్స్య శాఖ కార్యాలయంలో ఎసిబి దాడులు

పార్వతీపురం చీఫ్ బ్యూరో మార్చి 26 పల్లె వెలుగు ఒక వ్యక్తి దగ్గర నుండి రూ.60 వేలు లంచం తీసుకుంటూ ఎసిబికి పట్టుబడ్డ జిల్లా మత్స్యశాఖ అధికారి వేముల తిరుపతయ్య మత్స్య శాఖ కార్యాలయంలో లంచం తీసుకుం టుండగా రెడ్ హ్యాండెడ్ గా పట్టుకున్న ఎసిబి అధికారులు తిరుపతయ్య పై కేసు నమోదు చేసిన ఎసిబి అధికారులు



## కాటేపల్లి కి డివిజనల్ పంచాయతీ అధికారి రాక ..

ఉదయగిరి మార్చి 26 పల్లె వెలుగు : శ్రీ పొట్టి శ్రీరాములు నెల్లూరు జిల్లా వింజమూరు మండలం కాటేపల్లి పంచాయతీ సస్పెండ్ అయిన కార్యదర్శి మరియు సర్పంచ్ పై పునర్విచారణ చేయుట గురించి పి జి ఆర్ ఎస్ ద్వారా గ్రామస్తులు ఇచ్చిన ఫిర్యాదు మేరకు మరియు ఎమ్మార్పీఎస్ జిల్లా అధ్యక్షుడు పందిటి అంబేద్కర్ ఫిర్యాదు మేరకు శ్రీయుత జిల్లా కలెక్టర్ విచారణ అధికారిగా కందుకూరు డివిజనల్ పంచాయతీ అధికారినీ నియమించటం జరిగింది.. విచారణలో భాగంగా గురువారం ఆయన కాటేపల్లి రానున్నారు అని కార్యదర్శి తెలియజేశారు..

# వాటలకోసం తెలుగు తమ్ముళ్ళ పాటా పోటీ ..?



మహానంది,మార్చి 26 పల్లె వెలుగు ):- మహానంది మండలంలో తెలుగు తమ్ముళ్ళ మంతనాలు రోజు రోజుకు శ్రుతి మించుతున్నాయి.తాజాగా బుదవారం నాడు మండలంలోని ఓ గ్రామంలో తెలుగు తమ్ముళ్ళ కాల్ రికార్డింగ్ ఆడియో సోషల్ మీడియాలో వైరల్ అవుతుంది.ఎర్రమట్టి,చెరువు తరలింపులలో వాటాలకోసం ఒకరిపై ఒకరు మాటల యుద్దాలు చేసుకున్నారు.మట్టి తరలింపు సమయంలో ఎవరైనా అడ్డు వస్తే టిప్పర్ లారీతో గుద్ది వేస్తామని ఒకరిపై ఒకరు చరవాణిలో మాట్లాడుకుంటూ ఎవరెవరికి ఎంత వాటాలో చర్చించుకుంటూ అనధికారికంగా మట్టి తరలింపునకు రంగం సిద్ధం చేసుకున్నట్లు చర్చించుకున్నారు.ఆడియో కాల్ రికార్డింగ్ సోషల్ మీడియాలో వైరల్ అవ్వడంతో మండలంలో తెలుగు తమ్ముళ్లు మరి ఇంత దారుణానికి ఒడిగడుతున్నారని పలువురు గుసగుసలాడుతున్నారు.

# ఇఫ్తార్ విందులో పాల్గొన్న వైసీపీ నియోజవర్గ సమన్వయకర్త డాక్టర్ సుదీర్ దారా



నందికొట్కూరు మార్చి 26 ( పల్లె వెలుగు ) పవిత్రమైన రంజాన్ మాసం సందర్భంగా బుధవారం పట్టణంలోని కేజియన్ ఫంక్షన్ హాల్ నందు వైసిపి పట్టణ అధ్యక్షులు మన్సూర్ అహ్మద్ మరి ముస్లిం సోదరులు కలిసి నిర్వహించిన ఇఫ్తార్ విందుకు వైసీపీ నియోజవర్గ సమన్వయకర్త డాక్టర్ సుధీర్ దారా ప్రత్యేక ప్రార్థనలలో పాల్గొన్నారు. అనంతరం ఆయన మాట్లాడుతూ రంజాన్ మాసాన్ని ముస్లిం సోదరులు అత్యంత పవిత్రమైన మాసంగా భావిస్తారని, ఎందుకంటే ఈ మాసంలో పవిత్ర ఖురాన్ మానవాళికి మార్గదర్శకంగా అవతరించిందన్నారు. అనంతరం ఆయన ముస్లిం సోదరులకు శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో వైసిపి నాయకులు అబూబుక్కర్, జబ్బార్, కౌన్సిలర్ నాయబ్, జడ్పిటిసి సభ్యులు పోచ జగదీశ్వర్ రెడ్డి, మాజీ జెడ్పిటిసి సభ్యులు పుల్యాల నాగిరెడ్డి, ఎస్సీ సెల్ నియోజవర్గ అధ్యక్షులు మార్కెట్ రాజు, వైసిపి నాయకులు ఉపేంద్ర రెడ్డి, వైస్ ఎంపీపీ నబి రసూల్, మరియు ముస్లిం సోదరులు,వైసీపీ నాయకులు పాల్గొన్నారు.

# పుసులూరు వైఎస్ఆర్సిపి ఎంపీటీసీ ముక్కర సుదర్శన్ రెడ్డిని పరామర్శ

### -మాజీ ఎమ్మెల్యే శిల్పా రవి రెడ్డి...



నంద్యాల ప్రతినిధి. మార్చి 26 .పల్లె వెలుగు ):నంద్యాల మండలంలోని పుసులూరు గ్రామం వైఎస్సార్సీపీ ఎంపీటీసీ ముక్కర సుదర్శనరెడ్డి గుండె సంబంధిత వ్యాధితో చికిత్స కొరకు ఇండస్ హస్పెటల్ నందు చేరాడు. వారిని వారి కుటుంబాన్ని నంద్యాల మాజీ ఎమ్మెల్యే శిల్పా రవిచంద్రకిషోర్రెడ్డి ఇండస్ హాస్పెటల్ నందు కలిసి పరామర్శించారు. డాక్టర్లతో మాట్లాడడం జరిగిందని అధైర్య పడవలసిన అవసరం లేదని త్వరలో ఆరోగ్యంతో ఇంటికి వస్తారన్నారు వారి వెంట దేశం సుధాకర్రెడ్డి, ముక్కర దశరథరామిరెడ్డి, కౌన్సిలర్ కృష?మోహన్, మాజీ కౌన్సిలర్ లక్ష్మీనారాయణ, వైసీపీ నాయకులు దాదా, నజీర్ తదితరులు ఉన్నారు.

# రంజాన్ తోఫా కిట్ల పంపిణీ

## ఆల్ మైనారిటీ ఎంప్లాయిస్ వెలోర్ అసోసియేషన్

సిరివెళ్లపల్లె వెలుగు ఆల్ మైనార్టీ ఎంప్లాయిస్ వెలోరే అసోసియేషన్ ఆధ్వర్యంలో మండల కేంద్రమైన సిరివెళ్లలో బుధవారం ఆల్మేవ హానరబుల్ ప్రెసిడెంట్ రిటైర్డ్ ఎంఈఓ పి మహబూబ్ బాషా, ప్రెసిడెంట్ ఎల్ రబ్బాని మరియు హానరీ అడ్వైజర్స్ లతీఫ్, మగ్బుల్, టీచర్లు రంజాన్ తోఫా కిట్లను పంపిణీ చేశారు





# రాష్ట్ర ముఖ్యమంత్రి పర్యటన కోసం పటిష్టమైన ఏర్పాట్లు చేయాలి..








**ముఖ్యమంత్రి జిల్లా పర్యటన నేపథ్యంలో పోలవరం ప్రాజెక్టు ప్రాంతాన్ని పరిశీలించిన జిల్లా ఎస్పీ, జెసి.. ముఖ్యమంత్రి పర్యటన ఏర్పాట్లను సమీక్షించిన ఎస్పీ కెపిఎస్ కిషోర్,జాయింట్ కలెక్టర్ పి. ధాత్రిరెడ్డి..**

పోలవరం/ఏలూరు, చీఫ్ బ్యూరో మార్చి 26:పల్లె వెలుగు రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు పోలవరం ప్రాజెక్టు పర్యటన నేపథ్యంలో ఆయా ప్రాంతాలను ఎస్పీ కెపిఎస్ కిషోర్, జాయింట్ కలెక్టర్ పి.ధాత్రిరెడ్డి పరిశీలించారు. బుధవారం పోలవరం ప్రాజెక్టు నిర్మాణ ప్రాంతలో సీఎం పర్యటించే పలు ప్రాంతాల్లో ఏర్పాట్ల పరిశీలన చేశారు. ఈ నెల 27వ తేదీన పోలవరం లో పర్యటించనున్న రాష్ట్ర ముఖ్యమంత్రి పర్యటనను విజయవంతం చేయాలని ఎస్పీ కెపిఎస్ కిషోర్, జెసి పి.ధాత్రిరెడ్డి,అధికారులను ఆదేశించారు. ప్రాజెక్టు నిర్మాణ ప్రాంతంలో పర్యటించిన అనంతరం అధికారులకు వారు పలు సూచనలు జారీ చేశారు.పోలవరం ప్రాజెక్ట్ వ్యూపాయింట్ వద్ద నున్న హెలీప్యాడ్ ఏర్పాట్లు, ముఖ్యమంత్రి ప్రాజెక్ట్ పనులు సందర్శించే ప్రాంతాలైన అప్పర్ కాఫర్ డాం, గ్యాప్ 1, డయాఫ్రమ్ వాల్, వైబ్రో కంప్యాక్షన్ ప్రాంతాలలో ఏర్పాట్లను పరిశీలించారు. , పార్కింగ్, విఐపి గ్యాలరీ, ముఖ్యమంత్రి అధికారులతో సమీక్షించే సమావేశపుహాలు, తదితర ఏర్పాట్లను జాయింట్ కలెక్టర్ పరిశీలించి సంబంధిత అధికారులకు పలు సూచనలు చేశారు. అనంతరం ముఖ్యమంత్రి పర్యటన ఏర్పాట్లపై సంబంధిత అధికారులతో సమీక్షించారు. ముఖ్యమంత్రి పర్యటనకు సంబంధించి వారికి కేటాయించిన విధులలో ఎటువంటి పొరపాట్లు జరుగకుండా అధికారులందరూ సమన్వయంతో తగు జాగ్రత్తలు తీసుకొని ముఖ్యమంత్రి పర్యటన కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని సూచించారు. ముఖ్యమంత్రి పర్యటనకు పటిష్టమైన భద్రతా ఏర్పాట్లు చేయాలన్నారు. సమావేశంలో అడిషనల్ ఎస్పి ఎన్.సూర్యచంద్ర రావు,జంగారెడ్డిగూడెం ఆర్డీఓ ఎం.వి. రమణ, పోలవరం డిఎస్పీ ఎం. వెంకటేశ్వరరావు, డీయం సివిల్ సప్లైస్ వి.శ్రీలక్ష్మి,డి ఎస్ వో ప్రతాపరెడ్డి, డి సి హెచ్ డా.పాల్ సతీష్,జిల్లా ఫైర్ ఆఫీసర్ సి హెచ్.రత్నబాబు, ఏపి ఈపిడిసిల్ ఎస్ఈ పి.సాల్మన్ రాజు,పోలవరం ప్రాజెక్ట్ ఇంజనీరింగ్ అధికారులు, వివిధ శాఖల జిల్లా అధికారులు పాల్గొన్నారు.

# ఏపీలో వర్క్ ఫ్రమ్ హోమ్ సర్వే

## -25 లక్షల మంది రెడీ..!



అమరావతి చీఫ్ బ్యూరో మార్చి 26 పల్లె వెలుగు ఏపీలో వర్క్ ఫ్రమ్ హెూం (ఇంటి వద్ద నుంచే పని) సంస్కృతిని ప్రోత్సహించేందుకు కూటమి ప్రభుత్వం ప్రయత్నాలు చేస్తోంది. ఇందులో భాగంగా ముందు ఎంత మంది ఇలా వర్క్ ఫ్రమ్ హెూమ్ కు సిద్దంగా ఉన్నారనే అంశాన్ని తెలుసుకునేందుకు తాజాగా ప్రభుత్వం ఓ సర్వే ప్రారంభించింది. ఇందులో వ్యక్తమయ్యే అభిప్రాయాల ఆధారంగా రాష్ట్రంలోని పలు శాఖల్లో వర్క్ ఫ్రమ్ హెూమ్ అమలు చేసేందుకు ప్రభుత్వం ఏర్పాట్లు చేస్తోంది. రాష్ట్రంలో తగిన సదుపాయాలు కల్పిస్తే వర్క్ ఫ్రమ్ హెూమ్ చేసేందుకు ఇష్టంగా ఉన్నారా లేదా అనే అంశంపై ప్రస్తుతం సర్వే జరుగుతోంది. ఇందులో ఇంటర్, డిగ్రీ, డిప్లమో, ఇతర విద్యార్హతలు కలిగిన 18 నుంచి 50 ఏళ్ల వయసు ఉన్న వారిపై సర్వే నిర్వహిస్తున్నారు. ఇందులో దాదాపు 25 లక్షల మంది యువతీ యువకులు ఇలా వర్క్ ఫ్రమ్ హెూమ్ విధానంలో పని చేసేందుకు సిద్ధంగా ఉన్నట్లు వెల్లడించారు. ఈ వివరాలను కలెక్టర్ల సమావేశంలో సీఎం చంద్రబాబుకు సమర్పించారు. రాష్ట్రంలో 2.68 కోట్ల మంది ఇలా 18-50 ఏళ్ల మధ్య వారు ఉండగా. వీరిలో దాదాపు కోటి మందిపై సర్వే పూర్తయింది. ఇందులో 11 లక్షల మందికి పైగా ఇంటర్ చదివిన వారు, 13 లక్షలకు పైగా డిప్లమో, అంతకన్నా ఎక్కువ విద్యార్హతలు ఉన్న వారు ఉన్నారు. వీరికి వర్క్ ఫ్రమ్ హెూమ్ సదుపాయం కల్పించేందుకు 118 ప్రభుత్వ భవనాలను కూడా గుర్తించారు. అలాగే ఇప్పటికే 2.13 లక్షల మంది హైదరాబాద్, బెంగళూరులోని ఐటీ కంపెనీల కోసం వర్క్ ఫ్రమ్ హెూమ్ విధానంలో పనిచేస్తున్నట్లు కూడా సర్వేలో గుర్తించారు. త్వరలో సర్వే పూర్తి చేశాక ప్రభుత్వం దీనిపై తుది నిర?యం తీసుకోనుంది.

# కేవ్స్ సభ్యులకు శిక్షణకార్యక్రమం



కర్నూలు పల్లె వెలుగు.... బుధవారం స్థానిక కల్లూరు శాంతి మండలం మహిళా సమాఖ్య భవనం నందు హీపర్స్ సొసైటీ ఆధ్వర్యంలో కేవ్స్ - కమ్యూనిటీ ఆగ్రో వెటర్నరీ ఎంటర్ ప్రేణుర్స్ సభ్యులకు రెండు రోజుల శిక్షణలో భాగంగా సమావేశం కావడం జరిగింది. ఈ సొసైటీ వారు గ్రామీణ ప్రాంతంలో ఉన్న మహిళలకు జీవనోపాదులు పెంచుకోవడంలో భాగంగా పెరటి కోళ్ల పెంపకం , కోళ్లను పెంచుకోవడంలో మెలకువలు, వ్యాక్సినేషన్ మార్కెటింగ్ సదుపాయం వంటి అంశాల మీద కల్లూరు, కోడుమూరు మండలాల లోని కేవ్స్ సభ్యులకు శిక్షణ ఇవ్వడం జరిగింది. వీరు గ్రామాల్లో మూడేళ్ల పాటు పొదుపుమహిళలకు సహాయకారిగా ఉంటారు. కోళ్ల పెంపకంలో మెలకువలను స్వయం సహాయక మహిళలకు తెలియజేస్తారు మరియు శిక్షణ ఇస్తారు. ఈ కార్యక్రమంలో డిఆర్డిఏ పిడి రమణారెడ్డి మాట్లాడుతూ సెర్ప్ మరియు హీపర్స్ భాగస్వామ్యంతో నడుస్తున్నదని, స్వయం సహాయక మహిళల యొక్క ఆర్థిక స్థితిని మెరుగుపరిచే విధంగా పెరటి కోళ్ల పెంపకం మెలకువలు పొదుపు మహిళలకు నేర్పించాలని శిక్షణకు వచ్చిన



వారిని ఉద్దేశించి మాట్లాడడం జరిగింది. ఈ కార్యక్రమం లో డిపిఎంయు నుండి వెటర్నరీ డాక్టర్ అనిల్ , హీపర్స్ సొసైటీ తరపున డాక్టర్ శ్రవంతి మరియు ఏపీఎం బోగాపుష్పావతి, మండల సమాఖ్య అధ్యక్షురాలు జుబేదాబి, వెలుగు సీసీలు మరియు పొదుపు మహిళలు పాల్గొన్నారు.

# జపాన్ ప్రతినిధులతో సీఎం చంద్రబాబు భేటీ



అమరావతి చీఫ్ బ్యూరో మార్చి 26 పల్లె వెలుగు అమరావతిలో జపాన్ ప్రతినిధి బృందంతో సమావేశమైనట్లు సీఎం చంద్రబాబు తెలిపారు. “ఈరోజు అమరావతిలో జపాన్ రాయబారి కెయిచి ఓనో నేతృత్వంలోని ప్రతినిధి బృందంతో సమావేశమయ్యాం. ఆర్థిక సంబంధాలను బలోపేతం చేయడం, ఆంధ్రప్రదేశ్లో జపాన్ పెట్టుబడులను విస్తరించడంపై చర్చలు జరిగాయి. నౌకానిర్మాణం, ఎలక్ట్రానిక్స్, రసాయనాలు, ఆటోమొబైల్స్, విద్య వంటి వివిధ రంగాలలో సహకారాన్ని అన్వేషించడంపై మా చర్చలు కొనసాగాయి” అని ట్వీట్ చేశారు.

# పౌరులకు పారదర్శకంగా రెవెన్యూ సేవలు

## తాసిల్దార్ పుష్పకుమారి.

- శిరివెళ్ల :-పల్లె వెలుగు మండల పరిధిలోని ఆయా గ్రామాలలో గల పౌరులకు రెవెన్యూ సేవలు పారదర్శకంగా అందించేందుకు బాధ్యతాయుతంగా విధులను నిర్వర్తించాలని తాసిల్దార్ పుష్పకుమారి ఆదేశించారు. శిరివెళ్ల తహశీల్దార్ పుష్ప కుమారి,ఆర్ ఐ రాఘవేంద్ర కుమార్ మరియు గ్రామ రెవెన్యూ అధికారులతో స్థానిక రెవెన్యూ కార్యాలయంలో బుధవారం సమీక్ష సమావేశం నిర్వహించారు. రెవెన్యూ సర్వీసులలో భాగంగా ముటేషన్స్, మీసేవ, ఎపి సేవ, కుల ధ్రువీకరణ పత్రాల ఫ్రీ హెూల్డ్ భూముల రీ వెరిఫికేషన్, భూ ఆక్రమణల తొలగింపు, అభివృద్ధి కార్యక్రమాలకు భూమి కేటాయింపులు తదితర అంశాలపై చట్టబద్ధంగా వ్యవహరిస్తూ ప్రభుత్వం ఆదేశాల మేరకు సూచనలు సలహాలు పాటించాలని అన్నారు. గ్రామ మరియు సచివాలయాల పరిధిలో చిత్తశుద్ధితో ప్రజల సమస్యలకు పరిష్కారం చూపాలని పేర్కొన్నారు. పౌరులకు అవసరమైన రెవెన్యూ సేవలను వేగవంతంగా అందజేసి రెవెన్యూ శాఖకు మంచి పేరు తీసుకురావాలని తాశిల్ధార్ తెలిపారు. నిర్దిష్ట కాల పరిమితిలోగా పౌరుల సమస్యల పరిష్కారానికి తప్పనిసరిగా చట్టబద్ధంగా వ్యవహరిస్తూ కృషి చేయాలని ఆదేశించారు.



ఫ్రీ హెూల్డ్ భూములను రిజిస్ట్రేషన్ల రీ వెరిఫికేషన్, కుల ధ్రువీకరణ పత్రాలను క్షేత్రస్థాయిలో పారదర్శకంగా విచారణ చేసి పరిష్కరానికి కృషి చేయాలని . మ్యుటేషన్స్ అంగీకారం లేదా తిరస్కారాలను ప్రభుత్వం జారీ చేసిన నిబంధన ప్రకారం పక్కాగా అప్లోడ్ చేయాలని తెలిపారు. మ్యుటేషన్స్ కొరకు అభ్యర్థన అందిన వెంటనే ఆన్లైన్లో ఫారం 8 జనరేట్ చేయాలన్నారు. క్షేత్రస్థాయిలో పారదర్శకంగా క్రయవిక్రయదారుల వివరాలను హక్కు పత్రాలపై విచారణ చేసి సమస్యలను వేగవంతంగా పరిష్కరించాలని వి అర్ ఓ లకు తాశిల్దార్ పుష్ప కుమారి సూచించారు.

# ఈ నెల 28వ తేదీన ‘మీ సమస్య - మా పరిష్కారం’ కార్యక్రమం

## ప్రజల సమస్యలు తెలుసుకునేందుకు కొత్త కార్యక్రమం చేపట్టిన రాష్ట్ర మంత్రి టీజీ భరత్



కర్నూలు పల్లె వెలుగు ..... కర్నూలు నియోజకవర్గ ప్రజల సమస్యలను తెలుసుకునేందుకు రాష్ట్ర పరిశ్రమలు, వాణిజ్యం, ఫుడ్ ప్రాసెసింగ్ శాఖ మంత్రి టీజీ భరత్ వినూత్న కార్యక్రమానికి శ్రీకారం చుట్టారు. ఈనెల 28వ తేదీన ‘మీ సమస్య - మా పరిష్కారం’ అనే కార్యక్రమాన్ని మంత్రి టీజీ భరత్ ప్రారంభించనున్నారు. కర్నూలు నియోజకవర్గానికి చెందిన ప్రజలందరూ ‘మీ సమస్య - మా పరిష్కారం’ కార్యక్రమానికి వచ్చి సమస్యలు తెలియజేయవచ్చని మంత్రి టీజీ భరత్ కార్యాలయం ఒక ప్రకటన విడుదల చేసింది. మంత్రి కార్యాలయంలోని శ్రీ ఆర్య ఫంక్షన్ హాల్ లో ఉదయం 10 గంటల నుండి మధ్యాహ్నం 2 గంటల వరకు ఈ కార్యక్రమాన్ని నిర్వహించనున్నట్లు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ పి. రంజిత్ బాషా తో పాటు అన్ని శాఖల అధికారులు పాల్గొంటారని తెలిపారు. కావున కర్నూలు నియోజకవర్గ ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని మంత్రి కార్యాలయం ప్రకటనలో కోరింది.

# చంద్రబాబు నాయుడు 18 నెలలు కష్టపడి డయా ఫ్రమ్ వాల్ నిర్మిస్తే జగన్ విధ్వంసం చేశాడు





## మంత్రి నిమ్మల రామానాయుడు

పోలవరం చీఫ్ బ్యూరో మార్చి 26పల్లె వెలుగు రేపు పోలవరం ప్రాజెక్ట్ పనులు పరిశీలనకై వస్తున్న చంద్రబాబు పర్యటన ఏర్పాట్లను పరిశీలిస్తున్న మంత్రి నిమ్మల రామానాయుడు. గతంలో చంద్రబాబు 18 నెలలు కష్టపడి డయాఫ్రమ్ వాల్ నిర్మిస్తే, జగన్ విధ్వంసం చేశాడు.జగన్ నిర్వాహకం వల్ల కొత్తగా 990 కోట్లతో డయాఫ్రమ్ వాల్ నిర్మించాల్సి వస్తోంది. గత ఐదేళ్లు పోలవరం ఆలస్యం కావడం వల్ల రాష్ట్రం ఆర్థికంగా 50 వేల కోట్ల రూపాయలు నష్టపోయాం. కూటమి ప్రభుత్వం ఏర్పడిన వెంటనే చంద్రబాబు కేంద్రాన్ని ఒప్పించి 12,157 కోట్ల రూపాయలు నిధులు సాధించారు. చంద్రబాబు కృషితోనే పోలవరం ప్రాజెక్ట్ కు, నేటికి రూ. 5052 కోట్ల నిధులు అడ్వాన్స్ గా రావడం జరిగింది. నాడు జగన్ ప్రభుత్వం కేంద్రం విడుదల చేసిన పోలవరం రియంబర్స్మెంట్ నిధులను సైతం దారిమళ్లించి ప్రాజెక్ట్ ను విధ్వంసం చేసింది. నేడు డబుల్ ఇంజన్ సర్కార్ ఫలితాలు, పోలవరం పనుల ప్రగతిలో కనిపిస్తున్నాయి. అంతర్జాతీయ నిపుణుల కమిటీ, సిడబ్ల్యుసి,పి పి ఏ , లను ఎప్పటికప్పుడు సమన్వయపరచుకుంటూ 2027 డిసెంబర్ కు ప్రాజెక్ట్ నిర్మాణ పనులు పూర్తి చేసేలా, డిజైన్స్ కు అనుమతులు తీసుకుంటున్నాం.

# క్యాన్సర్ బాధితుడికి ఆర్థిక సహాయం

## - వివేకనంద విశ్వ మానవ సేవా సమితి

కొత్తపల్లి- పల్లె వెలుగు : మండలంలోని ఎర్రమఠం గ్రామ పంచాయతీలోని మజారా గ్రామమైన పాతమాడుగుల గ్రామానికి చెందిన ఆశోక్ కుమార్ , గంగమ్మ దంపతుల కుమారుడు రూసికేష్ అనే బాలుడు కిడ్నీ, ఊపిరితిత్తుల క్యాన్సర్ తో బాధపడుతున్నాడు. ఈ బాబుకు చికిత్స కోసం అధిక డబ్బు ఖర్చు అవుతుంది. విషయం తెలుసుకున్న స్వామి వివేకానంద విశ్వమానవ సేవాసమితి ఆళ్లగడ్డ సభ్యులు భీస్మాచారి, శివప్రసాద్, చిరంజీవి, హరి, నారాయణ స్వాములు ఆర్థిక సహాయం అందించేందుకు ముందుకు వచ్చారు. బుధవారం వారు కర్నూల్ విశ్వభారతి క్యాన్సర్ హస్పిటల్ నందు చికిత్స పొందుతున్న రూసికేష్ తల్లిదండ్రులకు కలిసి ఆర్థిక సహాయంగా రూ.1,01,500 అందించారు. రిషికేశ్ కు తదుపరి చికిత్స కోసం సహాయం చేస్తామని భరోసా ఇచ్చారు తన కొడుకు చికిత్స కోసం సహాయం అందించిన సేవాసమితికి, సభ్యులకు తల్లిదండ్రులు కృతజ్ఞతలు తెలిపారు.



# నాయకులకు కార్యకర్తలు అందరికి అండగా ఉంటాను.

## ఎమ్మెల్యే గౌరు చరిత రెడ్డి.

గడివేముల పల్లె వెలుగు గడివేముల మండల కేంద్రంలో పాణ్యం నియోజకవర్గ ఎమ్మెల్యే శ్రీమతి గౌరు చరితరెడ్డి కూటమి నాయకులుతొ కార్యకర్తలతో ముఖాముఖీ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈసందరరేగా ఎమ్మెల్యే కార్యకర్తలతో సమాలోచనలు జరిపి, పార్టీ బలోపేతానికి సంబంధించిన అంశాలను చర్చించారు. అలాగే, స్థానిక సమస్యలను గ్రామాల వారిగా వారి యొక్క సమస్యలను విని వాటిపైన ప్రత్యేక దృష్టి పెట్టి ఈ సమస్యలన్నింటికీ పరిష్కరించేందుకు కృషి చేస్తామని హామీ ఇచ్చారు. కే బొల్లవరము, గడిగరేవుల,బుజనూరు గ్రామాలలో వైఎస్ఆర్సిపి



నాయకులకు మాత్రమే పనులు బాగా జరుగుతున్నాయి, గ్రామాల్లో ఉన్న వైసిపి నాయకులు ఎంపి గారి పేరు చెప్పి టిడిపి కార్యకర్తలను మభ్యపెడుతున్నారు మొదటినుంచి తెలుగుదేశం పార్టీలో కష్టపడిన వారికి గుర్తింపు లేదని ఎమ్మెల్యే ముందు ఆవేదన వ్యక్తం చేశారు, ఈ సమస్యలపై ఎమ్మెల్యే స్పందిస్తూ ప్రతి నాయకునికి కార్యకర్తకు ఎల్లవేళలా ఖచ్చితంగా మీరు కోరిన విధంగా సహాయ సహకారాలు అందిస్తారని హామీ ఇచ్చారు.మన ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు గారు ప్రజలలోకి గ్రామ నాయకుల దగ్గరికి వెళ్లి వారి సమస్యలను గుర్తించి వాటి పరిష్కారానికి చర్యలు చేపట్టాలని ప్రతి ఒక సమస్యను మినిట్స్ ద్వారా తెలపాలని ఆయన పిలుపునిచ్చారు ఆయన పిలుపుమేరకే ప్రతి ఒక్క సమస్యలు తెలుసుకుని నాయకులకు కార్యకర్తలకు ప్రజలకు సేవలు అందించడమే ఈ కూటమి ప్రభుత్వ ముఖ్యఉద్దేశం అని తెలిపారు. ప్రజలతో నేరుగా మమేకమవుతూ,వారి అభ్యున్నతికి ఉన్నారనే దానికి నిదర్శనం. కార్యకర్తలతో జరిగిన ఈ సమావేశం పార్టీ శ్రేణుల్లో నూతనోత్సాహాన్ని నింపింది.ఇది పార్టీ కార్యాచరణకు మరింత బలాన్ని చేకూర్చే అవకాశం ఉంది.ఈ కార్యక్రమంలో టీడీపీ మండల కన్వీనర్ దేశం సత్యనారాయణరెడ్డి,వంగాల శ్రీనివాసరెడ్డి,టీడీపీ సీనియర్ నాయకులు పంట రామచంద్రారెడ్డి, జయప్రకాశ్ రెడ్డి, సుదర్శన్ రెడ్డి,గణేష్ రెడ్డి, గంగాధర్ రెడ్డి, ఒడ్డులక్ష్మీదేవి,రఫిక్, అనసూయమ్మ,సుభద్రమ్మ, పార్వతమ్మ కృష? యాదవ్ ఐ. టీడీపీ, బాబు నాయక్, రాజునాయుడు. జనసేన, కార్యకర్త కె.వెంకటేశ్వర్లు, ఫారుక్,మండల గ్రామస్థాయి నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# రాష్ట్రాభివృద్ధికి పర్యాటకం ఒక గేమ్ ఛేంజర్

**ఇందులో 20 శాతం వృద్ధిరేటు సాధించాలి**
**రాజమండ్రిలో 5 వేల గదులు లభ్యత ఉండేలా**
**హెూటళ్ల నిర్మాణం చేపట్టాలి**
**పామాయిల్ రంగంలో దేశంలో ఏపీనే నెంబర్ వన్**
**ఈ అవకాశాన్ని అందిపుచ్చుకోవాలి**
**గోదావరి పుష్కరాలకు**
**సన్నాహక చర్యలు చేపట్టండి**
**ప్రత్యేకాధికారులుగా వీరపాండ్యన్,**
**విజయరామరాజు**
**అధికారులకు ముఖ్యమంత్రి నారా చంద్రబాబు**
**నాయుడు ఆదేశం**

**అమరావతి: చీఫ్ బ్యూరో మార్చి 26 పల్లె వెలుగు** రాష్ట్రాభివృద్ధికి పర్యాటక రంగం గేమ్ ఛేంజర్ కాబోతోందని, అన్ని జిల్లాల కలెక్టర్లు తమ జిల్లాల్లో పర్యాటకాభివృద్ధికి ప్రత్యేక ప్రాధాన్యతివ్వాలని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆదేశించారు. జిల్లా కలెక్టర్ల సదస్సులో ఆయన గోదావరి జిల్లాలపై కలెక్టర్లు ఇచ్చిన ప్రజంటేషన్‌లపైన స్పందిస్తూ మాట్లాడారు. పర్యాటక రంగం వ ృద్ధి రేటు పెంపొందించుకోవడానికి గ్రోత్ ఇంజిన్‌లా పనిచేస్తుందని, అధికారులు ఈ రంగంలో ఏపీ అవకాశాలను అందిపుచ్చుకునేలా పనిచేయాలన్నారు. కనీసం ఈ రంగంలో 20 శాతం వ ృద్ధి సాధించడమే లక్ష్యంగా పనిచేయాలన్నారు. రాష్ట్రంలోని ప్రతి జిల్లాకు ఒక ప్రత్యేకత ఉందని, అక్కడ సుందర ప్రదేశాలు, ఆలయాలు సందర్శించేలా దేశీయ, అంతర్జాతీయ పర్యాటకులను ఆకట్టుకునేలా జిల్లాలో ప్రణాళికలు రూపొందించి పనిచేయాలన్నారు. పర్యాటకులు రావడమే కాదు, వారికి తగిన సదుపాయాలు కూడా అక్కడ కల్పించాలన్నారు. రాజమండ్రిలో 5వేల గదులు లభ్యత కలిగేలా హెూటళ్ల నిర్మాణానికి క ృషి చేయాలన్నారు. కేవలం రాజమండ్రి మాత్రమే కాకుండా విశాఖపట్నం, కాకినాడ, తిరుపతి, అమరావతి, అనంతపురంలో ఒక్కో ప్రాంతంలో 5వేల గదులు లభ్యత ఉండేలా హెూటళ్ల నిర్మాణానికి కలెక్టర్లు ప్రోత్సాహం అందించాలన్నారు.

**గోదావరి పుష్కరాలకు సన్నాహాలు** గోదావరి పుష్కరాలకు సన్నాహక చర్యలు మొదలు పెట్టాలని సీఎం అధికారులకు ఆదేశించారు. దీనికోసం వెంటనే ఇద్దరు ప్రత్యేకాధికారులను నియమిస్తున్నామన్నారు. ఐఏస్ అధికారులు వీరపాండ్యన్‌ను ప్రత్యేకాధికారిగా, విజయరామరాజును అదనపు అధికారిగా నియమిస్తున్న సీఎం తెలిపారు.

**పామాయిల్ సాగులో ప్రగతి సాధించాలి** దేశంలో పామాయిల్ సాగులో మన రాష్ట్రం దేశంలోనే నెంబర్ ఒన్‌గా ఉందన్నారు. దేశంలో 60 శాతం పామాయిల్ సాగు మన రాష్ట్రంలోనే జరుగుతోందన్నారు. మరింత ఎక్కువగా రైతులు పామాయిల్ సాగువైపు ప్రోత్సహించాలన్నారు. జాతీయ రహదారుల వెంబడి కూడా ఖాళీ స్థలల్లో పామాయిల్ చెట్లు పెంచే అవకాశాలను కేంద్ర ప్రభుత్వ సహకారంతో పరిశీలించాలన్నారు. తద్వారా రహదారులవెంబడి పచ్చదనం పెంచడమే కాకుండా రహదారులు శోభాయమానంగా కనిపిస్తాయన్నారు.

**కడియం నర్సరీలో నరేగా పనులు** కడియం నర్సరీలో నరేగా పథకం కింద పనులు చేయాలని దీనికి సంబంధించి వెంటనే చర్యలు తీసుకోవాలని సీఎం కోరారు. ఆక్వారంగం అభివ ృద్ధికి ప్రత్యేక శ్రద్ధ చూపాలన్నారు. ఆక్వా వ్యర్థాలు వ ృథాగా పోకుండా వాటి ద్వారా ప్రోటీన్ ఉత్పత్తులు తయారచేసే పరిశ్రమలను ప్రోత్సహించాలన్నారు.



**డెల్టాలో మూడు పంటలు** క ృషా?, గోదావరి డెల్టా ప్రాంతాల్లో రైతులు మూడు పంటలు సాగు చేసే విధంగా అధికారులు చర్యలు తీసుకోవాలన్నారు. దానికున్న సాధ్యసాధ్యాలను అంచనా వేసి రైతులు మూడు పంటలు పండించేలా ప్రోత్సహించాలన్నారు. వరి తర్వాత రెండు డ్రై క్రాప్స్ పండిచడానికి వీలు కల్పించాలన్నారు.

**గోదావరి జిల్లాలు పురోగమించాలి** గోదావరి జిల్లాలు పురోగమిస్తూ ప్రగతిపథంలో ముందుకెళ్లాలని, ఆ దిశగా అధికారులు ప్రత్యేక చర్యలు తీసుకోవాలన్నారు. కోనసీమ జిల్లా తలసరి ఆదాయం తక్కువగా ఉందని కారణాలు ఏంటీ అనేది అధికారులు విశ్లేషించుకోవాలన్నారు. కోనసీమ జిల్లాలు పురోగతిలో ముందుండేవి ఇప్పుడు కాస్తంత వెనుకబడుతున్నాయని, ఇది మంచిది కాదని ఈ జిల్లాల అధికారులు వెంటనే దీనిపై ద ృష్టి సారించాలన్నారు. మెట్ట ప్రాంతమైన ఏలూరు తలసరి ఆదాయంలో ముందుంటే సారవంతమైన భూములున్న కోనసీమ జిల్లా వెనుకబడిపోవడం సరికాదని దీనిపైన అధికారులు క ృషి చేయాలన్నారు. తమ తమ జిల్లాల్లో వ ృద్ధి రేటు పెంపొందించుకునే దిశగా చర్యలు తీసుకోవాలన్నారు.

## ఎరువుగా గుర్రపుడెక్క ఆకు

**ప్రాసెసింగ్ పరిశ్రమలకు ప్రోత్సహం**
**612 హెక్టార్లలో కొత్తగా ఉద్యాన పంటల సాగు**
**పశ్చిమ గోదావరి జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి**

**అమరావతి చీఫ్ బ్యూరో మార్చి 26 పల్లె వెలుగు** సాగు నీటి కాలవల్లో విస్తారంగా పెరిగే గుర్రపుడెక్క ఆకును ఎరువుగా మార్చి సద్వినియోగం చేసుకునే దిశగా క ృషి చేస్తున్నామని పశ్చిమ గోదావరి జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి తెలిపారు. ఈ దిశగా ముందుకొచ్చే సంస్థలకు ప్రోత్సహించే చర్యలు తీసుకుంటున్నామన్నారు. కలెక్టర్ల సదస్సులో ఆమె తమ జిల్లా ప్రగతి గురించి వివరించారు. పశ్చి మ గోదావరి జిల్లాలో సాగునీటి కాలువల్లో గుర్రపుడెక్క ఆకు విపరీతంగా పెరుగుతుందని, ఇది సాగునీటి ప్రవాహానికి కూడా ఇబ్బందికరంగా ఉంటుందని, అయితే ఈ గుర్రపు డెక్క ఆకును ఎరువుగా మార్చే దాన్ని సద్వినియోగం చేసుకోవడం ద్వారా అటు గుర్రపు డెక్క ఆకు సమస్యను పరిష్కరించుకునే అవకాశాలపైన కూడా తాము పనిచేస్తున్నామని వివరించారు. రాబోయే ఆర్థిక సంవత్సరంలో జిల్లాలో తలసరి ఆదాయం రూ. 3.50లక్షలు సాధించాలన్నది తమ లక్ష్యమన్నారు. జిల్లాలో ఆక్వారంగంలో గణనీయమైన ప్రగతి సాధించాలని లక్ష్యంగా పెట్టుకున్నామన్నారు. ప్రస్తుతం జిల్లాలో చేపలు, రొయ్యల సాగు 1.33 లక్షల ఎకరాల నుంచి 1.50లక్షల ఎకరాలకు పెంచే దిశగా పనిచేస్తున్నామన్నారు. జిల్లాలో పశువైద్యశాలల భవనాలు చాలా వరకు శిథిలావస్థలో ఉన్నాయని వాటిని వెంటనే మరమ్మతులు చేయడం, కొత్తవి నిర్మించడానికి సహకారం కావాలని కోరారు.



## ఎండిన పంటలు అప్పుల ఊబిలో అన్నదాతలు

### ఆదుకునే వారి కోసం ఎదురుచూపులు



**సిరివెళ్ల పల్లె వెలుగు సిరివెళ్ల.** అన్నింటికీ అన్నదాత మోసపోయేదని నకిలీ విత్తనాల దగ్గర నుండి పండించిన పంట అమ్ముకునే వరకు అన్ని దానిల్లో అన్నదాతకు అన్యాయం జరుగుతుందని అన్నదాత ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఈరోజు సిరివెళ్ల మండల పరిధిలోని గోవింద పల్లె, కామినేని పల్లె, సిరివెళ్ల, వీరారెడ్డి పల్లె, కోటపాడు, వెంకటాపురం, ఎర్రగుంట్ల గ్రామానికి చెందిన రైతులు కేసి కెనాల్ నీటి కోసం ఎదురుచూస్తూ నీరు రాక ఎండిపోయిన పంటల వైపు చూస్తూ ఇక ఆత్మహత్యలే శరణ్యం అంటూ లబోదిబోమని మొత్తుకుంటున్నారు. ఆరుగాలం కష్టపడి పండించిన పంట ఇక 10 రోజుల్లో చేతికి వస్తాయి తెచ్చిన అప్పులు తీరుతాయని ఎదురు చూస్తున్న రైతులకు నాయకుల, అధికారుల వల్ల ఎండిపోయిన పంట వైపు చూడాల్సిన పరిస్థితి ఏర్పడింది. కేసీ కెనాల్ 16వ లాకు వద్ద అధికారుల సమక్షంలో ఆళ్లగడ్డ వైపు ఐదు రోజులు గోవింద పల్లె, సిరివెళ్ల, ఐదు రోజులు నీరు పారేలాగా రైతులు అధికారుల అందరూ కలిసి ఒక ఒప్పందాన్ని చేసుకోవడం జరిగింది. ఈరోజు సుమారు పది రోజుల నుండి ఆళ్లగడ్డ వైపు వెళు న్న ఆ నీటిని కట్టడి చేయలేక సిరివెళ్ల, గోవింద పల్లె వైపు నీటిని మళ్ళించకుండా అధికారులు సిరివెళ్ల, గోవింద పల్లె కామినేని పల్లె రైతులను మాయ మాటలతో మోసం చేయడం జరిగింది. ఇప్పటికైనా ఆళ్లగడ్డ వైపు వెళ్తున్న నీటిని ఆపి మాకు ఇవ్వకపోతే ఈ 16వ నాకు వద్దనే కుటుంబాల తో సహా ఆత్మహత్యలు చేసుకోవడం తప్పదని సిరివెళ్ల, గోవింద పల్లె, కామినేని పల్లె, కోటపాడు, వెంకటాపురం, ఎర్రగుంట్ల రైతులు పెద్ద ఎత్తున ఆందోళన చేయడం జరిగింది. ఇప్పటికైనా అధికారులు స్పందించి రేపటి లోగా నీరు అందించకపోతే అన్నదాతలు ఆత్మహత్యలు అధికారులు,నాయకులు అందరూ చూడాల్సిన పరిస్థితి ఏర్పడుతుందని రైతులు ఆవేదన వ్యక్తం చేశారు.



## రాష్ట్రీయ స్వయంసేవక్‌సంఘ్ సర్‌సంఘ్‌చాలక్ ( ఆర్. ఎస్. ఎస్. చీఫ్)

**శ్రీశైలం మార్చి 26 పల్లె వెలుగు** రాష్ట్రీయ స్వయంసేవక్‌సంఘ్ సర్‌సంఘ్‌చాలక్ ( ఆర్. ఎస్. ఎస్. చీఫ్) శ్రీ మోహన్ భగవత్‌గారు (26.03.2025) శ్రీస్వామిఅమ్మవార్లను దర్శించుకున్నారు. దర్శనానంతరం వీరికి అమ్మవారి ఆలయ ప్రాంగణంలోని ఆశీర్వచన మండపంలో వేదాశీర్వచనంతో శేషవస్త్రం, ప్రసాదాలు, శ్రీస్వామిఅమ్మవారి జ్ఞాపిక అందజేయబడ్డాయి.



## ఎమ్మిగనూరు నుండి కమ్మలదీన్నే వరకు డబుల్ లైన్ రోడ్డు వేయండి



**ఎమ్మిగనూరు పల్లె వెలుగు మార్చి 26** ఎమ్మిగనూరు లోనే ఆర్ అండ్ బి కార్యాలయంలో డీఈఈ (డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ )నాగరాజుకు ఆర్ ఏ వి ఎఫ్, డి ఎస్ వై ఏ విద్యార్థి సంఘాల ఆధ్వర్యంలో వినతి పత్రం ఇవ్వడం జరిగింది ఈ సందరరేగా విద్యార్థి సంఘం నాయకులు ఖాజా క ృష? వెంకటేశు మాట్లాడుతూ కూటమే ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత ప్రతి మారుమూల గ్రామానికి రోడ్డు వేస్తామని చెప్పి అడుగుకోగుంత మాదిరిగా తయారై ప్రయాణికులకు నరకప్రాయంగా తయారైన ఎమ్మిగనూరు నుండి కమ్మలదిన్నె గ్రామం వరకు డబుల్ లైన్ రోడ్ వేయాలని వారు కోరారు గత ప్రభుత్వం 22 కోట్లతో డబుల్ రోడ్డు మంజూరు చేస్తే కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత దాన్ని కుదిస్తూ కేవలం 6 కోట్లు వెచ్చించి సింగల్ లైన్ రోడ్డుకు ప్రతిపాదనలు వేయడం దారుణమని ఈ రోడ్డు నిత్యం ఎమ్మిగనూరుకు చదువుకొనుటకై వచ్చే విద్యార్థులతో రోజువారి కూలీలతో మరియు రోజు డ్యూటీ కి వెళ్లే వివిధ శాఖల ప్రభుత్వ ఉద్యోగులతో రైతులతో రద్దీగా తయారైందని అన్నారు అటుగా ప్రముఖ పుణ్యక్షేత్రం ఉరుకుంద ఈరన్న స్వామికి వెళ్లే భక్తులకు సైతం నరకయాతన తప్పడం లేదని వారు ఆవేదన వ్యక్తం చేశారు కూటమి నాయకులు ప్రభుత్వ అధికారులు స్పందించి ఈ రోడ్డును డబుల్ లైన్ రోడ్డుగా మంజూరు చేయించి వేయాలని వారు కోరారు

## తెలుగు గంగా కేసీ కెనాల్ అధికారులతో ఎమ్మెల్యే భూమా అఖిలప్రియ సమావేశం



**ఆళ్లగడ్డ ప్రతినిధి మార్చి 26 పల్లె వెలుగు** ఎమ్మెల్యే భూమా అఖిలప్రియ బుధవారం నంద్యాలలోని తెలుగు గంగ ఆఫీస్ లో కేసీ కెనాల్ అధికారులు తెలుగు గంగ అధికారులతో ఆళ్లగడ్డ తాలూకా రైతులకు సాగునీరు కోసం సమావేశంలో పాల్గొన్నారు. ఆళ్లగడ్డ నియోజకవర్గ రైతులను అధికారులతో మాట్లాడించి చివరి ఆయకట్టు వరకు నీరు అందించాలని ఎమ్మెల్యే భూమా అఖిలప్రియ తెలిపారు తాను అధికారంలో ఉన్న లేకున్నా కూడా రైతుల కోసం అధికారులతో మాట్లాడి మీరు అందేలాగా చూస్తానని నాకు రైతులందరూ ఒకటేనని రైతుల కోసం అసెంబ్లీలో కూడా నీటి ప్రస్తావన మాట్లాడడం జరిగిందన్నారు సంబంధిత మంత్రులతో మాట్లాడి ఆళ్లగడ్డ రైతులకు చివరి ఆయకట్టు వరకు సాగునీరు అందేలాగా చూస్తానని ఎమ్మెల్యే భూమా అఖిలప్రియ తెలిపారు. రాబోయే రోజుల్లో నీటి కొరత ఎక్కువగా ఉండడం వలన రైతులకు అధికారులకు మధ్య సమీక్ష సమావేశం ఏర్పాటు చేసి ఏ సమయంలో ఏ పంటలు వేయాలి ప్రజలకు నీరు ఎప్పుడు అందుతుందని తెలుసుకొని సంబంధిత పంటలు వేసే లాగా అధికారులు రైతులు ఎవరు ఇబ్బందులు పడకుండా చూసుకుంటానని హామీ ఇచ్చిన ఎమ్మెల్యే భూమా అఖిలప్రియ ముందు తరాల వారికి ఇబ్బందులేకుండా ఒక ప్రత్యా న్యాయం ఏర్పాటు చేసి ఏ కాలంలో ఏ పంటలు వేయాలి ఎప్పుడు నీరు అందుబాటులో ఉంటుంది అనే ఒక షెడ్యూల్ ని ఏర్పాటు చేసి రాబోయే తరాలు ఇబ్బంది పడకుండా చూసుకుంటానని తెలిపిన ఎమ్మెల్యే భూమా అఖిలప్రియ. గండ్లెర్ రిజర్వాయర్ కు సంబందిచి సంబంధిత మంత్రులతో కూడా మాట్లాడడం జరిగింది 100 కోట్ల రూపాయలతో ప్రాజెక్టును త్వరలోనే ప్రారంభిపచేస్తారని ఎమ్మెల్యే భూమా అఖిలప్రియ తెలిపారు ఈ సమావేశంలో అధికారులు రైతులు అభిమానులు కార్యకర్తలు పాల్గొన్నారు

## వ్యాధి నిరోధక శక్తిని పెంచుతాయని రైతులకు అవగాహన సదస్సు



**కోసిగి పల్లె వెలుగు మార్చి 26** పంట సాగులో రసాయనిక ఎరువులు ఆధికంగా వాడడం వల్ల ఆహార ఉత్పత్తులు విషతుల్యం ఆవుతున్నాయి. రసాయన ఎరువులు వాడకం వల్ల క్రమక్రమంగా భూమిలో భూసారం తగ్గిపోయి, పంట దిగుబడులు తగ్గిపోతాయి. మానవ జంతువాళికి ముప్పును కల్పిస్తాయి. పర్యావరణ కలుష్యాన్ని పెంచుతాయనీ "వినూత్న ఆగ్రో టెక్ ఎల్.ఎల్.పి" మార్కెట్ డెవలప్ మెంట్ ఆఫీసర్ కె. కిరణ్ కుమార్ పెర్కొన్నాడు. కర్నూల్ జిల్లా కోసిగి, మండలంలో దొడ్డి బెళగల్,గ్రామాలలో ఆయన " రైతు అవగాహన సదస్సు" ఏర్పాటు చేసి రైతులకు సేంద్రీయ ఎరువులు, జీవన ఎరువులు సేంద్రీయ వాడడం వల్ల పెట్టుబడులను తగ్గించుకోవచ్చు అన్నారు. అధిక దిగుబడులను సాధించ వచ్చు అన్నారు . "వినూత్న ఆగ్రో టెక్ ఎల్.ఎల్.పి" వారు ధన్వి , వాల్ యు ప్యాక్, టిల్లరింగ్ బోస్టర్, సాయిల్ రిసువేటర్, లను పంటకు వాడి భూమిలోని మిత్ర పురుగులు అయినటువంటి సూక్ష్మజీవులను అభివ ృద్ధి చేసి మొక్కలకు కావాలసిన పోషకాలను అందించి మొక్కలలో వ్యాధి నిరోధక శక్తిని పెంచుతాయని రైతులకు తెలిపారు. "వినూత్న ఆగ్రో టెక్ఎల్.ఎల్.పి." సంస్థ గత 2 సం?రాలుగా సేంద్రీయ, జీవన ఎరువులను అందిస్తూన్నారు. పలు గ్రామాల్లో సేంద్రీయ జీవన ఎరువులపై "రైతు అవగాహన సదస్సు " నిర్వహిస్తున్నారు. ఈ కార్యక్రమంలో కంపెనీ ప్రతినిధులు అయిన జిఎం శ్రీనివాస్ రెడ్డి,ఏ ఎస్ ఎం లింగన్న, ఫీల్డ్ స్టాఫ్ నాగేష్ గ్రామ పెద్దలు మరియు రైతులు పాల్గొన్నారు.

## కార్మిక హక్కుల సాధనకై ఉద్యమిద్దాం

### ఎస్.మునేప్ప ఏఐటీయూసీ జిల్లా కార్యదర్శి




**ఎమ్మిగనూరు పల్లె వెలుగు మార్చి 26** కార్మిక హక్కుల సాధన కోసం కార్మికుల ఉద్యమించాలని,కేంద్ర ప్రభుత్వం కార్మిక వ్యతిరేకంగా తెచ్చిన నాలుగు లేబర్ కోడ్ లను రద్దు చేయాలని ఏఐటీయూసీ జిల్లా కార్యదర్శి ఎస్ మునెప్ప తెలిపారు. అనంతరం ఎమ్మిగనూర్ సిపిఐ కార్యాలయం లెనిన్ భవనందు ఏఐటీయూసీ కార్మిక సంఘాల అధ్యక్ష కార్యదర్శుల సమావేశం ఏర్పాటు చేయడం జరిగింది. ఈ సమావేశానికి ఏఐటీయూసీ పట్టణ అధ్యక్షులు నరసింహారెడ్డి అధ్యక్షతన జరిగింది. ఈ సందరరేగా ఏఐటీయూసీ జిల్లా కార్యదర్శి ఎస్ మునెప్ప మాట్లాడుతూ మే డే కు చరిత్రలో ఎంతో ప్రాధన్యత ఉంది,వేలాది మంది అమెరికా కార్మికులు 1886 మే 1న చికాగో నగరంలో హే మార్కెట్ వద్ద పనిగంటలు తగ్గించాలని పని భద్రత కావాలని డిమాండ్ చేస్తు అమెరికా పెట్టుబడి దారి ప్రభుత్వాన్నికి వ్యతిరేకంగా పెద్ద ఎత్తున పోరాటాలు నిర్వహించి, ఆ పోరాటంలో అనేకమంది కార్మికుల ప్రాణ త్యాగాల ద్వారా సాధించుకోవడం జరిగిందని వారు గుర్తు చేశారు. నేడు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు కార్మిక హక్కుల హరిస్తూ పరిపాలన కొనసాగిస్తున్నారని, ముఖ్యంగా విశాఖ ఉక్కు పరిశ్రమను ప్రైవేటుపరం చేయడాన్ని తక్షణమే విరమించాలి, ప్రభుత్వ రంగాల సంస్థ బ్యాంక్ ఎల్ఐసి, బిఎస్ఎన్ఎల్, రైల్వే మార్గం పోస్టల్ డిపార్ట్మెంట్ తదితర ప్రభుత్వ రంగాల్లో సంస్థలను ప్రైవేటుపరం చేయడం ఆపాలి హమలీ ఆటో కార్మికుల ప్రభుత్వ ప్రత్యేక సంక్షేమ బోర్డు ఏర్పాటు చేసి వారికి నెలకు 3000 పింఛన్ ఇవ్వాలి. భవన నిర్మాణం సంక్షేమ చట్టాన్ని పునరుద్దరించాలి ఇసుక ఉచితంగా సరఫరా చేయాలి ప్రభుత్వ రంగాల్లో పనిచేస్తున్న ప్రతి కార్మికునికి ప్రతినెల ఒకటో తేదీ జీతాలు చెల్లించాలి పాత పింఛన్ విధానాన్ని పునరుద్దరించాలి మున్సిపల్ పరిధిలో పనిచేసిన చనిపోయిన కార్మికులు కుటుంబాల్లో ఒకరికి ఉద్యోగం ఇచ్చి ఆదుకోవాలి విద్యుత్ మీటర్ రిడర్స్ కు ఉద్యోగ భద్రత కల్పించాలి కనీస వేతనాలు అమలు చేయాలి ఈ సమావేశంలో ఏఐటీయూసీ తాలూకా అధ్యక్ష కార్యదర్శులు వీరేష్, తిమ్మగురుడు పట్టణ కార్యదర్శి విజేంద్ర, సుంకన్న, శివక ృష?, వీరాంజనేయులు, కాజా, వీరేష్,వీరేంద్ర,ఈరన్న, నర్సింలు, రాజా, శేఖర్, ఆనంద్, పాల్గొన్నారు

## టిడిపి కార్యకర్త రమేష్ ను పరామర్శించిన ఎమ్మెల్యే భూమా అఖిలప్రియ

**ఆళ్లగడ్డ ప్రతినిధి మార్చి 26 పల్లె వెలుగు** దొర్నిపాడు మండలం గుండుపాపల గ్రామానికి చెందిన టీడీపీ కార్యకర్త రమేష్ పై వైసిపి కార్యకర్తలు నిన్న రాత్రి గొడ్డలితో దాడి చేయడం జరిగింది. విషయం తెలుసుకున్న ఎమ్మెల్యే భూమా అఖిలప్రియ నంద్యాల పట్టణంలోని ప్రభుత్వ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న రమేష్ ను వారి కుటుంబ సభ్యులను పరామర్శించడం జరిగింది. అనంతరం కుటుంబ సభ్యులతో మాట్లాడుతూ దాడికి పాల్పడిన వారిపై కేసు నమోదు చేసి కఠిన చర్యలు తీసుకుంటారని ఎమ్మెల్యే భూమా అఖిలప్రియ కుటుంబ సభ్యులకు భరోసా ఇచ్చారు.



## టిడిపి మాజీ కౌన్సిలర్ శివశంకర్ యాదవును పరామర్శించిన ఎమ్మెల్యే భూమా అఖిలప్రియ



**ఆళ్లగడ్డ మార్చి 26 పల్లె వెలుగు** నంద్యాల పట్టణం నూనెపల్లె కి చెందిన భూమా కుటుంబ అభిమాని టీడీపీ మాజీ కౌన్సిలర్ శివ శంకర్ యాదవ్ నిన్నటి సాయంత్రం బైక్ యాక్సిడెంట్ లో కిందపడి గాయలు అయ్యాయి అన్న విషయం తెలుసుకున్న ఎమ్మెల్యే భూమా అఖిలప్రియ నూనెపల్లె లోని వారి నివాసానికి వెళ్లి పరామర్శించడం జరిగింది...

టిడిపి ప్రభుత్వం భూమా కుటుంబం ఎల్లవేళలా మీకు అండగా ఉంటుందని ఎమ్మెల్యే భూమా అఖిలప్రియ తెలిపారు

# మత సంప్రదాయాలను గౌరవిస్తూ.. పండుగలను జరుపుకోవాలి..!!

## జిల్లా శాంతి కమిటీ సమావేశంలో జేసీ అదితి సింగ్

**కడప, చీఫ్ బ్యూరో మార్చి 26 పల్లె వెలుగు** మత సంప్రదాయాలను గౌరవిస్తూ.. శాంతియుత, ఆహ్లాదకర వాతావరణంలో.. భక్తి భావంతో రంజాన్, ఉగాది, శ్రీరామనవమి పండుగలను నిర్వహించుకునేలా.. జిల్లా శాంతి కమిటీ సభ్యులు సమన్వయ సహకారాలు అందించాలని జేసీ అదితి సింగ్ తెలిపారు. జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు... జిల్లాలో రంజాన్, ఉగాది, శ్రీరామనవమి పండుగల నిర్వహణపై జేసీ అదితి సింగ్ అధ్యక్షతన బుధవారం కలెక్టరేట్ లోని పిజిఆర్ఎస్ హాల్ లో శాంతి కమిటీ సమావేశం జరిగింది. ఈ సమావేశానికి జిల్లా రెవెన్యూ అధికారి విశ్వేశ్వర నాయుడు, కడప మున్సిపల్ కమీషనర్ మనోజ్ రెడ్డి, కడప, పులివెందుల ఆర్డీవోలు జాన్ ఇర్విన్, చిన్నయ్య హాజరయ్యారు. ఈ సందరరేగా జేసీ మాట్లాడుతూ... శాంతియుత ఆనంద వాతావరణంలో, ఒకరి మతాచారాలను మరొకరు గౌరవించుకుంటూ భక్తి శ్రద్ధలతో రంజాన్, ఉగాది, శ్రీరామ నవమి వేడుకలను నిర్వహించుకుకోవాలని.. శాంతి కమిటీ సంఘం సభ్యులను ఆదేశించారు. అందు కోసం... అన్ని శాఖలు సమన్వయంతో పనిచేసి పండుగ ఏర్పాట్లు, ఉత్సవాలు సజావుగా జరిగేలా ఏర్పాట్లను చేయాలని అధికారులను ఆదేశించారు. మత సామరస్యానికి ప్రతీకగా.. అన్నిలిపత్రికా ప్రకటన...

**మత సంప్రదాయాలను గౌరవిస్తూ.. పండుగలను జరుపుకోవాలి..!!** జిల్లా శాంతి కమిటీ సమావేశంలో జేసీ అదితి సింగ్మత సంప్రదాయాలను గౌరవిస్తూ.. శాంతియుత, ఆహ్లాదకర వాతావరణంలో.. భక్తి భావంతో రంజాన్, ఉగాది, శ్రీరామనవమి పండుగలను నిర్వహించుకునేలా.. జిల్లా శాంతి కమిటీ సభ్యులు సమన్వయ సహకారాలు అందించాలని జేసీ అదితి సింగ్ తెలిపారు. జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు... జిల్లాలో రంజాన్, ఉగాది, శ్రీరామనవమి పండుగల నిర్వహణపై జేసీ అదితి సింగ్ అధ్యక్షతన బుధవారం కలెక్టరేట్ లోని పిజిఆర్ఎస్ హాల్ లో శాంతి కమిటీ సమావేశం జరిగింది. ఈ సమావేశానికి జిల్లా రెవెన్యూ అధికారి విశ్వేశ్వర నాయుడు, కడప మున్సిపల్ కమీషనర్ మనోజ్ రెడ్డి, కడప, పులివెందుల ఆర్డీవోలు జాన్ ఇర్విన్, చిన్నయ్య హాజరయ్యారు. ఈ సందరరేగా జేసీ మాట్లాడుతూ... శాంతియుత ఆనంద వాతావరణంలో, ఒకరి మతాచారాలను మరొకరు గౌరవించుకుంటూ భక్తి శ్రద్ధలతో రంజాన్, ఉగాది, శ్రీరామ నవమి వేడుకలను నిర్వహించుకుకోవాలని.. శాంతి కమిటీ సంఘం సభ్యులను ఆదేశించారు. అందు కోసం... అన్ని శాఖలు సమన్వయంతో పనిచేసి పండుగ ఏర్పాట్లు, ఉత్సవాలు సజావుగా జరిగేలా ఏర్పాట్లను చేయాలని అధికారులను ఆదేశించారు. మత సామరస్యానికి ప్రతీకగా.. అన్ని మతాల ప్రజల సహకారంతో.. మజీద్ లు, ఈద్గాలు, దేవాలయాల వద్ద ఎలాంటి పొరపాట్లకు ఆస్కారం లేకుండా ప్రార్థనలు, పూజలు జరిగేలా చూడాలన్నారు. పండుగ వేడుకల సమయంలో ఆలయాలు, మజీద్ ల అన్ని రకాల భద్రతా ఏర్పాట్లను చేపట్టాలని సంబంధిత అధికారులను జేసీ ఆదేశించారు. ఎక్కడైనా ఏవైనా సమస్యలు ఎదురైతే.. వెంటనే అధికారులకు, పోలీసు సిబ్బందికి సమాచారమివ్వలన్నారు. అనవసరమైన విషయాలను అత్యుత్సాహంతో.. సోషల్ మీడియాలలో పోస్టు చేయడం వంటి చర్యలను అరికట్టేలా శాంతి కమిటీ సభ్యులు చర్యలు తీసుకోవాలన్నారు. ఈ విషయంలో పోలీసు శాఖ అప్రమత్తంగా వుండాలన్నారు. పోలీస్ శాఖ ఇచ్చే సూచనలను తప్పక పాటించాలన్నారు. రంజాన్, ఉగాది, శ్రీరామనవమి పండుగ వేడుకలను ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా భక్తి భావంతో జరుపుకునేందుకు అందరూ సమన్వయంతో ముందుకు సాగాలన్నారు. అన్ని వర్గాల ప్రజలకు, శాంతిభద్రతలకు, మతసామరస్యానికి ఇబ్బంది కలగకుండా ప్రార్థనలు, పూజలు నిర్వహించాలన్నారు. ప్రభుత్వం ఇచ్చిన నియమ నిబంధనలను శాంతి కమిటీ సభ్యులు ఖచ్చితంగా పాటించేలా చర్యలు తీసుకోవాలని కోరారు. పండుగ దినాల్లో నిరంతర నీటి సరఫరా, విద్యుత్ సరఫరా ఉండేలా చర్యలు చేపట్టాలని సంబందిత స?ల అధికారులకు సూచించారు. ఈ సందరరేగా శాంతి భద్రతల ఏర్పాట్లపై.. పలువురు శాంతి కమిటీ సంబుల అభిప్రాయాలను జేసీ స్వీకరించారు. సమావేశంలో శాంతి కమిటీ సభ్యులు,



పోలీసు శాఖ, వివిధ శాఖల అధికారులు, మైనారిటీ దేవాదాయ శాఖ అధికారులు, పలువురు అలయ అర్చకులు, మౌజమ్ లు తదితరులు పాల్గొన్నారు. మతాల ప్రజల సహకారంతో.. మజీద్ లు, ఈద్గాలు, దేవాలయాల వద్ద ఎలాంటి పొరపాట్లకు ఆస్కారం లేకుండా ప్రార్థనలు, పూజలు జరిగేలా చూడాలన్నారు. పండుగ వేడుకల సమయంలో ఆలయాలు, మజీద్ ల అన్ని రకాల భద్రతా ఏర్పాట్లను చేపట్టాలని సంబంధిత అధికారులను జేసీ ఆదేశించారు. ఎక్కడైనా ఏవైనా సమస్యలు ఎదురైతే.. వెంటనే అధికారులకు, పోలీసు సిబ్బందికి సమాచారమివ్వలన్నారు. అనవసరమైన విషయాలను అత్యుత్సాహంతో.. సోషల్ మీడియాలలో పోస్టు చేయడం వంటి చర్యలను అరికట్టేలా శాంతి కమిటీ సభ్యులు చర్యలు తీసుకోవాలన్నారు. ఈ విషయంలో పోలీసు శాఖ అప్రమత్తంగా వుండాలన్నారు. పోలీస్ శాఖ ఇచ్చే సూచనలను తప్పక పాటించాలన్నారు. రంజాన్, ఉగాది, శ్రీరామనవమి పండుగ వేడుకలను ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా భక్తి భావంతో జరుపుకునేందుకు అందరూ సమన్వయంతో ముందుకు సాగాలన్నారు. అన్ని వర్గాల ప్రజలకు, శాంతిభద్రతలకు, మతసామరస్యానికి ఇబ్బంది కలగకుండా ప్రార్థనలు, పూజలు నిర్వహించాలన్నారు. ప్రభుత్వం ఇచ్చిన నియమ నిబంధనలను శాంతి కమిటీ సభ్యులు ఖచ్చితంగా పాటించేలా చర్యలు తీసుకోవాలని కోరారు. పండుగ దినాల్లో నిరంతర నీటి సరఫరా, విద్యుత్ సరఫరా ఉండేలా చర్యలు చేపట్టాలని సంబందిత స?ల అధికారులకు సూచించారు. ఈ సందరరేగా శాంతి భద్రతల ఏర్పాట్లపై.. పలువురు శాంతి కమిటీ సంబుల అభిప్రాయాలను జేసీ స్వీకరించారు.

## ఎమ్మెల్యే అఖిలప్రియ తీరుపై భూమా కిషోర్ రెడ్డి విమర్శలు..



**ఆళ్లగడ్డ ప్రతినిధిమార్చి 26పల్లె వెలుగు** ఆళ్లగడ్డ పట్టణంలోని వైసిపి నాయకుడు భూమా కిషోర్ రెడ్డి నివాసంలో ఆయన బుధవారం సాయంత్రం మీడియా సమావేశంలో మాట్లాడుతూ నియోజకవర్గం లో కేసీ కెనాల్ కింద పంట సాగు చేస్తున్న రైతులకు మరణమే శరణ్యం అన్నట్టుగా తమ జీవితాలు మారాయని రైతులు వాపోతున్నారని ఆయన తెలిపారు. నియోజకవర్గంలోని సిరివెళ్ల,గోవింద పల్లె, రైతులు తమ పంటలకు కేసీ కెనాల్ నీళ్లు వదలాలని లేదంటే పంటలు ఎండిపోతాయని ప్రజలు వాపోతున్నారని అన్నారు. అంతేకాకుండా ఆళ్లగడ్డలో చికెన్ సెంటర్ లపై పడ్డారని ఒక కేజీకి పది రూపాయలు చొప్పున కమిషన్ కావాలని యజమానులపై బెదిరింపులు ఇవ్వకపోతే ఆ షాపులను మూత పెట్టించడం ఇలాంటి చర్యలకు పాల్పడడం గత కాలంలో ఎప్పుడూ చూడలేదని భూమా కిషోర్ రెడ్డి ఆశ్చర్యం వ్యక్తం చేశాడు. నియోజకవర్గ ప్రజల అభివృద్ధిని పట్టించుకోకుండా ఎప్పుడు శిల్పా వెంచర్ గురించి, షాపులపై కమిషన్లో గురించి దృష్టి పెట్టడం ఆళ్లగడ్డ ప్రజలను కలవరపెడుతుందని ఆయన అన్నారు గత కాలంలో భూమా కుటుంబ రాజకీయం, గంగుల కుటుంబంకు రాజకీయం చూసాం కానీ ఈ విధమైన అరాచక పాలన ఎన్నడూ చూడలేదని వైసిపి నాయకుడు భూమా కిషోర్ రెడ్డి మండిపడ్డాడు

## వాయిదా పడ్డ కాటేపల్లి పంచాయతీ సాదారణ సమావేశం.

**ఉదయగిరి మార్చి 26 పల్లె వెలుగు:** శ్రీ పొట్టి శ్రీరాములు నెల్లూరు జిల్లా వింజమూరు మండలం కాటేపల్లి పంచాయతీ సాధారణ సమావేశం కోర్ లేక వాయిదా పడింది . 12 మంది వార్డు సభ్యులు వుండగా నలుగురు మాత్రమే హాజరు అయ్యారు. పంచాయతీ కార్యదర్శి నీ సంప్రదించగా సర్పంచ్ అంగీకారంతో పలు అంశాలపై చర్చించాలని మరియు బీసీ కాలనిలో జడ్పీ నిధులతో వాటర్ ప్లాంట్ తీర్మానం , పారిశుధ్య కార్మికుల జీతభత్యాలు మొదలగునవి ప్రధాన అజెండా అని తెలిపారు

## రేపు శివాలయంలో శివ పార్వతుల కళ్యాణం

**ప్రొద్దుటూరు పల్లె వెలుగు ప్రతినిధి మార్చి 26** ప్రొద్దుటూరు పట్టణంలోని అగస్త్యేశ్వర ఆలయంలో 28వ తేది శుక్రవారం నాడు మాస శివరాత్రి కనుక ఉదయం 6 గంటలకు రుద్రహెూమము, సాయంత్రం 5 గంటలకు శివ పార్వతుల కల్యాణము జరుగుతుందని ఆలయ ఈ.ఒ కే.రామచంద్రాచార్యులు, ఆలయ చైర్మన్ కొత్త మిద్దె రఘురామిరెడ్డి లు ఒక ప్రకటనలో పేర్కొన్నారు. కనుక ఆసక్తి ఉన్న భక్తులు ఈ హెూమములు చేయించుకొని స్వామి అమ్మవార్ల అనుగ్రహం పొంధాలని, ఈ హెూమములు చేయించుకోవాలి అనుకున్నవారు ముందుగా ఆలయ కార్యాలయంలో రుసుము చెల్లించి పేరు నమోదు చేసుకోవాలని తెలిపారు.

## సిఐ సార్ బదిలీని ఆపండి : దళిత సంఘాలు



**బి కే ఎస్ అనంతపురం జిల్లా మార్చ్ 26 పల్లె వెలుగు** సిఐ కరుణాకర్ సార్ చాలా మంచివాడు, నిజాయితీపరుడు. అ లాంటి మంచి వారిని ఎందుకు వీ.ఆర్. పంపించారో మాకు అర్థం కావడం లేదు. అధికార పక్షం ఎలా చెప్తే అలా వింటారా మీరు? ఇక విషయానికి వస్తే బుక్కరాయసముద్రం సీ ఐ కరుణాకర్ బదిలీని వెంటనే ఆపాలని అనంతపురం లోని అంబేత్కర్ విగ్రహం ముందు దళిత సంఘాల నాయకులు నిరసన తెలిపారు. నిజాయితీగా పనిచేస్తున్న దళిత అధికారిని అన్యాయంగా వీ.ఆర్.కు పంపించడం చాలా దుర్మార్గం అని, వెంటనే బదిలీ ఆపి పోస్టింగ్ ఇవ్వాలని డిమాండ్ చేశారు. అలా జరగక పోతే భారీ ఎత్తున ఆందోళన చేస్తామని మాస్ వార్నింగ్ ఇచ్చారు.

## కేటీఆర్ సేన కేసముద్రం పట్టణ అధ్యక్షుడుగా సిరికొండ శ్రీకాంత్ ముదిరాజ్ నియామకం.



**కేసముద్రం, మార్చి 26 పల్లె వెలుగు:** కేటీఆర్ సేన కేసముద్రం పట్టణ అధ్యక్షుడుగా మున్సిపాలిటీ పరిధిలోని ధన్నసరి గ్రామానికి చెందిన సిరికొండ శ్రీకాంత్ ముదిరాజ్ కేటీఆర్ సేన మహబూబాబాద్ జిల్లా అధ్యక్షులు వాంకుడొత్ తరుణ్ నాయక్ నియమించారు. ఈ సందరరేగా కేటీఆర్ సేన మహబూబాబాద్ జిల్లా అధ్యక్షులు వాంకుడొత్ తరుణ్ నాయక్ మాట్లాడుతూ కేటీఆర్ సేన రాష్ట్ర అధ్యక్షుడు మెంగని మనోహర్ ఆదేశాలతో పట్టణ అధ్యక్షుడుగా శ్రీకాంత్ ను నియమించినట్లు తెలిపారు. రాష్ట్రంలో కాంగ్రెస్ సర్కారు పూర్తిగా విఫలమైందని, తెలంగాణ రాష్ట్రం మాజీ ముఖ్య మంత్రి కెసిఆర్ నాయకత్వంలోనే పచ్చని మాగాణంగా ఉండేదని, కానీ ప్రస్తుతం రేవంత్ రెడ్డి పాలనలో ఎడారిలా మారిందని విమర్శించారు. ప్రభుత్వ వైఫల్యాలను ప్రజలకు వివరిస్తూ, పార్టీ అభివృద్ధికి కృషి చేయాలని సూచించారు. తనపై నమ్మకంతో కేటీఆర్ సేన పట్టణ అధ్యక్షుడుగా అవకాశం కల్పించిన మహబూబాబాద్ మాజీ ఎమ్మెల్యే శంకర్ నాయక్, రాష్ట్ర అధ్యక్షులు మెంగని మనోహర్, మాజీ జడ్పీటీసీ రావుల శ్రీనాథ్ రెడ్డి, మాజీ ఎంపీపీ ఓలం చంద్రమోహన్, మాజీ మార్కెట్ చైర్మన్ నీలం సుహాసిని దుర్గేష్ ముదిరాజ్, సింగిల్ విండో డైరెక్టర్ కొండ్రెడ్డి రవీందర్ రెడ్డి, మాజీ మార్కెట్ డైరెక్టర్ హరీష్ నాయక్, మండల అధ్యక్షులు నజీర్ అహ్మద్, ప్రధాన కార్యదర్శి కముటం శ్రీనివాస్, పట్టణ అధ్యక్షులు వీరు నాయక్, కేటీఆర్ సేన జిల్లా అధ్యక్షులు తరుణ్ నాయక్, పోలేపాక రాజు, నవీన్ యాదవ్, రాకేష్ రెడ్డి లకు కేటీఆర్ సేన నూతన పట్టణ అధ్యక్షుడు సిరికొండ శ్రీకాంత్ కృతజ్ఞతలు తెలుపుతూ కేసముద్రం పట్టణ వ్యాప్తంగా కేటీఆర్ సేనను బలోపేతం చేస్తానన్నారు.

## మంచినీరు టెంట్లు వేయాలని చెబుతున్న ఆయా మండల అధికారులు కూలీలపై నిర్లక్ష్యం...

### రాయలసీమ స్టూడెంట్స్ ఆర్గనైజేషన్ ఆర్ఎస్ఓ డిమాండ్...



**ప్రొద్దుటూరు పల్లె వెలుగుప్రతినిధి మార్చి 26** స్థానిక కడప నగరంలోని కలెక్టర్ కార్యాలయంలోని నీటి యాజమాన్య సంస్థ కార్యాలయంలోని పథక సంచాలకులు ఆదిశేషా రెడ్డి గారికి రాయలసీమ స్టూడెంట్స్ ఆర్గనైజేషన్ ఆధ్వర్యంలో వినతిపత్రం అందజేశారు, ఈ సందరరేగా రాయలసీమ స్టూడెంట్స్ ఆర్గనైజేషన్ రాష్ట్ర అధ్యక్షులు జగన్ మాట్లాడుతూ, కడప జిల్లా వ్యాప్తంగా పేద బడుగు బలహీన వర్గాల వారు ఉపాధి హామీ పథకం ద్వారా ప్రతిరోజు పనులకు వెళ్తున్న ప్రజలకు ఎండ తీవ్రత ఎక్కువగా ఉండటం వల్ల వారికి సంబంధించిన త్రాగునీరు టెంట్లు ఫస్ట్ ఎయిడ్ బాక్స్ ఏర్పాటు చేయాలని అధికారులు చెబుతున్న ఆయా సంబంధిత మండల అధికారులు పట్టించుకోవడంలో నిర్లక్ష్యం వహిస్తూ ప్రజల ప్రాణాలతో చెలగాటం ఆడుతున్నారని వారు ఆవేదన వ్యక్తం చేశారు, తక్షణమే పైన తెలిపిన విధంగా కూలీలకు కనీస మౌలిక వసతులు కల్పించే విధంగా ఫీల్డ్ అసిస్టెంట్లు చర్యలు తీసుకోవాలని ఈ సందరరేగా తెలియజేస్తున్నాం

## హెూటళ్లపై మరియు డబలా పై పోలీసుల ఆకస్మిక దాడులు!



**అనంతపురం అర్బన్ మార్చ్ 26 (క్రైమ్ న్యూస్ ) పల్లె వెలుగు** అనంతపురం పట్టణ పరిసర ప్రాంతాలలోని హెూటల్ లో డాబాలలో అక్రమంగా మద్యం వినియోగించకుండా పోలీసులు దాడులు నిర్వహించారు. హెూటలలో డాబాలలో విక్రయించడము వినియోగించడం, రెండు తప్పే. అలా జరగకుండా ఉండడానికి, జిల్లా ఎస్పీ జగదీష్ ఆదేశాల మేరకు పోలీసులు ఆయా ప్రాంతాల్లో లోని హెూటల్లో డాబాలలో ఆకస్మిక తనిఖీలు జరిపినట్లుతెలిపారు. ఇందులో ఒకటవ రెండవ మూడవ నాలుగవ పట్టణ పోలీసులు ఈ దాడులు పాల్గొన్నారు.

## ఆవుల వెంకన్న కుటుంబానికి ఆర్థిక సహాయం అందించిన ము.కా.స.నేతలు.



**కేసముద్రం, మార్చి 26( పల్లె వెలుగు:** ఇనుగుర్తి మండల మున్నూరుకాపు సంక్షేమ సంఘం సభ్యులు, ఇనుగుర్తి గ్రామ మున్నూరుకాపు సంఘం ప్రధాన కార్యదర్శి ఆవుల వెంకన్న ఇటీవల మృతి చెందగా, ఆయన కుటుంబానికి ఇనుగుర్తి మండల సంక్షేమ సంఘం తరపున బుధవారం రూ.5 వేల ఆర్థిక సహాయం అందించారు. వెంకన్నకు నివాలులర్పించి, వారి కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలిపారు. ఈ కార్యక్రమంలో ఇనుగుర్తి మండల సంక్షేమ సంఘం అధ్యక్షులు పింగిళి శ్రీను, ప్రధాన కార్యదర్శి మామిడి శోభన్, కోశాధికారి ఆది చందు, ఇనుగుర్తి మున్నూరుకాపు సంఘం అధ్యక్షులు కొణతం నరేందర్, అయ్యగారిపల్లి మున్నూరుకాపు సంఘం అధ్యక్షులు మలిశెట్టి రవి, యూత్ అధ్యక్షులు బండి ప్రవీణ్, కావటి రవి, జడల సాయిలు, తోట సారయ్య, చాపల మల్లేష్, శ్రీరామ్ చందర్, మట్టపల్లి అశోక్, నరెడ్ల బిక్షపతి, ఆవుల ఉప్పలయ్య, సోషల్ మీడియా కన్వీనర్ సుంకరి శివ తదితరులు పాల్గొన్నారు.

## పాత బస్టాండ్ అంబేద్కర్ విగ్రహం వద్ద ప్రవీణ్ పగిటాల మృతిపై న్యాయ విచారణ జరపాలి



**ప్రొద్దుటూరు పల్లె వెలుగు ప్రతినిధి మార్చి 26** రాష్ట్ర మాలమహానాడు ఆధ్వర్యంలో వైయస్సార్ కడప డిస్టిక్ ప్రొద్దుటూరు పట్టణంలోని పాత బస్టాండ్ అంబేద్కర్ విగ్రహం వద్ద ప్రవీణ్ పగిటాల మృతిపై న్యాయవిచారణ జరపాలని ఆయన ఆత్మకు శాంతి కలగాలని ఆ కుటుంబానికి అండగా రాష్ట్ర మాల మహానాడు దళిత ప్రజా సంఘాలు పాస్టర్స్ యూనియన్ సభ్యులు కలిసి కొవ్వొత్తుల తో ఘనంగా నివాళులు అర్పించడమైనది ఈ కార్యక్రమంలో రాష్ట్ర మాల మహానాడు నేషనల్ ప్రెసిడెంట్ రామోజీ ఇమ్మానియేల్ సుద్దపల్లి మురళి ప్రసాద్ మేకల ఓబులేసు ఉల్లి కిరణ్ కుమార్ సుద్దపల్లి అరుణ్ కుమార్ ప్రణయ్ సి కె కుమార్ పాస్టర్లు డేవిడ్ బండి డానియల్ సాత్రి లక్ష్మయ్య పందిటి మోహన్ స్నూకర్ భాస్కర్ గుడుంబా చెరువు సంపత్ కుమార్ ఇంకా నాయకులు పాస్టర్లు పాల్గొనడం జరిగింది హత్య పై పూర్తి విచారం జరిపి నిందితులపై వెంటనే కఠినమైన చర్యలు తీసుకొని మళ్లీ ఇలాంటివి పునరావృతం కాకుండా ప్రభుత్వం కఠినమైన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తూ ఏకగ్రీవ తీర్మానం చేయడం జరిగినది. జై భీమ్ జై రాష్ట్ర మాల మహానాడు




## లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో పలు సేవా కార్యక్రమాల నిర్వహణ.




**కేసముద్రం, మార్చి 26 పల్లె వెలుగు ):** కేసముద్రం లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో బుధవారం చిరు వ్యాపారులకు గొడుగులు, పాఠశాల విద్యార్థులకు ఆట వస్తువుల పంపిణీ కార్యక్రమాలను క్లబ్ అధ్యక్షుడు మామిడి అశోక్ అధ్యక్షతన నిర్వహించారు. జిల్లా క్యాబినెట్ కోఆర్డినేటర్ రేవూరి రమణారెడ్డి సహకారంతో కేసముద్రం స్టేషన్ లోని చిరు వ్యాపారులకు వేసవిలో ఎండ తగలకుండా ఉండటం కొరకు లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో పెద్ద గొడుగులను అందజేశారు. తాళ్లపూసపల్లి హైస్కూల్ విద్యార్థులకు క్రికెట్ కిట్టు, క్యారం బోర్డు, వాలీబాల్, చెస్, షటిల్ బ్యాడ్మింటన్ తో కూడిన క్రీడా సామాగ్రితో పాటు పరీక్ష ప్యాడ్లు, స్కిప్పింగ్ తాళ్లు, డిక్షనరీలను అందజేశారు. ఈ కార్యక్రమంలో క్లబ్ సెక్రటరీ రావుల నవీన్ రెడ్డి, ట్రెజరర్ లక్కాకుల సత్యనారాయణ, చార్టెడ్ ప్రెసిడెంట్ డాక్టర్ చంద్రశేఖర రావు, పాస్ట్ ప్రెసిడెంట్, పాస్ట్ జెర్సీ చిర్ర యాకాంతం గౌడ్, యర?ం శ్రీరాములు, సభ్యులు మారం సమ్మిరెడ్డి, చింత కరా?కర్, మడిపెద్ది వెంకటేష్, ఉపాధ్యాయులు ఇన్చార్జి హెచ్ఎం నరేష్, గోపి, వీరస్వామి, ఉపాధ్యాయిని ఉపాధ్యాయులు, విద్యార్థిని విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.



## భీమా సొమ్ము రూ.20 లక్షలు అందజేత.



**కేసముద్రం, మార్చి 26 పల్లె వెలుగు:** కేసముద్రం మండలం సబ్ స్టేషన్ తండా మాజీ సర్పంచ్ గుగులోతు వెంకన్న గత ఏడాది రోడ్డు ప్రమాదంలో మరణించగా అతను కేసముద్రం భారతీయ స్టేట్ బ్యాంక్ లో రెండు లక్షల ప్రమాద భీమా పథకం ద్వారా మంజూరైన రూ.20 లక్షల రూపాయల భీమా క్లెయిమ్ చెక్కును వెంకన్న భార్య కళ్యాణికి బుధవారం అందజేశారు. వెంకన్న కేసముద్రం ఎస్బిఐలో తన ఖాతా ద్వారా వెయ్యి రూపాయలు చెల్లించి 20 లక్షల రూపాయల ప్రమాద భీమా పథకంలో చేరినట్లు ఎస్బిఐ డిజిఎం గన్ శ్యామ్ సోలంకి, ఆర్ ఎం షేక్ అబ్దుల్ రహీం, స్టేట్ బ్యాంక్ మేనేజర్ శ్రీకాంత్, జనరల్ ఇన్సూరెన్స్ క్లస్టర్ మేనేజర్ దేవేందర్ రెడ్డి తెలిపారు. ఈ పథకంలో చేరి ప్రమాదంలో మరణించడం వల్ల వెంకన్న నామిని అయిన వెంకన్న భార్య కళ్యాణికి భీమా సొమ్ము చెక్కును అందజేసినట్టు తెలిపారు. ఈ సందరరేగా వారు మాట్లాడుతూ బ్యాంకు ఖాతాదారులు తమ ఖాతా ద్వారా ప్రమాద భీమా పథకంలో చేరడం వల్ల ఆపత్కాలంలో కుటుంబాలకు ఆర్థికంగా అండగా నిలుస్తుందని చెప్పారు.

# జామాయిల్ చెట్లను నరికిన వారిపై చర్యలు తీసుకోవాలి





## బాధితులు జంపాల రవీందర్..

ములుగు జిల్లా ప్రతినిధి మార్చి 26 (పల్లె వెలుగు ) భూ సమస్యలపై అధికారులు స్పందించి న్యాయం చేయాలని జామాయిల్ చెట్లను నరికిన వారిపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని బాధితులు జంపాల రవీందర్ కుటుంబ సభ్యులు తెలిపారు. బాధితులు మాట్లాడుతూ గత 26 సంవత్సరాలుగా సర్వేనెంబర్ 1865/1/ఉ.1865/1 ఇ గల భూమి వెంకటాపూర్ శివారు లింగాపూర్ వద్ద ఉందన్నారు. ఈ భూమిలో 26 సంవత్సరాలుగా కాస్తులుండి ప్రతి సంవత్సరం ఏదో ఒక పంటను తీసుకుంటూ ఉన్నామన్నారు. మా తల్లిదండ్రులు మేము చిన్నతనంలో ఉన్నపుడు వారు ఈ భూమిని తీసుకొని కాస్తు చేశారని, అలాగే మా అన్నదమ్ములం పెద్దాయన అనంతరం మా భూమిని కాస్తు చేస్తూ అందులో మేము 20 సంవత్సరాల క్రితం జామాయిల్ మొక్కలు నాటామని, కానీ కొందరు వ్యక్తులు మా భూమి పై కన్నేసి కబ్జా చేయడానికి పూనుకున్నారనీ అన్నారు. మేము వివిధ పనులలో వేరు వేరు గ్రామాలలో ఉన్నపుడు మా భూమిలో మాకు తెలియకుండా మొక్కజొన్న పంట వేశారని, మేము వద్దు అని చెప్పినప్పటికీ వినిపించుకోకుండా మొక్కజొన్న వేయడం, జామాయిల్ తోట లో అన్ని చెట్టును నరికి వేయడం జరిగిందని అన్నారు. మా భూమిలో ఇతరులు పంట వేయడం,వద్దని చెప్పిన మాపైనే తిరగబడి దాడి చేశారని బాదితులు తెలిపారు. దీనిపై పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు చేశామని వారు అన్నారు. పోలీసు వారు రెవిన్యూ వారు వెంటనే స్పందించి మాకు న్యాయం చేయాలని బాధితులు వేడుకుంటున్నారు.

# తల సేమియా బాధితుల కోసం రక్తదాన శిబిరం

### రేపు( శుక్రవారం) ములుగు జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ మెడికల్ కళాశాల లో రక్తదాన శిబిరం. అదనపు కలెక్టర్ స్థానిక సంస్థలు ఎం. సంపత్ రావు.



ములుగు జిల్లా బ్యూరో : మార్చి 26 (పల్లె వెలుగు ) ములుగు జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ మెడికల్ కళాశాల లో రక్తదాన శిబిరాన్ని నిర్వహిస్తున్నట్లు అదనపు కలెక్టర్ స్థానిక సంస్థలు ఎం. సంపత్ రావు బుదవారం ఒక ప్రకటనలో తెలిపారు. తలసేమియా బాధితుల కోసం నిర్వహిస్తున్న రక్తదాన శిబిరంలో ఔత్సాహికులు, రక్త దాతలు పాల్గొంటున్నారని పేర్కొన్నారు. జిల్లా లోని యువత, ఉద్యోగస్తులు, పాత్రికేయులు రక్తదాతలు అధిక సంఖ్యలో హాజరై ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ఆయన ఆ ప్రకటనలో కోరారు. శుక్రవారం ఉదయం 10:30 గంటలకు గౌరవ రాష్ట్ర పంచాయితి రాజ్ గ్రామీణ అభివ ృద్ధి గ్రామీణ నీటి సరఫరా మహిళా శిశు సంక్షేమ శాఖ మంత్రి ధనసరి అనసూయ సీతక్క, జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్. ముఖ్యఅతిథిలుగా హాజరై రక్తదాన శిబిరాన్ని ప్రారంభిస్తారని అదనపు కలెక్టర్ స్థానిక సంస్థలు ఎం. సంపత్ రావు పేర్కొన్నారు.

## ఈ నెల 30 న కవి సమ్మేళనం

ములుగు జిల్లా బ్యూరో: మార్చి 26 ( పల్లె వెలుగు ) తెలుగు నూతన సంవత్సరం ఉగాది పర్వదినాన్ని పురస్కరించుకొని ములుగు జిల్లా కేంద్రంలోని రామాలయం ప్రాంగణంలో జాతీయ సాహిత్య పరిషత్, రామప్ప సాహితీ సమితి ఆధ్వర్యంలో కవి సమ్మేళనాన్ని నిర్వహిస్తున్నట్లు రామప్ప సాహితీ సమితి అధ్యక్షుడు కొండ్లె శ్రీనివాస్ ఒక ప్రక టనలో తెలిపారు. ఈ కవి సమ్మేళనంలో జిల్లాలోని కవులు, కళాకారులు అధిక సంఖ్యలో పాల్గొనాలని కోరారు. కవి సమ్మేళనం అనంతరం కవులకు సన్మానం చేయనున్నట్లు వెల్లడించారు.

# కమ్యూనిటీ కాంటాక్ట్ అవేర్నెస్ ప్రోగ్రాం నిర్వహణ.



### బండారుపల్లి జాగారం రెండు గ్రామాల ప్రజలు కమ్యూనిటీ కాంటాక్ట్ ప్రోగ్రాం కు అధిక సంఖ్యలో పాల్గొన్నారు ములుగు సిఐ. వి శంకర్

### ఎస్సై సిహెచ్ వెంకటేశ్వరరావు

ములుగు జిల్లా బ్యూరో : మార్చి 26 పల్లె వెలుగు

బుధవారం ములుగు మండలం లోని బండారుపల్లి మరియు జాకారం గ్రామముల లో కమ్యూనిటీ కాంటాక్ట్ ప్రోగ్రాం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమము లో బండారుపల్లి మరియు జాకారం గ్రామములలో ఏర్పాటు చేసిన

1)యాంటీ డ్రగ్ అవేర్నెస్ కమిటీ
2) ఉమెన్ అండ్ చైల్డ్ సేఫ్టీ క్లబ్
3)రోడ్ సేఫ్టీ కమిటీలలో

ఉన్న సభ్యుల అందర్నీ మరియు ఇతర గ్రామస్థుల అందరికి ఈ కమిటీ ల ఉద్దేశం వీటి ద్వారా వారు నిర్వర్తించవలసిన బాధ్యత ను వివరించి మంచికార్యక్రమములలో వారిని భాగస్వాములు కావాల్సిందిగా కొరనైనది ఈ కార్యక్రమములో ములుగు సీఐ వి. శంకర్ మరియు ములుగు ఎస్సై సిహెచ్ . వెంకటేశ్వరావు పాల్గొని,




గ్రామస్థులకు, మాదక ద్రవ్యలు నిరోధించడంలో గ్రామ ప్రజలు అందరూ సహకరించాలి అని గ్రామం లో యాంటీ డ్రగ్ అవేర్నెస్ కమిటీ. ఉమెన్ అండ్ చైల్డ్ సేఫ్టీ క్లబ్ మరియు రోడ్ సేఫ్టీ కమిటీలో గ్రామాలలోని ప్రజలను సభ్యులుగా చేరస్తూ వేయడం జరిగింది, అదే విధంగా పోక్సో చట్టం మరియు ఎస్సీ/ ఎస్ టి యాక్ట్ చట్టాల గురించి అవగాహన కల్పించడం జరిగింది అదే విధంగా సీసీ కెమెరాల ఆవశ్యకత ని వివరించి వారి గ్రామములో కమ్యూనిటీ సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకోవడానికి ప్రజలు యువకులు అందరూ ముందుకు రావాల్సిందిగా కోరడం జరిగింది.

# బాధితులకు సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులు పంపిణీ

### బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు గడదాసు సునీల్ కుమార్.



ములుగు జిల్లా ప్రతినిధి .మార్చి 26 పల్లె వెలుగు ). ఈరోజు ములుగు జిల్లా బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు కాకులమర్రి లక్ష్మణ్ బాబు మరియు ములుగు నియోజకవర్గ ఇన్చార్జి బడే నాగజ్యోతి ఆదేశాల మేరకు గ్రామం. రామన్న గుడానికి చెందిన దోమల మానస. భర్త దోమల రాజేష్. గారికి 9.వేల రూపాయల. సీఎం రిలీఫ్ ఫండ్స్ చెక్కుని అందజేయడం జరిగింది. సందర్భంగా ఏటూరు నాగారం బి ఆర్ ఎస్ మండల పార్టీ అధ్యక్షులు సునీల్ కుమార్ మాట్లాడుతూ పార్టీ కార్యకర్తలకు ఎల్లవేళలా బిఆర్ఎస్ పార్టీ అందుబాటులో ఉంటుందని ఈ సందర్భంగా వారు తెలపడం జరిగింది ఈ కార్యక్రమంలో ఎండి ఖాజా పాషా, తాడూరి రఘు, చిట్టం నాగరాజు, దన్నపునేని కిరణ్, గండేపేల్లి నర్సయ్య, జాడి భోజరావు, కాల రామక ృష?, ముస్తఫా తదితరులు పాల్గొనడం జరిగింది

# ములుగు జిల్లాలో పెద్దపులి కలకలం

### ఫారెస్ట్ అధికారులకు క్షణక్షణం టెన్షన్

### ప్రజలకు పశువుల కాపరులకు

### తునికాకు సేకరణ కూలీలకు హెచ్చరికలు జారీ చేసిన ఫారెస్ట్ అధికారులు



ములుగు జిల్లా బ్యూరో: మార్చి 26 ( పల్లె వెలుగు ) ములుగు జిల్లా వెంకటాపురం మండల లింగాపూర్ గ్రామపంచాయతీ పరిధిలో నందిపాడు కు చెందిన పశువుల కాపరి పశువులను మేపుతుండగా పెద్దపులి అడుగులను గుర్తుపట్టి ఫారెస్ట్ అధికారులకు సమాచారం తెలియజేయడంతో హుటా హుటిన లింగాపూర్ గ్రామానికి చేరుకున్న ఫారెస్ట్ అధికారులు పశు వుల కాపరి సహాయంతో పెద్దపులి తిరిగిన ప్రాంతానికి అధికారులు చేరుకొని పెద్దపులి అడుగులను గుర్తించామని ఫారెస్ట్ బీట్ ఆఫీసర్ శంకర్ తెలిపారు పెద్దపులి అడుగులేనా కాదు అన్న కోణంలో గుర్తించి పెద్దపులి అడుగులే అని నిర్ధారణకు వచ్చిన అధికారులు వెంకటాపురం మండలం లింగాపూర్ గ్రామ పరిధిలో పెద్దపులి సంచరిస్తున్నట్లు ఆనవాళ్లు గుర్తించిన ఫారెస్ట్ అధికారులు చుట్టూ ప్రక్కల ఉన్న గ్రామాల ప్రజలను అప్రమత్తం చేశారు. ములుగు జిల్లా పరిసర ప్రాంతాల గ్రామ ప్రజలు అప్రమత్తంగా ఉండాలి అన్నారు. ములుగు జిల్లా ఏజెన్సీ ప్రాంతంలో పెద్దపులి సంచరిస్తున్న పరిధిలో ప్రజలు ముఖ్యంగా పశువులు మేపుతున్న కాపరీలు మేకల మేపుతున్న వారు అలాగే తునికాకు సేకరణ కూలీలు అడవిలోకి పోవడంతో అప్రమత్తంగా ఉండాలని అధికారులు సూచించారు. వెంకటాపూర్ మండలం లింగాపూర్ గ్రామం సంచరిస్తున్న పెద్దపులి అడుగుల గుర్తులను చూస్తే నేషనల్ హైవే రోడ్డు దాటి బస్సాపూర్ గ్రామం నుండి అంకన్న గూడెం సర్వాపురం మీదుగా నర్సంపేట వైపు వెళ్లినట్లు గుర్తించామని ఫారెస్ట్ అధికారులు తెలిపారు

# ఆదివాసి గిరిజన రైతులు క్షేత్ర స్థాయిలో పర్యటన



ములుగు జిల్లా బ్యూరో: మార్చి 26( పల్లె వెలుగు ) తాడ్వాయి ములుగు జిల్లా తాడ్వాయి మండలానికి చెందిన రైతులు గత రెండు రోజుల నుండి పివి నర్సింహా రావు వెటర్నరీ యూనివర్సిటీ %--% మత్స పరిశోధన కేంద్రం, ములుగు జిల్లా మత్స శాఖ ఆధ్వర్యంలో క్షేత్రస్థాయిలో ఖమ్మం జిల్లా పాలేరు రిజర్వాయర్ లో చేపల పెంపకం పై పర్యటిస్తున్నారు. యూనివర్సిటీ శాస్త్రవేత్త రవీందర్ క్షేత్ర పర్యటనలో గిరిజన మత్స కారులకు రైతులకు వివిధ రకాల పెంపకం గురించి అవగాహన కల్పించారు. మిశ్రమ వ్యవసాయం కోళ్లు, గేదలతో పాటు చేపల పెంపకం గురించి వివిధ రకాల రైతు ల వ్యవసాయం క్షేత్రం లోని చెరువులు గురించి వివరించారు. ఈ కార్యక్రమం లో సిద్దబోయిన సురేందర్, చేర్ప రవీందర్, చర్ప చంద్ర శేకర్, వజ్జ నరేందర్, యాళం విక్రమ్, పాయం నవీన్, శ్రీను తదితరులు పాల్గొన్నారు.

# డివిజన్ రైస్ మిల్లర్స్ అసోసియేషన్ అధ్యక్షునిగా బీచని బాలకృష్ణ



వెల్దండ,మార్చ్,27 (పల్లె వెలుగు ). పట్టణంలోని ఓ ప్రైవేట్ ఫంక్షన్ హాల్ లో బుధవారం కల్వకుర్తి రెవెన్యూ డివిజన్ రైస్ మిల్లర్స్ అసోసియేషన్ అధ్యక్షుని ఎన్నిక నిర్వహించారు. ఎన్నికల్లో బీచని బాల క ృష? తన ప్రత్యర్థి పాపిశెట్టి శ్రీనివాస్ పై ఐదు ఓట్ల మెజార్టీతో విజయం సాధించారు. గత పది రోజులుగా మిల్లర్స్ ఎన్నికల కోసం విస్త ృత ప్రచారం నిర్వహించారు. పోటీదారులు తమ విజయం కోసం ఓటర్లను కలిసి తాము విజయం సాధిస్తే ఏం చేస్తాం అని చెప్పి ఓట్లు అడిగారు. ఎన్నికల్లో మొత్తం 58 ఓట్లకు గాను 57 ఓట్లు పోలయ్యాయి. బాలక ృష?కు 31 ఓట్లు రాగ పాపిశెట్టి శ్రీనివాస్ కు 26 ఓట్లు రావడంతో 5 ఓట్ల మెజారిటీతో బాలక ృష? గెలపొందినట్లు ఎన్నికల అధికారులుగా వివరించిన విజయభాస్కర్, వెంకట్ రెడ్డి లు ప్రకటించారు. విజయం సాధించిన బాలక ృష?ను జిల్లా రైస్ మిల్లర్లు శాలువాలతో ఘనంగా సత్కరించి మిఠాయిలు తినిపించారు. తన విజయం కోసం క ృషి చేసిన వారితోపాటు ప్రతి ఒక్కరికి బాలక ృష? క ృతజ్ఞతలు చెప్పారు. పెద్దల సహకారంతో మిల్లర్ల సమస్యల పరిష్కారానికి తన వంతు క ృషి చేస్తానని పేర్కొన్నారు.

# కొడిశల ఆదివాసి గూడెంలో ఘనంగా వనభోజనాల పండుగ

ములుగు జిల్లా బ్యూరో : మార్చి 26( పల్లె వెలుగు ) తాడ్వాయి మండలంలోని లింగాల గ్రామపంచాయతీ పరిధిలో గల "కొడిశల" అనే ఆదివాసి గ్రామంలో వన భోజనాల పండుగ బుధవారం ఘనంగా నిర్వహించారు. గ్రామంలోని ఆదివాసీలందరూ ఉదయాన్నే లేచి తలంటు స్నానాలు ఆచరించి నూతన వస్త్రాలు ధరించి గ్రామంలో పొలిమేరలో ఉన్న అటవీ ప్రాంతంలో వండుకొని తినడానికి తీరా?లకు వెళ్లారు. ఆదివాసి సాంప్రదాయాల ప్రకారం మొదట గ్రామదేవతలకు ప్రత్యేక పూజలు నిర్వహించారు. అడవి ప్రాంతంలోని చెట్టు వద్ద గ్రామంలోని వారందరూ, పశుపక్షాదులు చల్లగా ఉండాలనికోరుతూ ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం వంట వార్పు చేసుకుని గ్రామంలోని గ్రామస్తులు, మహిళలు, ప్రజలందరూ కలిసి సహపంక్తి భోజనాలు ఆరగించారు. ఆరోజు ఎంతో ఆనందంగా గడిపారు. పెద్దలు సాంప్రదాయంగా పెట్టిన వనభోజనాలు ఐక్యమత్యానికి చిహ్నం గా నిలిచాయి.



# మేడారంలో హుండీల లెక్కింపు..


### మొత్తం ఆదాయం రూ. 1,08,03,173



ములుగు జిల్లా బ్యూరో : మార్చి 26 ( పల్లె వెలుగు ) తాడ్వాయి మండలం మేడారం సమ్మక్క- సారలమ్మ మినీ జాతర హుండీలను దేవదాయ శాఖ అధికారులు భారీ బందోబస్తు నడుమ బుధవారం లెక్కించారు. సమ్మక్క ఆదాయం రూ. 58,66,409, సారలమ్మ ఆదాయం రూ. 45,61,892, పగిడిద్దరాజు ఆదాయం రూ. 1,61,003, గోవిందరాజు రూ. 2,13,869. సమ్మక్క- సారలమ్మ మొత్తం వనదేవతల ఆదాయం 1,08,03,173. లక్షలు ఆదాయం వచ్చినట్లుగా ఎండోమెంట్ ఈవో రాజేంద్రం తెలిపారు. మినీ జాతర నుండి ఇప్పటివరకు సుమారు 5 నెలల్లో వచ్చిన మేడారం వనదేవతల ఆదాయం అని తెలిపారు. కాగా స్థానిక ఎస్సై శ్రీకాంత్ రెడ్డి ఆధ్వర్యంలో భారీ బందోబస్తు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పూజారుల సంఘం అధ్యక్షులు సిద్ధబోయిన జగ్గారావు, పూజారులు చందా రఘుపతి, కొక్కెర రమేష్, సిద్ధబోయిన అరుణ్, సిద్ధబోయిన స్వామి, కొక్కెర క ృష?, సిద్దబోయిన మునీందర్, కాక కిరణ్, కాక వెంకటేశ్వర్లు, పాపారావు, నితిన్, సందీప్, బోజారావు, పగిడిద్దరాజు పూజారి పెనక రాజేశ్వరరావు, గోవిందరాజు పూజారి దెబ్బకట్ల గోవర్ధన్, ఎండోమెంట్ ఈవో రాజేంద్రం, ఇన్స్పెక్టర్ నందనం కవిత, సూపర్డెంట్ గుమ్మడవెల్లి క్రాంతి, ఎండోమెంట్ సిబ్బంది రాజేశ్వరరావు, జగన్, మధు, రఘుపతి, బాలక ృష?,వీరన్న, సోలం సంపత్, కొప్పుల శ్యామ్ ఎండోమెంట్, ఎ ఆర్ ఐ సునీల్ కుమార్, రెవెన్యూ ల సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# మద్యం మత్తులో యువకుడు ఘాతుకం

ములుగు జిల్లా బ్యూరో : మార్చి 26 ( పల్లె వెలుగు ) మంగపేటమండలంలోని మద్యానికి బానిసైన యువకుడు జీవితంపై విరక్తి చెంది ఉరి వేసుకుని ఆత్మహత్యకు పాల్పడ్డ ఘటన మండలంలోని నిమ్మగూడెంలో బుధవారం తెల్లవారుజామున చోటు చేసుకుంది. నిమ్మగూడెం గ్రామానికి చెందిన మద్దెల చందర్ రావు (34) అనే యువకుడు నిత్యం మద్యం తాగుతూ గ్రామంలో జులాయిగా తిరిగే వాడు. కొన్ని రోజులు మద్యం మానేసి కూలి పనులు చేసుకున్న చందర్ రావు మళ్లీ మద్యం తాగడం ప్రారంభించాడు. ఈ క్రమంలో కుటుంబ సభ్యులతో గ్రామంలో గొడవలకు దిగుతూ జీవితంపై విరక్తి చెంది మద్యం మత్తులో గ్రామం చివరలో చెట్టుకు ఉరి వేసుకుని ఆత్యహత్యకు పాల్పడ్డాడు. భార్య మద్దెల గాయత్రి ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.



printed and published by M.Mahesh babu on behaly of m/s mahesh publications # 13-36A, Nelliveedhi, Nandyal District, Nadyal printed at sai Aishwayam Apartment, Near Bharatha Matha Temple B-Block, Flat no 105, Tekke, Nandyal (Dist) AP pin-code 518501 EDITOR; Mahesh Babu RNI No: APTEL/2012/46499 Phone No 9849499960,9059696959 Email id: Pallevelugu@gmail.com